అనుదినం... జనస్వరం

www.navatelangana.com


నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మంగళవారం 15-8-2023

సంపుటి : 9 | సంచిక : 177 | Published from Karimnagar, Rangareddy, Hyderabad, Khammam | 10 పేజీలు + టాబ్లాయిడ్ | వెల : 6.50

పాఠకులు, ఏజెంట్లు, ప్రకటనకర్తలు, శ్రేయోభిలాషులకు స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు
- చీఫ్ జనరల్ మేనేజర్



ముస్తాబైన గోల్కొండ కోట

జెండా పండుగకు సర్వం సిద్ధం..

'మువ్వన్నెల'తో ముస్తాబైనన అసెంబ్లీ, సచివాలయం

- గోల్కొండ కోటలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించనున్న సీఎం కేసీఆర్
- ఏర్పాట్లను సమీక్షించిన సీఎస్, డీజీపీ
- గవర్నర్ ఆధ్వర్యంలో నేటి సాయంత్రం 'ఎట్ హోమ్'
- పార్టీల కార్యాలయాల్లోనూ వేడుకలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు రాష్ట్రం ముస్తాబైంది. హైదరాబాద్‌తోపాటు అన్ని జిల్లాల్లోనూ మంగళవారం వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం ఏర్పాట్లను పూర్తి చేసింది. ఇవి స్వతంత్ర భారత వజ్రోత్సవ ముగింపు వేడుకలు కూడా కావటంతో ప్రభుత్వం వీటిని ఉత్సాహపూరిత వాతావరణంలో స్ఫూర్తిదాయకంగా నిర్వహించాలంటూ ఆదేశాలు జారీ చేసింది. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉదయం 8.30 గంటలకు సచివాలయంలో జాతీయ జెండాను ఎగరేస్తారు. ఉదయం 10.30 గంటలకు గోల్కొండ కోటలో ముఖ్యమంత్రి కేసీఆర్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. దాంతోపాటు తన అధికారిక నివాసమైన ...9లో

రూ.99,999 వరకూ ఉన్న రైతు రుణాలు మాఫీ..

ఆర్థికశాఖకు సీఎం ఆదేశాలు-జీవో జారీ

- పంద్రాగస్టు వేళ అన్నదాతకు సర్కారు తీపి కబురు
- 9,02,843 మంది రైతులకు లబ్ధి
- మొత్తం రూ.5,809.78 కోట్లు విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

స్వాతంత్ర్య దినోత్సవ వేళ రైతాంగానికి ప్రభుత్వం మరో తీపి కబురును అందించింది. అన్నదాతలను రుణ విముక్తులను చేసేందుకు వీలుగా మరో దఫా రుణమాఫీకి నిధులను విడుదల చేయాలంటూ సీఎం కేసీఆర్ ఆర్థికశాఖను ఆదేశించారు. రూ.99,999 వరకూ ఉన్న రుణాలను రైతుల తరఫున బ్యాంకులకు చెల్లించాలని ఆయన సూచించారు. ఈ మేరకు ఆర్థిక శాఖ ప్రత్యేక ...9లో

జవాబుదారీ ఏది..?



(ఫైల్)

సుప్రీంకోర్టు తీర్పులూ బేఖాతరు

- ఎన్నికల కమిషన్ పైనా పెత్తనం
- మందబలంతో బిల్లులను నెగ్గించుకున్న ప్రభుత్వం

> పార్లమెంట్ సమావేశాల చివరి రోజు మోడీ ప్రభుత్వం బ్రిటీష్ కాలం నాటి చట్టాలను మార్చే పేరుతో మూడు బిల్లులను హిందీ పేర్లతో ప్రవేశపెట్టింది. ఐపీసీ స్థానంలో భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), సీఆర్‌పీసీ స్థానంలో భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (బీఎన్ఎస్ఎస్), ఎవిడెన్స్ చట్టం స్థానంలో భారతీయ సాక్ష్య (బీఎస్) బిల్లులను సభ ముందు ఉంచింది. అయితే పాత చట్టాలలోని నిబంధనలను, శిక్షలను ఈ బిల్లులలో మరింత కఠినతరం చేశారు. ప్రశ్నించే వారి గొంతు నొక్కడమే వీటి ఉద్దేశమని ప్రతిపక్షాలు విమర్శించాయి. పైగా కొత్త బిల్లులకు హిందీ పేర్లు రుద్దడంపై కూడా వ్యతిరేకత వ్యక్తమవుతోంది.



న్యూఢిల్లీ : పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ముగిసి మూడు రోజులు గడిచాయి. ఉభయ సభలు నడిచిన తీరును దేశమంతా గమనించింది. అయితే సభా కార్యకలాపాలకు సంబంధించి కొన్ని వాస్తవాలు వెలుగు చూడకుండానే మరుగున పడ్డాయి. ప్రభుత్వం కోరుకున్నది కూడా అదే. ఉదాహరణకు పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఎన్నికల కమిషన్ బిల్లునే తీసుకుందాం. రాజ్యాంగంలోని 324 (2) అధికరణను పరిశీలిస్తూ ఈ సంవత్సరం ప్రారంభంలో సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ ప్రభుత్వం మొండిగా ఈ బిల్లును ప్రవేశపెట్టింది. అప్పుడు సుప్రీంకోర్టు ఏం చెప్పింది? ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర సభ్యుల ఎంపిక పార్లమెంట్ చట్టానికి, రాష్ట్రపతి ఉత్తర్వులకు అనుగుణంగా ఉండాలని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. అయితే ఎన్నికల కమిషన్ బిల్లు దీనికి విరుద్ధంగా ఉంది. కేంద్రం ప్రవేశపెట్టిన బిల్లులోని సెక్షన్ 6 ప్రకారం ఎన్నికల నిర్వహణలో అనుభవం ఉన్న వారి పేర్లను కేబినెట్ నేతృత్వంలోని కమిటీ నియామక ప్యానల్‌కు ప్రతిపాదించాలి. అయితే అదే బిల్లులోని సెక్షన్ 8 (2) ప్రకారం కమిటీ ప్రతిపాదించిన వారిని కాకుండా నియామక బృందం వేరే వ్యక్తులను కూడా ఎన్నికల కమిషన్‌లో నియమించవచ్చు. ఎన్నికల కమిషన్ నియామక కమిటీ నుండి భారత ప్రధాన న్యాయమూర్తిని తొలగించాలని కేంద్రం నిర్ణయించిన విషయం తెలిసిందే. దీంతో ఈ కమిటీలో ప్రధాని, లోక్‌సభలో ప్రతిపక్ష నేత, ప్రధాని నియమించిన కేంద్ర మంత్రి మాత్రమే సభ్యులుగా ఉంటారు. అంటే ఎన్నికల కమిషన్ నియామకం విషయంలో అధికార పార్టీ మాటే చెల్లుబాటు అవుతుంది. ఎన్నికల కమిషన్‌ను అవమానించడానికే నియామకాల ప్రక్రియలో సీజేఐ ప్రమేయం లేకుండా చేశారని న్యాయ కోవిదుడు గౌతమ్ భాటియా అభిప్రాయం వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం చట్టసభలను, ఇతర సంస్థాగత సాధనాలను ఉపయోగించుకొని తన కేంద్రీకృత అజెండాను అమలు చేసేందుకే ఇలాంటి బిల్లులు తీసుకొస్తోందని, తద్వారా తన ఆధిపత్యాన్ని బలపరచుకుంటోందని న్యాయ నిపుణులు తెలిపారు. అసలు పార్లమెంట్ వర్షాకాల సమావేశాలలో ప్రభుత్వంలో 'జవాబుదారీతనం' అనేదే కానరాలేదు. మణిపూర్ ఘర్షణలపై ...9లో



బీజేపీ వంద అబద్ధాలు

- బుక్‌లెట్, సీడీలను ఆవిష్కరించిన కేటీఆర్

వివరాలు 9లో..



సెప్టెంబర్‌లో అభ్యర్థుల ప్రకటన

- టీపీసీసీ ఎన్నికల స్క్రీనింగ్ కమిటీ

వివరాలు 9లో..



రద్దయిన 104 సిబ్బందిని రెగ్యులర్లుగా గుర్తించాలి

- వారి సేవలకు తగ్గ జీతభత్యాలివ్వాలి
- సీఎం కేసీఆర్‌కు తమ్మినేని లేఖ

వివరాలు 9లో..



అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్-హనుమకొండ
ములుగు, భూపాలపల్లి, జనగామ, మహబూబాబాద్



20 పేజీలు | మంగళవారం 15 ఆగస్టు 2023 | www.navatelangana.com

ఆకట్టుకుంటున్న గాంధీ చిత్రం





నవతెలంగాణ - ములుగు

స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ ముగింపు వేడుకలలో భాగంగా జిల్లాలోని శ్రీ వేంకటేశ్వర టాకీస్, ఏటూరు నాగారం, తిరుమల కళమందిర్, ములుగులో గాంధీ సినిమా ప్రదర్శన సోమవారం ప్రారంభమైందని డిఈఓ పాణిని తెలిపారు. సోమవారం థియేటర్‌లలో ప్రదర్శించిన గాంధీ చిత్ర ప్రదర్శనకు విద్యార్థిని, విద్యార్థులు ఉదయం 8 గంటలకే సంబంధిత ఉపాధ్యాయులు ప్రిన్సిపల్స్‌తో థియేటర్లకు విచ్చేసి అత్యంత ఉత్సాహభరితమైన వాతావరణంలో మహాత్మా గాంధీ చిత్రాన్ని వీక్షించారు.

జిల్లాలో ఉన్న విద్యార్థులకు థియేటర్లలో గాంధీ సినిమా చూపించే విధంగా ప్రణాళిక సిద్ధం చేశామని, జిల్లాలోని శ్రీ వెంకటేశ్వర టాకీస్, ఏటూరునాగారం, తిరుమల కళమందిర్, ములుగులో సినిమా ప్రదర్శన ప్రారంభమైందన్నారు. 15 వ తేదీన ఇండిపెండెన్స్ డే సందర్భంగా, 20 వ తేదీన ఆదివారం కారణంగా చిత్ర ప్రదర్శన ఉండదని, 16 వ తేదీ నుండి 24 వ తేదీ వరకు ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1.30 గంటలకు వరకు గాంధీ సినిమా ఉచితంగా ప్రదర్శిస్తారనీ అన్నారు. సోమవారం తిరుమల కళమందిర్, ములుగులో 256 మంది విద్యార్థులకు, శ్రీ వేంకటేశ్వర టాకీస్, ఏటూరు నాగారంలో 230 మంది విద్యార్థులు గాంధీ సినిమా వీక్షించారు.విద్యార్థులను థియేటర్‌ల వద్దకు ఉచితంగా తీసుకెళ్ళి క్షేమంగా వారి గమ్యస్థానాలకు చేర్చినట్టు తెలిపారు. జిల్లాలోని ప్రజలు శ్రీ వేంకటేశ్వర టాకీస్, ఏటూరు నాగారం, తిరుమల కళమందిర్, ములుగులో ఈ చిత్రాన్ని తిలకించి జాతీయతా భావాన్ని చాటాలని ఆయన అన్నారు.







కల్తీ పెట్రోల్, డీజీల్‌తో నయా మోసం

వినియోగదారులను దోపిడీ చేస్తున్న బంకు నిర్వాహకులు

నీటితో కలిసిన డీజీల్ విక్రయాలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్న బంకు యజమాన్యం

ఇంత అవినీతి జరుగుతున్న అధికారుల జాడ ఎక్కడ



నవతెలంగాణ-నరసింహులపేట

పెట్రోల్ బంకుల యజమానులు చాలాచోట్ల వాహనదారులను నిలువునా దోచేస్తున్నారు. ధనార్జనే ధ్యేయంగా పలు బంకుల్లో నాణ్యతా ప్రమాణాలకు తిలోదకాలిస్తున్నారు. కుదిరితే కొలతల్లో కోత పెట్టి ఇంధనాన్ని కాజేయడం... లేదంటే కల్తీకి పాల్పడుతూ వినియోగదారుల జేబుకు చిల్లులు పెడుతున్నారు. అడ్డూఅదుపు లేకుండా పెరుగుతూ, తగ్గుతూ వస్తున్న పెట్రోల్ ధరల భారంతో నలిగిపోతున్న వినియోగ దారులను పెట్రోల్ బంకుల నిర్వాకం మరింత కుంగదీస్తోంది. వాహనదారుడి కళ్లముందే కొన్ని నెలలుగా దోపిడీ జరుగుతున్నా కంపెనీ విక్రయాల ప్రతినిధులు గానీ, ప్రభుత్వ అధికారులు గానీ పట్టించుకున్న దాఖలాలు లేవని దంతాలపల్లి మండల పరిధిలోని వినియోగదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండల కేంద్రంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకులు ఇటీవల ఓ రైతు తన వ్యవసాయ పనుల నిమిత్తం ట్రాక్టర్కు డీజిల్ కొనుగోలు చేసి తీసుకెళ్లారు. ట్రాక్టర్ పనిచేస్తుండగానే మొరాయించడంతో అనుమానం కలిగిన వాహన యజమాని పరిశీలించగా డీజిల్‌లో నీళ్లు వచ్చినట్లుగా గుర్తించారు. సదరు యజమాని బంకు సిబ్బందిని ప్రశ్నించగా డీజిల్‌లో ఎలాంటి నీరు కలవలేదని రంగు మాత్రమే మారిందని బుకాయించి డీజిల్ వెనక్కి తీసుకొని నగదును చెల్లించి మభ్య పెట్టారు. ఈ సంఘటన సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో పలువురు వాహనదారులు సైతం ఈ ఘటనపై స్పందించి వినియోగదారులను కల్తీ పెట్రోల్ డీజిల్ విక్రయాలు చేస్తూ దోపిడీ చేస్తున్నారని చాలీ చాలని ఆదాయంతో కుటుంబాలను నెట్టుకు వస్తున్న ఆటో యజమానులు గత కొన్ని నెలలుగా కల్తీ డీజిల్‌తో నష్టపోతున్నామని వాహనాలు పూర్తిగా చెడిపోయాయని ఈ విషయమై పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇటు బంకు నిర్వాహకులు గాని అటు ప్రభుత్వ అధికారులు గానీ స్పందించిన దాఖలాలు లేవు అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయమై ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సేల్స్ అధికారికి ఫిర్యాదు చేయగా తనిఖీలు చేపడతామని చెప్పి చేతులు దులుపుకున్నారు. తదనంతరం బంకు నిర్వాహకులు గుట్టు చప్పుడు కాకుండా డీజిల్‌లో కలిసిన నీటిని బయటకు తోడివేసి తమ దందాను యధావిధిగా కొనసాగిస్తున్నారు

పెట్రోల్ బంకులపై ఇవే ఫిర్యాదులు...

చాలా పెట్రోల్ బంకుల్లో పెట్రోల్ కొలత పూర్తి కాకుండానే పంపు ఆపేయడం, వేగంగా ట్యాంకు నింపడం సర్వసాధారణమైనప్పటికీ పెట్రోల్ డీజిల్‌లో నీరు రావడం మరో దందాకు తెరలేపారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదేమిటని ప్రశ్నిస్తే బంకు సిబ్బంది ఎలక్ట్రానిక్ యంత్రాలతో మోసాలకు తావులేదంటూ,పెట్రోల్,డీజిల్‌లో ఎలాంటి కల్తీ లేదని సర్దిపుచ్చడమే గాక వాహనదారులతో ఎదురు గొడవకు దిగుతున్నారు. చిల్లర డబ్బులతో పాటు ఇంధనాన్ని కాజేస్తూ, నాణ్యతా ప్రమాణాలకు తిలోదకాలిస్తున్నారన్న ఫిర్యాదులు కూడా వెల్లువెత్తుతున్నాయి. లీటర్ పెట్రోల్, డీజిల్‌లో 30 నుంచి 50 మి.లీ. మేర కోత పెట్టడంతో పాటు కిరోసిన్, నీళ్ల కలుపుతూ అక్రమాలకు పాల్పడుతున్నట్లు పలు బంకులపై ఆరోపణలు ఉన్నాయి. దీంతో వినియోగదారులు తమ వాహనాలకు మరమ్మతులు చేయించుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. కాగా, పెట్రోల్ బంకుల్లో వసతుల విషయానికోస్తే అన్నీ గాలికొదిలేశారు. ఆయిల్ కంపెనీల అధికారులు పట్టించుకోకపోవడం... తూనికలు కొలతల శాఖ అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నందునే సిబ్బంది ఆగడాలు మితిమీరిపోతున్నాయని వాహనచోదకులు విమర్శిస్తున్నారు. బంకుల్లో ఉచిత గాలియంత్రం, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, తాగునీరు ఇలాంటివేమీ కల్పించకపోవడం విమర్శలకు తావిస్తోంది.

నామమాత్రంగా ప్రత్యేక బృందాల తనిఖీలు...

వరంగల్ ఉమ్మడి జిల్లాలో హెచ్‌పీసీ, బీపీసీ, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, హిందుస్తాన్ ఆయిల్ కార్పొరేషన్ తదితర కంపెనీలకు చెందిన 267 పెట్రోల్ బంకులు ఉన్నాయి. వీటి ద్వారా రోజుకు లక్షల లీటర్ల పెట్రోల్, డీజిల్ అమ్మకాలు సాగుతున్నాయి. అయితే కొన్ని పెట్రోల్ బంకుల్లో దోపిడీ యథేచ్ఛగా సాగుతున్నప్పటికీ సంబంధిత శాఖ అధికారులు కన్నెత్తి చూసిన దాఖలాలు లేవు. ఫిర్యాదులు ఉన్నా పట్టించుకున్న పాపాన పోలేదన్న విమర్శలు వెలువెత్తుతున్నాయి. నామమాత్రంగా తనిఖీ ముగించి రికార్డులు సృష్టించుకోవడం... శాంపిళ్లు సేకరించడం తప్ప కేసులు నమోదు చేసి చర్యలు తీసుకున్న దాఖలాలే కానరావడం లేదు.

ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి వినియోగదారులకు కల్తీ పెట్రోల్ డీజిల్ విక్రయాలు జరుపుతున్న బంకు నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుని నష్టపోయిన వాహనదారులకు న్యాయం చేయాలని, అధికారులు స్పందించి బంకుపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



పీహెచ్‌సీలో మౌలిక సౌకర్యాల కొరత

వైద్యం అందేదెలా..?



నవతెలంగాణ-చిన్నగూడూరు

మండలంలోని ఉగ్గంపల్లి పీహెచ్‌సీలో సరైన మౌలిక సౌకర్యాలు లేకపోవడంతో ఆసుపత్రి అందుబాటులో ఉన్న సరైన వైద్యం అందడం లేదు అనే భావన మండల ప్రజలకు ఏర్పడింది. వర్షాకాలం అంటేనే రోగాల కాలం అనే నానుడి ఉంది. ప్రతిరోజు 60 నుండి 70 మంది వరకు ఆసుపత్రికి వచ్చి చూయించుకుంటారని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కరుణాకర్ తెలిపారు. అల్ట్రా సౌండ్ స్కాన్, ఎక్స్ రే లేకపోవడంతో సరైన నిర్ధారణ చేయలేక పోతున్నామని తెలిపారు. ఆసుపత్రి అందుబాటులో ఉన్నప్పటికీ సరైన సౌకర్యాలు లేకపోవడంతో ప్రజలు మళ్ళీ ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సిన అవసరం ఏర్పడుతుంది. ప్రైవేట్ ఆసుపత్రిలో అవసరం ఉన్నా లేకున్నా వైద్య పరీక్షల పేరుతో వేలకు వేలు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితిలు నెలకొన్నాయి. నెలలో కుక్క కాటు, కోతికాటుతో 15 నుంచి 20 మంది దాకా వస్తుంటారని తెలిపారు. మందులు, వ్యాక్సిన్స్ అందుబాటులోనే ఉన్నాయని తెలిపారు. కుక్క, కోతి కాటు నివారించడంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు పూర్తిగా విఫలం చెందుతున్నారని బాధితులు ఆవేదన చెందుతున్నారు. జయ్యారం గ్రామంలో ఇద్దరు ఆశా కార్యకర్తలను నియమించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రాథమిక వైద్యశాల చుట్టూ కాంపౌండ్ వాల్ లేకపోవడంతో రాత్రి సమయంలో అసాంఘిక కార్యకాల పాలకు నిలయంగా మారుతుంది.

మెరుగైన వైద్యం అందించాలి : సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు గునిగంటి మోహన్



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు నాణ్యమైన వైద్యం అందిస్తున్నామనే ప్రచార ఆర్భాటాలు తగ్గించి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించే విధంగా కృషి చేయాలని కోరారు. గ్రామాలలో కుక్కలు, కోతులతో మహిళలు, చిన్నపిల్లలు బయటికి వెళ్ళని పరిస్థితిలు ఏర్పడుతున్నాయన్నారు. పీహెచ్‌సీ ఆసుపత్రులను 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కరుణాకర్, పీహెచ్‌సీ వైద్యాధికారి

ప్రతిరోజు 50 నుండి 60 మంది వరకు వైద్యం కోసం ప్రజలు వస్తున్నారు. మండల వ్యాప్తంగా సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించాము. డెంగ్యూ, మలేరియా జ్వరాలు లేవు అని తెలిపారు. సుఖప్రసవాలు నెలలో 10 మంది వరకు చేస్తున్నమని తెలిపారు.



అరకొర వసతుల నడుమ...

ఆదర్శ పాఠశాలలు..!

మో"డల్" స్కూల్‌లలో వంటశాలలు, బోజన శాలలు కరువు..!!

కనీస వసతుల కల్పనలో అధికారుల నిర్లక్ష్యం... విద్యార్థుల అవస్థలు..?

ప్రభుత్వం దృష్టి సారించాలని విద్యార్థుల వేడుకోలు



నవతెలంగాణ-నరసింహులపేట

అరకోర వసతుల నడుమ మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజక వర్గంలోని కురవి, మరిపెడ, నర్సింహులపేట, డోర్నకల్‌లలోని నాలుగు ఆదర్శ పాఠశాలల విద్యార్థులు అవస్థలు పడుతూ విద్యను కొనసాగిస్తున్నారు. నియోజక వర్గంలోని నాలుగు ఆదర్శ పాఠశాలల్లో సుమారు 1500 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వీరికి మధ్యాహ్న భోజనం తయారు చేయడానికి వంటశాలలు లేక ఆరు బయట,చెట్ల కింద బోజనాలు తయారు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. దీంతో వంట చేసే సమయంలో కీటకాలు, పురుగులు ఆహారంలో పడితే ఇబ్బందులు పడే అవకాశం ఉందని విద్యార్థులు వాపోతున్నారు. దీనికి తోడు పాఠశాలల్లో బోజనశాల వసతులు లేకపోవడంతో విద్యార్థులు పాఠశాల అవరణలో బోజనాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. మరో పక్క నర్సింహులపేట ఆదర్శ పాఠశాలలోని బాలికల వసతి గృహంలో మరుగు దొడ్లు, సరైన సమయంలో విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో ఒక్కొక్క గదిలో 10మంది విద్యార్థినిలు ఉంటు రాత్రి సమయంలో చదువుకోవటంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు.

దానితో పాటు ఈ వర్షా కాలంలోని రాత్రి సమయంలో దోమలు స్వైర విహారం చేయడంతో అనారోగ్యం పాలవుతున్నమని విద్యార్థులు,తల్లి తండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.దీనికి తోడు కోతుల బయం తో పాటు, గదులకు కిటికీలు లేకపోవడంతో విద్యార్థినిలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు,ప్రభుత్వం స్పందించి వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థినీ, విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు.

ఎమ్మెల్యే అరూరిని కలిసిన ప్రజా ప్రతినిధులు, నేతలు



నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామములో ఉన్న లింక్ రోడ్ ఇల్లంద నుండి జగ్గయ్యగుండ్ల వరకు గల రోడ్ సుమారు 4 కిలో మీటర్స్, చెరువుకు పోయే బతుకమ్మబాట వర్షాలకు కొట్టుకు పోయి రైతులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఇట్టి విషయాన్ని ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రూ.4 కోట్ల రూపాయల మంజూరీ ఇప్పించడం జరిగింది. ఇట్టి ప్రొసీడింగ్స్ కాపీని గ్రామ రైతులకు, ప్రజాప్రతినిధిలకు శాసన సభ్యులు అరూరి రమేష్ అందించడం జరిగింది. ఈ సందర్భంగా రైతులు, ప్రజా ప్రతినిధిలు ఎన్నో సంవత్సరాల ఎదురు చూపు చూస్తున్న మాభాద తీర్చి రోడ్ మంజూరు ఇప్పించిన ఎమ్మెల్యే అరూరి రమేష్‌ని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అన్నమనేని అప్పారావు, జెడ్పీటీసీ మార్గం బిక్షపతి, మండల పార్టీ అధ్యక్షుడు తూల్ల కుమారస్వామి, సర్పంచ్ సుంకరి సాంబయ్య, ఎంపీటీసీలు గొడిషాల శ్రీనివాస్, ఎట్టల జ్యోతి రమేష్, ఉప సర్పంచ్ మడ్డి.రాజు కుమార్, గ్రామ అధ్యక్షుడు అంబటి.ఏళ్లస్వామి, మార్కెట్ డైరెక్టర్ బొచ్చు జ్యోతి యాదగిరి, రైతులు గుర్రపు ఉప్పలయ్య, పాకనాటి.నరసింహ రెడ్డి, పాకనాటి గోపాల్‌రెడ్డి,మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

రైలు ప్రయాణీకుల సౌకర్యార్థమే అధునాతన రిటైరింగ్ గదుల ఏర్పాటు

కాజీపేట రైల్వే జంక్షన్ ఏరియా మేనేజర్ (ఏఓ) పీ.వినోద్‌కుమార్

నవతెలంగాణ-కాజీపేట



సుదూర ప్రాంతాల రైలు ప్రయాణీకుల విశ్రాంతి సౌకార్యార్థమే నూతన అధునాతన సౌరర్యాలతో రిటైరింగ్, డోరిమెంటరీస్ గదులను ఏర్పాటు చేయడం జరిగిందని కాజీపేట రైల్వే జంక్షన్ ఏరియా మేనజర్ (ఏఓ) పీ.వినోద్‌కుమార్‌అన్నారు. కాజీపేట రైల్వేజంక్షన్ భవనం రెండవఅంతస్తులో రైల్వే ఐఆర్సీటీసీ ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో అధునాతన సౌకర్యాలతో ఏర్పాటు చేసిన రిటైరింగ్, డోరిమెంటరీ గదులను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తర, భారతదేశానికి ముఖద్వారంగా ఉన్న కాజీపేట రైల్వే జంక్షన్ మీదుగా వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రజలు రైలు ప్రయాణీకులు చేస్తారన్నారు. చారిత్రాత్మిక వరంగల్ నగరం స్మార్ట్‌సిటీగా అభివృద్ధి చెందుతుండడంతో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రయాణీకులు ఎక్కువగా రాకపోకలు సాగిస్తున్నారన్నారు. వివిధ రైళ్ల ద్వారా ప్రయాణాలు చేసే ప్రయాణీకులు రైళ్ల కోసం కాజీపేట రైల్వేజంక్షన్లో వేచి ఉండవల్సివస్తే ఆ ప్రయాణీకులు తగిన రుసుము చెల్లించి విశ్రాంతిని తీసుకునేందుకు ప్రత్యేక గదులను రైల్వేశాఖ అందుబాటులో తెచ్చిందన్నారు. ఈ రిటైరింగ్, డోరిమెంటరీ గదులు అన్ని వర్గాల ప్రయాణీకులకు నాణ్యమైన ధరలలో లభిస్తాయని, అవసరంఉన్న ప్రయాణీకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైల్వే డీఎస్పీ శ్రీనివాస్‌రావు, స్టేషన్ మేనజర్ సత్యనారాయణరెడ్డి, సీసీఐ సజ్జన్ లాల్, సీటీఐ విజయ కుమార్, సీహెచ్ఐ రాజేష్, జీఆర్పీ సీఐ రాంమూర్తి, ఐఆ ర్సీటీసీ అధికారులు అనుష్ శ్రీవత్సవ. కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

















గమ్యం చేరేందుకు...

(14, ఆగస్టు 1947 అర్థరాత్రి అప్పటి భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఉపన్యాసం)

చాలా సంవత్సరాల క్రితం గమ్యం చేరడానకి ఒక ప్రయత్నం జరిగింది. ఇప్పుడు ఆ ప్రతిజ్ఞను గణనీయంగా పూర్తిచేసే సమయం వచ్చింది. అర్ధరాత్రి సమయంలో, ప్రపంచం నిద్రపోతున్నప్పుడు, భారతదేశం కొత్త జీవితంలోకి, స్వేచ్ఛలోకి మేల్కొంటోంది. ఈ రోజు మనం కష్టాల కాలాన్ని ముగించాం, దీంతో భారతదేశం మళ్లీ తనను తాను కనుగొంటుంది. ఈ రోజు మన దేశం జరుపుకునే విజయం ఒక అడుగు మాత్రమే, ఎదురుచూసే గొప్ప విజయాల గమ్యంలో ఇది మనకు ఒక అవకాశం. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని, భవిష్యత్తు సవాళ్ళను స్వీకరించడానికి మనం తగినంత ధైర్యంగా, అవగాహనతో ఉన్నామా?

స్వేచ్ఛ, అధికారంతో బాధ్యత కూడా వస్తుంది. భారతదేశ ప్రజలకు ప్రాతినిధ్యం వహించే సార్వభౌమాధికార సంస్థ అయిన ఈ అసెంబ్లీపై ఆ బాధ్యత ఉంది. స్వాతంత్ర్యం రాకముందే ప్రసవ వేదనలన్నింటినీ భరించాం, ఆ దుఃఖాన్ని తలచుకుంటే గుండె బరువెక్కుతుంది. ఆ కష్టాల్లో కొన్ని ఇప్పుడు కూడా కొనసాగుతున్నాయి. ఏది ఏమైనప్పటికీ గతం ముగిసింది. భవిష్యత్తు మనముందు సిద్ధంగా ఉంది. ఆ భవిష్యత్తు సౌలభ్యం లేదా విశ్రాంతికి సంబంధించినది కాదు, ఎడతెగని కృషితో కూడినది. అలా చేయగలిగినప్పుడు మాత్రమే మనం తరచుగా తీసుకున్న ప్రతిజ్ఞలను, తీసుకోబోయే ప్రతిజ్ఞలను నెరవేర్చగలం. భారత దేశానికి సేవ అంటే, కష్టాలు అనుభవిస్తున్న లక్షలాది మంది ప్రజల సేవ. దీని అర్థం పేదరికం, అజ్ఞానాన్ని రూపుమాపటం. వ్యాధులను, అసమానతలను అంతం చేయడం.

మన తరంలోని గొప్ప వ్యక్తుల ఆశయం భారత ప్రజల కన్నీటిని తుడవడం. ఆ లక్ష్యం మనకు పెద్దదే కావచ్చు, కానీ కన్నీళ్లు, బాధలు ఉన్నంత కాలం మన పని ఆగదు. మన కలలకు వాస్తవికతను అందించడానికి మనం శ్రమించాలి. ఆ కలలు భారతదేశం కోసం మాత్రమే కాదు, ప్రపంచం కోసం కూడా. ఎందుకంటే అన్ని దేశాలు, ప్రజలు ఈ రోజు చాలా దగ్గరగా ముడిపడి ఉన్నారు. వారిలో ఎవరూ విడిగా జీవించలేరు. శాంతి, స్వేచ్ఛ, శ్రేయస్సు ఇవన్నీ విభజించలేనివి. ప్రపంచం శకలాలుగా విభజించబడితే అది ముప్పే అని భావించాలి.

భారతదేశ ప్రజల ప్రతినిధులుగా ఉన్న మాతో, ఈ గొప్ప ప్రయత్నంలో విశ్వాసంతో చేతులు కలపాలని దేశ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాం. ఎట్టకేలకు నిర్ణీత రోజు రానే వచ్చింది. సుదీర్ఘ నిద్ర, పోరాటం తర్వాత, భారతదేశం మేల్కొని, కీలకమైనదిగా, స్వేచ్ఛగా, స్వతంత్రంగా మళ్లీ నిలబడిన రోజు. గతం తాలూకు జ్ఞాపకాలు ఇప్పటికీ ఏదో ఒక కొలమానంలో మనకు అంటిపెట్టుకుని ఉంటాయి. అయితే మన ప్రతిజ్ఞలను నెరవేర్చడానికి ముందు మనం చాలా చేయాల్సి ఉంటుంది.

ఈ క్షణం భారతదేశంలోని మనకు, మొత్తం ఆసియాకు, ప్రపంచానికి మధుర క్షణం. ఒక కొత్త నక్షత్రం ఉదయించింది. తూర్పున స్వేచ్ఛ, ఒక కొత్త ఆశ ఉనికిలోకి వచ్చింది. దీర్ఘకాలంగా కోరుకుంటున్న స్వేచ్ఛ సాకారమవుతున్న క్షణం. ఈ నక్షత్రం ఎప్పటికీ అస్తమించరాదు, ఆ ఆశలు ఎప్పుడూ వమ్ము కాకూడదు! మేఘాలు మమ్మల్ని చుట్టుముట్టినప్పటికీ, మనలో చాలా మంది ప్రజలు దుఃఖంతో, కష్టమైన సమస్యలు చుట్టుముట్టి బాధలు పడుతున్నప్పటికీ, ఈ స్వాతంత్ర్యానికి మేము సంతోషిస్తున్నాం. కానీ స్వేచ్ఛ బాధ్యతలనూ భారాలనూ తెస్తుంది కాబట్టి... మనం వాటిని స్వతంత్రతా భావమున్న క్రమశిక్షణ గల వ్యక్తుల స్ఫూర్తితో నిర్వర్తించాలి.

ఈ రోజున మన మొదటి ఆలోచనలు ఈ స్వేచ్ఛ యొక్క రూపశిల్పి, మన జాతిపిత వైపు వెళ్తాయి. భారతదేశ గత స్ఫూర్తిని మూర్తీభవిస్తూ, స్వాతంత్ర్య జ్యోతిని పట్టుకుని, మన చుట్టూ ఉన్న చీకటిని వారు పారద్రోలి, వెలుగుని ప్రసరించారు. మనమే కాదు భవిష్యత్ తరాలు కూడా వారి సందేశాన్ని గుర్తుంచుకుంటాయి. ఈ దేశపు గొప్ప పుత్రుని అద్భుతమైన విశ్వాసం, బలం, ధైర్యం, వినయాన్ని తమ హృదయాలలో ముద్ర వేసుకుంటాయి.

ఈ స్వాతంత్ర్య సంబరాలలో ప్రస్తుతం సంతోషంగా పాలుపంచుకోలేని, రాజకీయ హద్దుల వల్ల మనతో దూరంగా ఉన్న మన సోదర సోదరీమణుల గురించి కూడా మనం ఆలోచించాలి. వారు మనవారు, మంచి, చెడులలో మనతోనే ఉండిపోతారు. వారి మంచి చెడులలో మనం ఎప్పటికీ భాగస్వాములమే. భవిష్యత్తు మనల్ని పిలుస్తోంది. మనం ఎక్కడికి వెళ్తాం? మన ప్రయత్నం ఏమిటి? భారతదేశంలోని సామాన్యులకు, రైతులకు, కార్మికులకు స్వేచ్ఛ, అవకాశాలను కల్పించడం, పేదరికం, అజ్ఞానం, వ్యాధులను అంతం చేయడం, సంపన్న, ప్రజాస్వామ్య ప్రగతిశీల దేశాన్ని నిర్మించడం, ప్రతి పురుషుడు, స్త్రీకి న్యాయం అందించడం. చక్కని జీవితాన్ని కల్పించే సామాజిక, ఆర్థిక, రాజకీయ సంస్థలను సృష్టించడం. మనం మున్ముందు చాలా కష్టపడాల్సి ఉంది. మన ప్రతిజ్ఞ నెరవేరేవరకు, దేశ ప్రజలందరికీ మనం కోరుకున్నట్లు జరిగే వరకు మనలో ఎవరికీ విశ్రాంతి లేదు.

మనం ఈ గొప్ప దేశపు పౌరులం. దేశ పురోగతి కోసం ధైర్యంతో, ఆ ఉన్నత ప్రమాణాలకి అనుగుణంగా జీవించాలి. మనమందరం ఏ మతానికి చెందిన వారమైనప్పటికీ, సమాన హక్కులు, అధికారాలు, బాధ్యతలు కలిగిన భారతదేశపు పౌరులం. మనం మతతత్వాన్ని లేదా సంకుచిత మనస్తత్వాన్ని ప్రోత్సహించరాదు. ఎందుకంటే సంకుచిత స్వభావం, ఆలోచనలు కలిగిన వ్యక్తులు ఉన్న ఏ దేశమూ గొప్పది కాదు. ప్రపంచంలోని వివిధ దేశాలకు, ఆయా దేశాల ప్రజలకు శుభాకాంక్షలు తెలియచేస్తున్నాం. ప్రపంచంలో శాంతి, స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం కొనసాగడంలో వారితో సహకరిస్తామని ప్రతిజ్ఞ చేస్తున్నాం. మనకు ఎంతో ఇష్టమైన, ప్రాచీనమైన, శాశ్వతమైన, నిత్యనూతనమైన మన మాతృభూమికి గౌరవప్రదమైన వందనాలర్పిస్తున్నాం. దేశ సేవకు పునరంకితం అవుతామని తెలియచేస్తున్నాం.

జెండా పండగ రోజు....

సగటు మనిషి ఆలోచనలు

సాధారణ పౌరుడు ఏమి ఆలోచిస్తాడు..? మన స్వతంత్ర సమరయోధులు చేసిన త్యాగాలా..? ప్రధాని చెప్తున్న ప్రగతా..? దేశం ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లా..? నిత్య జీవితంలో ఎదురయ్యే ఇక్కట్లా..? సామాన్య మనిషి ఆశలు, ఆకాంక్షలు పాలకులకు అర్థమవుతాయా..? తన అభిప్రాయాలు పాలకులకు తెలిపే అవకాశం సగటు మనిషికి వుందా...? తన వేదన ఎవరికి నివేదన చేయగలడు..? తన ఆవేదనను ఎవరు ఆలకిస్తారు..? తన మనోవేదనను ఎవరు తీరుస్తారు..? స్వాతంత్ర్య వేడుకలు జరుపుకునే వేళ సగటు పౌరుడి మనసులో వుండే ఆలోచనలేమిటి..? సాధారణ భారతీయుడు ఈ రోజును పండగగానే చూస్తున్నాడా..? మనసు నిండా దేశభక్తి నిండి వుందా..? ప్రధాన మంత్రి ఎర్ర కోట నుంచి హావభావాలతో చేసే ప్రసంగం సగటు పౌరుడికి అర్థమవుతుందా లేక ఊకదంపుడు ఉపన్యాసంగానే మిగిలిపోతుందా..? సగటు పౌరుడు అంటే ఎవరు..? ఎవరి మొఖానా సగటు పౌరుడు అని రాసి వుండదు. మీరు, నేను అందరం సగటు పౌరులమే (పండితులైనా, పామరులైనా, కిసాన్ అయినా, జవాన్ అయినా, ఆఫీసరైనా, గుమాస్తా అయినా). సంపాదనలో తారతమ్యాలు వుండొచ్చు. జీవన విధానంలో మార్పులు వుండవచ్చు. కానీ అందరం సామాన్య మనుషులమే. అందరి ఆశలు, ఆకాంక్షలు దాదాపుగా ఒకటే. అది ఎవరి స్థాయికి తగ్గట్టు వారు మెరుగైన జీవితం కోసం పడే ఆరాటం, చేసే పోరాటం. అదే జీవన తరంగం. కొద్ది మంది ఈ పోరాటంలో నెగ్గుతారు, ఈ ఆరాతో కోట్లతోనే అశువులు బాస్తున్నారు.

మన దేశంలో చాలా వరకు ప్రభుత్వమే శాసిస్తుంది. అభివృద్ధి కుంటుపడకుండా, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడమే ప్రధాన ధ్యేయంగా చెబుతుంది ప్రభుత్వం. సంక్షేమం అంటే ప్రభుత్వానికి పెద్ద పాత్ర ఉందని అర్థం. సంక్షేమం అనగానే మనకి గుర్తొచ్చేది బడుగు బలహీన వర్గాల ప్రజలు. ప్రజలందరి సంక్షేమం ప్రభుత్వ ధ్యేయమే అయినా సంక్షేమం అనగానే సమాజంలో అట్టడుగు వర్గాల వారే మొదటి ధ్యేయం. ఈ వర్గాల వారికి కనీస అవసరాలు తీర్చుకునే శక్తి ఉండదు. ఎందుకంటే వీరు కడు పేదరికంలో బతుకు బండిని నెట్టుకొస్తుంటారు. చదువు వుండదు, ఆస్తిపాస్తులు వీరు ఎరుగరు.కడుపు నిండా తిండి, ఒంటి నిండా బట్ట, తల దాచుకోవడానికి నీడ అనేవి సమాజంలో అట్టడుగు వర్గాల వారికి నెరవేరని కనీస కోరికలు. ఏ ప్రభుత్వమైనా వీరి సంక్షేమానికే పాటుపడుతున్నామనీ, వీరి అభివద్ధికి పెద్ద పీట వేస్తున్నామని చెబుతోంది. కానీ అది ఆచరణలో ఏ మాత్రం సాధ్యమైంది, ఎంత మందికి చేయూతనిచ్చింది..?

స్వతంత్ర దినోత్సవం నాడు పొద్దున్నే ప్రధాన మంత్రి ఎర్ర కోట మీద నుంచి దేశ ప్రజలనుద్దేశించి రాచరికాన్ని తలపించే రీతిలో ఉపన్యసిస్తారు. దేశం సాధించిన ప్రగతి, సాధించవలసిన లక్ష్యాలు, సమస్యల మీద మాట్లాడతారు. తన సారథ్యంలో ప్రభుత్వం సాధించిన ఘనత గురించి గొప్పగా చెబుతారు. కానీ ఈ ఉపన్యాసంతో ఎంతమంది కనెక్ట్ అవుతారు..? సాధారణ పౌరుడు ఏమి ఆలోచిస్తాడు? మన స్వతంత్ర సమరయోధులు చేసిన త్యాగాలా..? ప్రధాని చెప్తున్న ప్రగతా..? దేశం ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లా..? నిత్య జీవితంలో ఎదురయ్యే ఇక్కట్లా..? సామాన్య మనిషి ఆశలు, ఆకాంక్షలు పాలకులకు అర్థమవుతాయా..? తన అభిప్రాయాలు పాలకులకు తెలిపే అవకాశం సగటు మనిషికి వుందా..? తన వేదన ఎవరికి నివేదన చేయగలడు..? తన ఆవేదనను ఎవరు ఆలకిస్తారు..? తన మనోవేదనను ఎవరు తీరుస్తారు..?

ఎర్రకోట నుంచి ప్రధాని వల్లె వేసే స్థితితో నిండిన ప్రగతి కబుర్లు, భావోద్వేగంతో చెప్పే అభివృద్ధి కథలకు, సగటు మనిషి జీవితానికి ఏమైనా సంబంధం వుందా..? ప్రభుత్వ ప్రకటనల్లో, ప్రధానమంత్రి ఉపన్యాసంలో వృద్ధి రేటుతో సగటు మనిషి జీవితం మెరుగుపడిందా..? ఇవి చాలామందిని వేధిస్తున్న ప్రశ్నలు. దీనికి ఎవరు సమాధానం ఇవ్వగలరు..? వృద్ధి రేటుతో సగటు మనిషి జీవితంలో మార్పులు వచ్చాయి..? ఇది చదువుకున్నవారికీ అర్థంగాని ప్రశ్న.ఏమి చదివారో చెప్పని నాయకులకు ఏం అర్థమవుతుంది వృద్ధి రేటు కథ..? మనం సాధించామని చెబుతున్న ప్రగతితో సామాన్యుడిలో రేపటి గురించిన అభద్రత తగ్గిందా..? మనం సాధించిన అభివృద్ధితో నేడు సగటు మనిషి అన్నంలో టొమాటో పప్పు తినగలుగుతున్నాడా..? ప్రగతి అంకెలు, వృద్ధి రేటు కథలూ ప్రజలకు అర్థం కాకపోవటానికి అసలు కారణం ఆ కథలు నిజ జీవితానికి కడు దూరంగా వుండటమే..!

మనం స్వతంత్ర దేశంగా అభివృద్ధి చెందలేదని ఇక్కడ వాదన. స్వతంత్రం వచ్చిన నేటికీ మన దేశ స్థితిగతుల్లో ఉత్పత్తి మార్పు వచ్చిన మాట కాదనలేని నిజం. నదులకు ఆనకట్టలు కడుతున్నాము, విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నాము, వ్యవసాయానికి సాగునీరు అందజేస్తాము. దేశంలో చాలా వరకు విద్యుత్ సదుపాయం విస్తరించింది. ఒకనాడు సంపన్నుల ఇంట వుండే వంటగ్యాస్ ఇప్పుడు అందరికీ అందుబాటులో వుంది (బండ ఖరీదు బండెడు భారంగా మారింది. అది వేరే విషయం). జాతీయ గుర్తింపును అభివృద్ధి చేసుకున్నాము. రైల్వే స్టేషన్లను ఆధునీకరిస్తున్నాము. రాజధాని, శతాబ్ది, వందే భారత్ లాంటి అధునాతన రైళ్లను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నడుపుతోంది.

విమానాశ్రయాలు కడుతున్నాం. అంతరిక్షంలోకి విదేశాల ఉపగ్రహాలను కూడా పంపే స్థాయికి ఎదిగాం. చందమామ మీద కాలు మోపాలని ఆశపడుతున్నాం. ఇంటర్నెట్ వాడుతున్నాం, ప్రపంచంలో ఏ మూల ఏం జరుగుతుందో ఇట్టే తెలుసుకోగలుగుతున్నాం. నేడు ప్రపంచం మన వాణి వింటుంది. ఇది గర్వించదగ్గ ప్రగతి. సందేహం లేదు. కానీ, ఇది స్వతంత్రం వచ్చినప్పటి నుంచి అన్ని ప్రభుత్వాల సమిష్టి కృషి ఫలితం. ఘనతను విస్మరించేవారు ఘనమైన చరిత్రను సృష్టించలేరన్నది చారిత్రక సత్యం.

మనం సాధించిన ప్రగతి సమాజంలో అట్టడుగు వర్గమైన రిక్షా కార్మికుడు, రోడ్డు పక్కన కూరగాయలు అమ్ముకునే చిరు వ్యాపారి, నాలుగు ఇళ్లలో పాచి పని చేస్తే గానీ జరగుబాటు లేని 'పనిమనిషి', మురికివాడలో బతికే జీవి, రెక్కాడితేగాని డొక్కాడని వ్యవసాయ కూలీ లాంటి కోట్లాది మంది ప్రజల జీవితాలను ఏ విధంగా ప్రభావితం చేయగలిగింది..? ఈ ప్రశ్నకు సంతృప్తికరమైన సమాధానం లేదు. మన ప్రగతి ఫలాలు అట్టడుగు వర్గాలకు అందటం లేదన్న తర్వాత మనం అంగీకరించాలి. ముందు సమస్య ఉందని ఒప్పుకుంటేనేగదా సమస్యకు పరిష్కారం వెతకగలం. మనం సాధించిన అభివృద్ధి కొన్ని వర్గాలకే పరిమితమైంది. అన్ని వర్గాలవారికి ప్రగతి ఫలాలు అందించడంలో మనం విఫలమయ్యామని ఒప్పుకోవాలి. మనం మాట్లాడుకుంటున్న అట్టడుగు వర్గాల ప్రజలు వందే భారత్ రైలు ఎక్కగలరా? విమానాశ్రయం దరిదాపులకు పోగలరా..? జాతీయ జాబితాలో కార్ల మీద తిరగగలరా..? వీరికి ఆధునిక వైద్యం ఉందా..? ఆధునిక విద్య అందుబాటులో ఉందా..? విద్య వలన దిగువ మధ్య తరగతి వారు కొందరు మధ్య తరగతిలో కలిసిపోయారు, మధ్య తరగతివారు కొందరు మధ్యతరగతిలో కలిసి పోయారు, బ్యాంకు మధ్యతరగతి వారు కొందరు సంపన్నుల్లో కలిసిపోయారు, బ్యాంకు సంపన్నుల్లో కొందరు మోసం చేసి దేశం వదిలి పారిపోయారు...! మరి కొందరు దేశంలోనే వుండి అధికార పార్టీలో చేరి వారి నేరాలను కడిగేసుకున్నారు...! ఇదే కదా మన ప్రగతి కథ..!

విద్య వలన అట్టడుగు వర్గాలు ఇంకా తమ స్థితిగతులను మార్చుకోలేక పోతున్నాయి. మరి, అట్టడుగు వర్గాలకు చెందిన కోట్లాదిమంది ప్రజలు ప్రభుత్వ ప్రగతి నివేదికలతో ఏ విధంగా కనెక్ట్ అవుతారు..? అధికారులు పేదలను సంప్రదించకుండా, పేదలతో నిమిత్తం లేకుండా పేదరిక నిర్మూలన కోసం ఎక్కడో దూరాన ఏ సీ గదుల్లో కూర్చొని పథకాలు రచిస్తే పేదరికాన్ని ఎలా ఓడించాలి...? నిజానికి, సమాజంలో పేదరికం ఉండటం పాలకులకు అవసరం. పేదరికం ఉంటేనేగదా దానిని నిర్మూలించేది...? మన పాలకులకు పేదరికాన్ని కాపాడటం చాలా అవసరం..!

అట్టడుగు వర్గాలవారి అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు రూపొందించామని అదేపనిగా నాయకులు, అధికారులు. కానీ ఈ పథకాలకూ వీటిని ఉద్దేశించిన ప్రజలకు మధ్య ఎంతో అంతరం వుంది. దీన్ని పూడ్చలేక పోతున్నాము. అందుకు కారణం పథకాలను రూపొంచేవారికి లబ్ధిదారుల అవసరాల పట్ల అవగాహన లేకపోవటమే. మన సమస్యలు అన్నిటికీ ఐఎస్ అధికారులే పరిష్కారం అనే ఆలోచన నుంచి బయటపడలేకపోతున్నాం. దానికి సమాధానం లేక విరుగుడుగా ఎన్నికల్లో విచ్చలవిడిగా డబ్బు వెదజల్లుతున్నాము. కొన్ని రోజుల్లో రాష్ట్రాల చట్ట సభలకు మరి కొద్ది రోజులు ఎన్నికలు సమీపిస్తున్నాయి. ఆ తరువాత వచ్చే ఏడాది మొదటి సగభాగంలో పార్లమెంటుకు కూడా ఎన్నికలు వస్తాయి. డబ్బు పంపిణీ చేసే పండగ సీజను. ఇది హామీల సీజను కూడా. నది లేకపోయినా బ్రిడ్జి నిర్మిస్తామని హామీలు గుప్పించేవి రాబోయే రోజులు. పోయినసారి ఎన్నికలప్పుడు ఏం హామీలిచ్చారు, వాటిని ఏ మేరకు నెరవేర్చారు, ఇప్పుడు ఇచ్చే హామీలు నెరవేర్చటానికి వీలైనవా లేక స్వర్గానికి నిచ్చెనలేసే విధంగా ఉన్నాయా అని నిశితంగా పరిశీలించాల్సిన చైతన్యం మనకు ఉండాల్సిన సమయమిది. అందుకే ప్రజాస్వామ్యంలో ఎన్నికల సమయం ప్రజలకు చాలా కీలకం.

ఇప్పుడు గనక మనం జాగ్రత్త వహించకపోతే వచ్చే ఐదేండ్లు నోరు మెదిపే అవకాశముండదు. ఎందుకంటే మన పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ప్రజల నేతలను నిలదీసి అడగగలిగేది ఎన్నికలప్పుడే. ఓటును అమ్ముకుంటే నిలదీసి అడిగే నైతిక హక్కు వుండదు. ఐదు వేళ్లతో ఐదేండ్లు నోటికి తాళం వేసుకోవాల్సిందే మనకి ప్రజాస్వామ్యం కొత్త. రాజ్యాంగ పాలన కొత్త. రాజ్యాంగం, హక్కులు, బాధ్యతల గురించి లోతైన అవగాహన లేదు. పుట్టుకతోనే వివక్షను వారసత్వపు బహుమతిగా పొందే వ్యవస్థ మనది. మనిషిని మనిషిగా గౌరవించి, బాధ్యతలు తెలుసుకొని, హక్కులను, కాపాడుకుంటామో అప్పుడే ప్రజాస్వామ్యానికి నిజమైన పండగ. మన ప్రజాస్వామ్యంలో ప్రజలకు ప్రభుత్వం మధ్య అంతరం తగ్గుతుంది. అభివృద్ధి ఫలాలు అందరికీ అందుతాయి. ప్రజల స్వతంత్ర దినోత్సవ వేడుకలు, గణతంత్ర దినోత్సవ వేడుకలకు నిండు మనసుతో సులభంగా కనెక్ట్ అవుతారు. మనలో జాతీయతా వాదాన్ని బలపరచటానికి, ప్రపంచంలో మనం గౌరవప్రదమైన స్థానం పొందటానికి ఇదే సరైన మార్గం. అంతేగానీ ప్రజలు పేదరికం నుంచి బయటపడాలని కోరుతుంటే పాలకులేమో అయోధ్యలో మందిరం నిర్మిస్తాం, ఆర్టికల్ 370ని రద్దు చేశాం, ఏకరూప పౌర స్మృతిని తెస్తాం, హిందీని బలవంతంగా నేర్పుతాం...అనేది వితండవాదం. ఇవి అనుత్పాదక అంశాలు. వీటివలన ఎవరి కడుపూ నిండదు. ఈ ఉన్మాదంతో జాతీయతా భావం బలపడుతుందా, పలచబడుతుందా? ఆలోచించవలసిన అవసరం ఎంతైనా వుంది. భారత్ అనేది ఒక వైవిధ్యభరితమైన భావన. విభిన్న జీవన విధానాలు విలసిల్లుతున్న ఈ భరత భూమి మీద రాజ్య విధానం ఎవరి గౌరవానికీ భంగం కలిగేలా వుండదు అన్న విశ్వాసాన్ని ప్రజల్లో నింపడం చాలా అవసరం. అప్పుడే మనం ఒక జాతిగా ఐకమత్యంతో ముందుకెళతాం. కానీ పాలకులు దీన్ని అర్థం చేసుకోవటం లేదు. ఈ సత్యాన్ని అర్థం చేసుకోవటంలోనే వుంది ప్రజాస్వామ్యానికి అర్థం, పరమార్థం. అప్పుడే మువ్వన్నెల జండాకి గౌరవం, జాతికి గర్వం. ఇదే నేడు సగటు మనిషి మదిలో మెదిలే ఆలోచన. ఈ వ్యాసానికి నేపథ్యం కూడా సగటు మనిషి ఆలోచనలే. కానీ పాలకులు దీన్ని అర్థం చేసుకోవటం లేదు. ఈ సత్యాన్ని అర్థం చేసుకోవటంలోనే వుంది ప్రజాస్వామ్యానికి అర్థం, పరమార్థం. అప్పుడే మువ్వన్నెల జండాకి గౌరవం, జాతికి గర్వం.

గుమ్మడిదల రంగారావు
(వ్యాసకర్త లోక్‌సభ సచివాలయం మాజీ డైరెక్టర్)

అజరామరం మన స్వాతంత్ర్యం





భారతదేశం సామ్రాజ్యవాదుల చెర నుండి బయటపడి స్వతంత్ర్య దేశంగా అవతరించి 76 సంవత్సరాలైంది. స్వాతంత్ర్య సాధన కోసం నేలకొరిగిన అసంఖ్యాకుల త్యాగనిరతికి పునరంకితమయ్యే ఉద్విగ్న సమయమిది. గాంధీ, నెహ్రూ, పటేల్ అకుంఠిత పోరాట పటిమకు ముందు రాణి లక్ష్మీబాయి, మంగల్ పాండే, భగత్‌సింగ్, సుభాష్ చంద్రబోస్ అస్ఫకుల్లా ఖాన్, రామ్ ప్రసాద్ బిస్మిల్, ఉద్దం సింగ్ వంటి ఎందరో త్యాగధనుల ఫలితమే మనం అనుభవిస్తున్న ఈ స్వాతంత్ర్యం. దేశానికి స్వతంత్రాన్ని సిద్ధించి పెట్టిన అమరవీరులకు భారత జాతి సర్వదా రుణపడి ఉంటుంది. మన స్వాతంత్ర్య సంగ్రామం అజరామరమైనది, శత్రుశేషం లేనిది. చాలా దేశాలు స్వాతంత్ర్యాన్ని పొంది ఉండవచ్చు, అట్టి స్వాతంత్రం కోసం ఆ దేశ సైనికులు వీరోచితంగా పోరాటం చేసి ఉండవచ్చు, కానీ మన స్వాతంత్ర్య సంగ్రామంలో అసంఖ్యాకమైన ప్రజానీకమే అన్ని రకాల సైన్యం. అహింసా, శాంతి, సత్యాగ్రహాలే ఆయుధాలుగా పోరాడి సాధించిన ప్రత్యేకత ఇది. దేశానికి స్వాతంత్ర్యంతో పాటు, దాదాపు 12లక్షల మంది చనిపోయి, కోటిన్నర మంది నిరాశ్రయులైన, దేశ విభజన గాయాన్ని మిగిల్చిన ఆంగ్లేయుల దుర్నీతిని ఈ జాతి ఎన్నడు మర్చిపోదు. సంకుచిత వాదనతో మతరాజ్యంగా పాకిస్థాన్ ఏర్పడినప్పటికీ, ఏడు మతాలు వందలకొలది కులాలతో 22 అధికారిక భాషలు 122 బహుళ ప్రచుర్యం గల భాషలు, 1600 ఇతర మాట్లాడగలిగిన భాషలతో విరాజిల్లుతున్న భారతదేశం సర్వమతాలకు నిలయమై లౌకిక రాజ్యంగా భిన్నత్వంలో ఏకత్వంగా విరాజిల్లుతున్నది.

200ఏండ్ల ఆంగ్లేయుల పాలన కన్నా ముందే వందల సంవత్సరాలుగా భారతదేశం విభిన్న కులాలకు, భాషలకు, ఆచారాలకు ఆలవాలమై ఉన్నది. మతమనే ప్రస్తావన అత్యాధునికమైనది. ప్రపంచంలోని అనేక దేశాల మాదిరిగానే భారతదేశంపై కూడా ఎందరో సామ్రాజ్యవాదులు దండెత్తడం, కొంతకాలం పాలన సాగించడం ఆ తర్వాత అది మరొకరి సొంతం కావడం జరిగింది. ఆక్రమించుకున్న ప్రతి ఒక్కరూ తమ మతాన్ని, అభిమతాన్ని, ఆచారాలను అమాయక ప్రజలపై బలవంతంగా రుద్ది బలిపశువులను చేశారు. దేశమంతా వివిధ సంస్థానాలుగా ఉండి, సంస్థానాధీశులు బ్రిటిష్‌కు దాసోహంగా ఉన్న పరిస్థితుల్లో విదేశీ పాలనను వ్యతిరేకించాలంటూ రాజుకుంటున్న ప్రతి పౌరుడి కాంక్షనూ మహాత్మా గాంధీ పెల్లుబికేలా చేసి పోరు మార్గం చూపారు. ఆయన ఆధ్వర్యంలో – కుల, మత, ప్రాంత, ధనిక, బీద అనే తారతమ్యాలు లేకుండా స్వతంత్ర సంగ్రామంలో ఆనాటి ప్రజలంతా పాల్గొన్నారు. నాటి స్వాతంత్ర్య సంగ్రామం కేవలం రాజకీయ మార్పు మాత్రమే కోరుకోలేదు. ప్రజా జీవన విధానాలలో మార్పు కోరుకున్నది, బానిసత్వం నుండి విముక్తి కోరుకున్నది, గౌరవప్రదమైన జీవితానికి నిర్దేశిత ఉపాధి లభ్యతను కోరుకున్నది, పాలకుల జవాబుదారీతనాన్ని ప్రోద్భలాన్ని కోరుకున్నది.

నిజం నిప్పులాంటిది. ఆ నిప్పు కూడా అప్పుడప్పుడు కదల్చకుంటే నివురు గప్పి కనుమరుగయ్యే ప్రమాదం ఉన్నది. చరిత్రకు సాక్ష్యాలుగా వాస్తవాలు లిఖించబడిన పుస్తకాలను కల్పిత వార్తల వాట్సాప్ ఫార్వర్డింగ్లు రీప్లేస్ చేశాయి. ఇందులో భాగంగానే స్వాతంత్ర్య సంగ్రామ హీరోలను కనుమరుగు చేసేలా ఒక దుష్ప్రయత్నం జరుగుతోంది. దండెత్తి రాజ్యాలను స్వాధీన పర్చుకున్న నియంతల వలె ప్రజాస్వామ్య యుగంలోనూ సర్వ జనుల సమ్మిళితమైన దేశ చారిత్రక ఐక్యతకు భంగం కలిగేలా అస్తిత్వ విభజన బీజాలను వెదజల్లుతున్నారు. ప్రాంతాలూ, మతాలూ, భాషలకు అతీతంగా సాగిన స్వాతంత్ర్య సంగ్రామాన్ని కొందరు మితవాదులకు ఆపాదించజూస్తున్నారు. ఇలాంటి ప్రయత్నాల వల్ల దేశ సమైక్యత, మత సామరస్యం ప్రమాదంలో పడ్డాయి. సత్యాగ్రహం, సహాయ నిరాకరణోద్యమం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో అభేద్యమైన పాత్ర పోషించి స్వాతంత్ర్య సాధనలో కీలకంగా నిలిచిన కార్మికవర్గానికి వారసులుగా, విచ్ఛిన్నకర శక్తుల పట్ల జాగరూకులై ఉండటం మన కర్తవ్యం.

సర్వమత సమ భావన ప్రమాదంలో ఉన్నది

భారతదేశం సర్వమతాలకు, సంస్కృతులకు ఆచారాలకు నిలయమైనప్పటికీ 76 సంవత్సరాలుగా ఐక్యంగా ఉండగలగడం గొప్ప విషయమే కాదు విజయం కూడా. అదే సమయంలో స్వేచ్ఛాయుత రాజ్యాలుగా అవతరించిన పాకిస్థాన్ వంటి అనేక దేశాల్లో ఇంత ఐక్యత కొనసాగటం లేదు. ఇంతటి సహనాన్ని, మెజారిటీ అభిప్రాయానికి గౌరవాన్నీ ప్రదర్శిస్తున్న ప్రజలూ పార్టీలూ అభినందనీయులే. కానీ ఈ ఐక్యత శత వసంతాల స్వతంత్ర భారత్ వరకు కొనసాగగలదా? సబ్కా సాథ్ సబ్కా విశ్వాస్ను గౌరవించకుండా ఇది అసాధ్యం. ఎందుకంటే ఇప్పుడు లౌకికత్వం గురించి మాట్లాడటం అంటే మెజారిటీ మతాన్ని అవమానించినట్లేనని భావించబడుతున్నది. మైనార్టీలైన ఇస్లాం, క్రైస్తవ మతాలు పరదేశీయమైనవిగా భావింపబడుతున్నవి. కేవలం భావనకే పరిమితం కాకుండా అట్టి మైనారిటీల పైన విపరీతమైన దాడులు కొనసాగుతున్నవి. హిందూ మతానికి ఈ రెండు మతాలతో వైరమున్నట్లుగా భావితరాల మెదళ్ళలో విషబీజాలు వేస్తున్నారు. ఇతర మతాల ప్రస్తావన హిందూమత మనుగడకు ప్రమాదమని తప్పుడు సంకేతాలు ప్రచారంలో పెట్టబడుతున్నవి. ఇట్లాంటి పోకడలను రాజ్యమే నేరుగా ప్రోత్సహిస్తున్నది. మతపరమైన ఏకీకరణ కోసం దేవుడి గుళ్ళ పేర భక్తి భావనను అడ్డం పెట్టుకొని ప్రజల భావోద్వేగాలను రెచ్చగొడుతూ సమాజంలో ఒక జాతి పై మరొక జాతికి వైరం విపరీతమయ్యేలా నేటి పాలకులు వ్యవహరిస్తున్నారు. ఈ పరిణామాలన్నీ నివారించకుంటే, భవిష్యత్తులో తీవ్ర రూపం దాల్చి మారణహోమానికి దారి తీయవని చెప్పలేం. అభ్యుదయవాదం అంటే అసాధ్యమైనదిగా భావవాదము, భక్తివాదము అంటే ఫలితాలు ఇచ్చేదిగా ప్రజాజీవనంలో చూపించ బడుతున్నది. దీనిని తిప్పి కొట్టే వారి సంఖ్య రోజురోజుకు తగ్గిపోతుంది. దేశ విభజనకు మత సంకుచితత్వం కారణం, మరి నేడు ఆ సంకుచితత్వం పెరిగిందా తగ్గిందా? విశాల భారత్ కోరుకునే వారు ఆత్మ విమర్శ చేసుకోవాల్సిన సమయమిది.

భారత పౌరులందరూ ఓటు హక్కు వినియోగించుకోవడంలో తప్ప మరెందులోనూ సమానమైన వారు కారన్నది ఎంత నిజమో స్త్రీల వెనుకబాటుతనం స్వాతంత్రం సిద్ధించిన నాటి స్థాయిలోనే ఉన్నదనేది కూడా అంతే నిజం. మహిళల హక్కులను హరించడంలో మతాలన్నీ ఏకీభవిస్తున్నవి. ఆచారాలు సంప్రదాయాలు ఆధిపత్యం అనే గొలుసులతో బంధించి ధిక్కరించిన వారి భవిష్యత్తును అంతమొందించడంలో అందరూ పోటీ పడుతున్న ఉదాహరణలు ఎన్నో ఉన్నాయి. వెనుక బడిన జాతులలో ఒకరిద్దరికి రాజ్యాంగ పదవులు ఇచ్చి, కొన్ని కమిషన్లు ఏర్పాటు చేసి అదే దళిత గిరిజనాభివృద్ధి అని ప్రకటిస్తే నిజమైన రిపబ్లిక్ ఎలా అవుతుంది. దేశ జనాభాలో ప్రతి ఏడుగురిలో ఒక ముస్లిం ఉన్నాడు. మూడు వందలకు పైగా పార్లమెంటు సభ్యులను లను కలిగి ఉన్న బీజేపీలో ఒక్క ముస్లిం ఎం.పి కూడా లేకపోవడం వారు సబ్కా సాథ్ లేరనడానికి సాక్ష్యం. ప్రపంచానికి కోవిడ్ టీకా ఇవ్వగలిగిన దేశంలో మెరుగైన వైద్యం, వంద శాతం అక్షరాస్యత, ప్రత్యామ్నాయ ఉపాధి కోసం ప్రయత్నాలతో ఆర్థిక అసమానతల తొలగింపే నేటి అత్యంత ఆవశ్యకంగా కనిపిస్తున్నా, మత సామరస్యం, స్వేచ్ఛాయుత వాతావరణం అత్యంత ప్రాధాన్యత ఈ 76 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉన్నది.


స్వేచ్ఛ భారత్ ఏమి సాధించింది


ఈ ముప్పావు శతక కాలంలో చాలానే సాధించాం. రవాణా వ్యవస్థల నుండి భారీ ప్రాజెక్టుల నిర్మాణం, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన విద్యాలయాలు, వైద్య పరిశోధనలకు భారతదేశం నెలవై ఉన్నది. స్వాతంత్రం పొందిన సందర్భంలో కేవలం 14శాతానికి పరిమితమైన అక్షరాస్యత నేడు 70శాతానికి చేరింది, రూ.2 లక్షల 70 వేలుగా నమోదైన దేశ స్థూల జాతీయోత్పత్తి నేడు 2.7 ట్రిలియన్ డాలర్లకు చేరింది(210 లక్షల కోట్ల రూపాయలు). అంతరిక్ష పరిశోధనల్లో దాదాపు స్వయం సమృద్ధి సాధించుకున్నాం. త్రివిధ దళాలతో సహా పరిపాలనా సంబధిత అధికారులెప్పుడూ ప్రభుత్వ గీత దాటలేదు. ఇది అభినందనీయం. ఆంగ్లేయుల ఆధీనంలో ఉంటే ఇవన్నీ సాధించగలిగే వాళ్ళమో కాదో చెప్పలేం. కానీ కేంబ్రిడ్జి యూనివర్సిటీ చరిత్రకారుల ప్రకారం 1700 సంవత్సరం వరకు ప్రపంచ స్థూల జాతీయ ఉత్పత్తిలో భారత్ 22.6శాతం కలిగి ఉన్నది. ఆనాటికి ఐరోపా మొత్తం 23.3శాతాన్ని మాత్రమే కలిగి ఉంది. ఆంగ్లేయులు భారత్‌ను విడిచి వెళ్లిన తర్వాత, 1952లో ప్రపంచ జీడీపీలో భారత్ 3.8శాతానికి పరిమితమైంది. ఇప్పుడది 3.09శాతం మాత్రమే. ఇవన్నీ ప్రపంచ బ్యాంకు నివేదికలోని వాస్తవాలు. స్వాతంత్ర్యం సిద్ధించే నాటికి 80శాతం జనాభా వ్యవసాయ రంగంపై ఆధారపడి స్థూల జాతీయోత్పత్తిలో 50శాతం వాటాను కలిగి ఉంది. ఇప్పుడు 60శాతం జనాభా వ్యవసాయ రంగంపై ఆధారపడి స్థూల జాతి ఉత్పత్తిలో కేవలం 17శాతానికే మాత్రమే పరిమితమైంది. 76 సంవత్సరాల స్వపరిపాలనను ఇది వెక్కిరించడం లేదా? ప్రత్యామ్నాయానికి బదులు గత్యంతరం లేని ఉపాధిగా వ్యవసాయం మారింది. 1947లో ఆంగ్లేయుల పాలన అంతమై భారతీయుల పరిపాలన మొదలైంది. ఇదేనా స్వాతంత్ర్యం అంటే? ఒక జాతికి స్వాతంత్ర్యం అంటే తమను తాము స్థానిక భౌగోళిక సాంస్కృతిక పద్ధతుల ప్రకారం పాలించుకోవటమే కావచ్చు, కానీ సామ్రాజ్య వాదము ఈ 76 సంవత్సరాలలో అనేక రూపాలు తీసుకున్నది. సామ్యవాద పోకడలులేని ఏ రాజ్యమూ స్వేచ్ఛాయుత ప్రదేశం కాదు. సామ్రాజ్యవాద కాంక్ష వదిలిపెట్టని, పూర్తి పెట్టుబడిదారీ దేశమైన అమెరికా పౌరులకు అక్కడ ఉన్నంత స్వేచ్ఛ సమానత్వాలు, సమాన అవకాశాలు సమాన గౌరవాలు ప్రస్తుతం భారతదేశంతో సహా అనేక దేశాల్లో లేవు.

నామమాత్రం అవుతున్న ప్రజాస్వామ్యం

ప్రజాస్వామ్యానికి ఎన్నికలు ఊపిరి పోస్తే పార్లమెంటు దానిని నిరాఘాటంగా కొనసాగించడానికి ప్రయత్నిస్తుంది. ఎన్నికలలో ఓటమిని అంగీకరిస్తూ అధికార మార్పిడికి అందరూ సహకరిస్తుండటం ఇప్పటికైతే మనం సాధించిన ఘనతే. రిసార్టు రాజకీయాల నేపథ్యం దీనిపై అనుమానాలు రేకెత్తిస్తున్నది. ప్రజాస్వామ్యం అంటే ఎన్నికల నిర్వహణకు మాత్రమే పరిమితమైపోయింది. ఎన్నికల అనంతరం ప్రభుత్వ ఏర్పాట్లలో ప్రజాస్వామ్య విధానాలు పాటించబడటం లేదు. మెజారిటీ ప్రజల ఓట్లు పొందిన రాజకీయ సమీకరణాలు గద్దెనెక్కి పరిపాలన చేస్తాయన్న నమ్మకం లేదు. ఎవరైనా ఎప్పుడైనా డబ్బులకు అమ్ముడుపోయి మెజారిటీ ప్రభుత్వాలు మైనారిటీగా, మైనారిటీ ప్రభుత్వాలు మెజారిటీగా మారుతున్న అసహజ పరిస్థితులు నేడు నెలకొన్నాయి. యదేచ్ఛగా పార్టీ ఫిరాయింపులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయి. పార్లమెంటు అసెంబ్లీల ఎన్నికలన్నీ కూడా ప్రజా సమస్యలపై కాకుండా కుల మత ప్రాంతీయ విద్వేషాల ఆధారంగా జరుగుతున్నవి. సమాజ అసమానతలకు కారణం కులమేనని, దాని ప్రక్షాళనకు నడుము కట్టిన అంబేద్కర్ ఆశయం కొంతైనా సాధించగలమని భావించిన వాళ్ళకి 76 సంవత్సరాల తర్వాత అదే చేదునిజం బయటపడుతోంది. కులమే ప్రధానమై రాజకీయాలను శాసించే స్థాయికి చేరింది.

ప్రజాస్వామ్యానికి నాలుగు స్తంభాలుగా వ్యవహరించాల్సిన శాసన నిర్మాణం, కార్యనిర్వహణ, న్యాయ వ్యవస్థ, మీడియా అన్యాక్రాంతమైపోతున్నవి. శాసన నిర్మాణాలలో సలహాలకు, మార్పు చేర్పులకు తావు లేకుండా ఏకపక్షంగా సాగుతున్నది. రైతు చట్టాలు, విద్యుత్ సవరణల బిల్లు, కార్మిక చట్టాల సవరణ, ఢిల్లీ బిల్లు వంటివన్నీ కొన్ని ఉదాహరణలు. కార్యనిర్వహణ న్యాయవ్యవస్థలు కనీసం శాసనాలను తూచా తప్పకుండా పాటించడం వదిలిపెట్టి ఆ సమయంలోని పాలకులకు ఏజెంట్లుగా వ్యవహరించే స్థితికి పడిపోయాయి. రాజ్యాంగ నిర్దేశాల కన్నా రాజుల ఆజ్ఞలకే ప్రాధాన్యమిస్తున్నాయి. నాలుగవ స్తంభమైన మీడియా ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చి ప్రభుత్వ వైఫల్యాలపై ప్రశ్నించేలా ప్రజలను మేల్కొల్ప వలసిన బాధ్యతను వదిలి ప్రభుత్వానికి వందిమాగధుల్లా వంత పాడుతూ వ్యవహరిస్తున్నది. మీడియాలోని మెజారిటీ భాగం ఇలా వ్యవహరించడం వలన కాస్తో కూస్తో ప్రశ్నించిన వారందరినీ నిర్దాక్షిణ్యంగా జైలు పాలు చేస్తున్న సంఘటనలు ఉన్నవి. మణిపూర్ ఘటనలు బయటకు రాకుండా ప్రభుత్వాలు తొక్కిపెట్టేందుకు ప్రయత్నించినా సోషల్ మీడియా ప్రభావంతో బయటకు వచ్చింది. అయినా ఆ ఘటన గురించి మాట్లాడేందుకు ప్రధాని మోడీ మాట్లాడకపోవడం బాధాకరం. ప్రధాని మోడీ మాట్లాడలేదు అని చెప్పేందుకు కూడా మెజారిటీ మీడియా సాహసం చేయలేదు. గత తొమ్మిదేండ్లకాలంలో చేయని నేరాలకు జైలు పాలైనా పత్రికా ప్రతినిధులు 22 మంది. ప్రభుత్వ తీరును, వైఫల్యాలనూ ప్రజలకు వివరించగలరన్న మేధావి వర్గాన్ని జైల్లో నిర్బంధించి కనీసం వాదించుకునే అవకాశం లేకుండా చేస్తున్న ఫాసిస్టు ధోరణి నేడున్నది.





ప్రతీ ఒక్కరూ దేశభక్తిని చాటాలి : బీజేపీ మండల అధ్యక్షుడు సద్ది సోమిరెడ్డి

నవతెలంగాణ-బచ్చన్నపేట

ఆజాదీకాఅమత్ మహెూత్సవంలో భాగంగా భారతదేశానికి 75 సంవత్సరాలు స్వాతంత్రం పూర్తయిన సందర్భంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు ఈరోజు బచ్చన్నపేట మండలం లోని పోచన్నపేట గ్రామంలో బిజెపి మండల అధ్యక్షుడు సోమిరెడ్డి ఆధ్వర్యంలో ప్రతిఒక్కరికి జాతీయ జెండాను అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి జూకంటి గణేష్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి గద్ద రాజు, నగేష్ గౌడ్, గడ్డం అచ్చయ్య, కనకరాజు శ్రీపతి ప్రభాకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.








ప్రతీ ఇంటిపై జాతీయ జెండాలను ఎగరవేయాలి

భానోత్ ప్రభాస్ నాయక్

నవతెలంగాణ-నరసింహులపేట


భారతదేశ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా (ఆగస్టు 15) ఇంటి ఇంటికి జాతీయ జెండాలను ఎగరవేయాలని భాజపా డోర్నకల్ నియోజకవర్గ నాయకులు భానోత్ ప్రభాస్ నాయక్ అన్నారు. సోమవారం దంతాలపల్లి మండల కేంద్రంలో భాజపా మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్, భాజపా నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో ఇంటి ఇంటికి దేశ భక్తిని చాటాలని కార్యకర్తలకు, భాజాపా శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ ప్రచారానికి 'హర్ ఘర్ తిరంగా' అని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా 20-25 కోట్ల జెండాలను ఎగరేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు.'హర్ ఘర్ తిరంగా"ప్రచారం లో పౌరులకు త్రివర్ణ పతాకంతో అనుబంధం మరింత బలపడుతుందని, దేశభక్తి భావనను మరింత పెంపొందుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు దేవిక నాయక్, డోర్నకల్ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ తాడ పూర్ణచందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి దుండి మురళి, భాజపా కార్యకర్తలు, శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.











ఆదర్శ పాఠశాల విద్యార్థినికి తృతీయ బహుమతి

నవతెలంగాణ-బచ్చన్నపేట

జాతీయ చేనేత వారోత్సవాల సందర్భంగా తెలంగాణ చేనేత మరియు జౌళి శాఖ వారు జనగామ నియోజక వర్గ స్థాయిలో నిర్వహించిన 'చేనేత వస్త్రాల ఉపయోగాలు-లాభాలు' అనే అంశంపై నిర్వహించిన వ్యాస రచన పోటీలలో తెలంగాణ ఆదర్శపాఠశాల-బచ్చన్నపేటలో 10 వతరగతి విద్యార్థిని గొల్లపల్లి సమీర ప్రతిభ చాటగా తృతీయ బహుమతిని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి అందజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ కె.కృష్ణవేణి ఉపాధ్యాయబృందంవిద్యార్థినిని అభినందించారు.





జర్నలిస్టులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరీ చేయండి

ఆర్డీవోకు వినతి పత్రం అందజేసిన జర్నలిస్టులు



నవతెలంగాణ-తొర్రూరు

అర్హులైన జర్నలిస్టులను గుర్తించి ఆందరికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరీ చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక జర్నలిస్టు మహమ్మద్ అమీర్ ఆధ్వర్యంలో సోమవారం ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూతొర్రూర్ పట్టణ కేంద్రంలో ఉంటు జర్నలిజంలో కొన్ని ఏండ్ల తరబడి జర్నలిస్టులుగా పనిచేస్తున్న వారికి వెంటనే డబుల్ బెడ్ రూములు మంజూరు చేయాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కేటాయింపు రెండు పడకల గదులను అందజేస్తున్న నేపథ్యంలో తొర్రూరు మున్సిపాలిటీలోనీ అన్నారం రోడ్ లో నిర్మిస్తున్న రెండు పడకల గదుల ఇండ్లను మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చొరవతో అందజేసే క్రమంలో భాగంగా అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు బదులగా కొంతమంది కనీసం 3సంవత్సరాల అనుభవం లేని వారికి కేటాయిస్తూ గోప్యంగా జాబితాను ఏర్పాటు చేయడం దురదష్టకరమని అన్నారు. అర్హులైన తోటి వర్కింగ్ జర్నలిస్టుల మనోభావాలు దెబ్బతినే విధంగా పక్షపాతం వహిస్తూ కొంతమంది జర్నలిస్టులు ప్రవర్తించటం బాధాకరమన్నారు. అధికారులు కూడా మభ్యపెడుతు పారదర్శకత వహించాల్సిన తహసిల్దార్, ఆర్డీవోలు డబల్ బెడ్ రూమ్ ఇండ్ల జాబితా పేర్లను చూపించకపోగా ఏలాంటి సమాచారం ఇవ్వకపోవడం వెనుక రహస్యం ఏంటంటూ ఆయన ప్రశ్నించారు. వ్యక్తిగతంగా దరఖాస్తులను స్వీకరించకుండా రహస్య ఒప్పందాలతో కొంతమంది ఇచ్చిన పేర్లనే పట్టాలు జారీచేసే విధంగా స్థానిక మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుని తప్పుదోవ పట్టిస్తున్నారు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పారదర్శకతతో ఆహార భద్రత కార్డులు ఉన్న నిజమైన అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు మౌఖిక విధానం ద్వారా గుర్తించి రెండు పడకల గదులను కేటాయించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు మండల వర్కింగ్ జర్నలిస్టులు మహమ్మద్ అమీర్, వెల్తూరి పూర్ణ రామచందర్, పెందోట కిషన్ రావు,గూడెల్లి యాకయ్య, పాండుల బిక్షపతి, కొమ్ము దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



భవిష్యత్‌కు మొక్కల పెంపకం కీలకం

మేరీ మతి మేరా దేశ్' ఆధ్వర్యంలో మొక్కల పెంపకం



నవతెలంగాణ-నరసింహులపేట

భవిష్యత్‌కు మొక్కల పెంపకం కిలకమని భాజపా డోర్నకల్ నియోజకవర్గ నాయకులు భానోత్ ప్రభాస్ నాయక్ అన్నారు. సోమవారం దంతాలపల్లి మండల కేంద్రంలో 'మేరీ మతి మేరా దేశ్' ఆధ్వర్యంలో భాజపా మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్, భాజపా నాయకులతో కలిసి ఆయన మొక్కలను నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 'మేరీ మతి మేరా దేశ్ ' ప్రచారాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇటీవల తన 'మన్ కీ బాత్' కార్యక్రమం ప్రసారం సందర్భంగా ప్రకటించారని తెలిపారు. ఆగస్టు 9న ప్రారంభమైన ఈ ప్రచారం 2023 ఆగస్టు 30న ముగుస్తుందని, ఇందులో గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో భాజ పా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు దేవిక నాయక్, డోర్నకల్ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ తాడ పూర్ణచందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి దుండి మురళి, భాజపా కార్యకర్తలు, శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.











భారత రాజ్యాంగ విలువలు - కమ్యూనిస్టుల పాత్ర

స్వాతంత్ర్యానంతరం మన దేశ పాలనకు దిక్సూచిగా రూపొందించబడిన భారత రాజ్యాంగం నేడు ప్రమాదంలో పడుతోంది. ఆనాడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అధ్యక్షతన ఏర్పడిన రాజ్యాంగ పరిషత్ అనేక దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి, అనేకచర్చలు, మేధోమధనం జరిపి రాజ్యాంగాన్ని రూపొందించింది.

ప్రస్తుత బీజేపీ పాలనలో మన రాజ్యాంగానికి తీవ్ర ప్రమాదమేర్పడింది. వాస్తవానికి రాజ్యాంగ రూపకల్పన సమయంలోనే వివిధ పార్టీలు అభిప్రాయాలు చెప్పే సందర్భంలో ఆనాటి జనసంఘ్, ఆర్ఎస్ఎస్‌లు 'కొత్తగా రాజ్యాంగ రచన అవసరం లేదనీ, మనుధర్మశాస్త్రాన్నే మన రాజ్యాంగంగా ప్రకటించాలని' చెప్పిన విషయాన్ని మనం ఇప్పుడు గుర్తుకు తెచ్చుకోవాలి. ఆనాటి నుండి కూడా ఆ పార్టీ రాజ్యాంగంలో ఉన్న మౌలికవిలువలను, దాని లౌకిక స్వభావాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ వస్తున్నది. బీజేపీ అధికారంలోకి వచ్చిన ఈ ఎనిమిదేండ్ల కాలంలో, ముఖ్యంగా రెండోసారి అధికారంలోకి వచ్చిన తరువాత రాజ్యాంగంపై దాడి తీవ్రమైంది. రాజ్యాంగానికి విరుద్ధంగా పార్లమెంట్‌లో నిర్ణయాలు జరుగుతున్నాయి. వాటిని సవాల్ చేస్తే కోర్టులు విచారించే పరిస్థితి లేదు. రాజ్యాంగ స్వతంత్ర సంస్థలైన రిజర్వ్‌బ్యాంక్, కాగ్, ఈడీ, సీబీఐ తదితర సంస్థలన్నీ రాజకీయ వత్తిడిలకులోనై పాలకులకు జీహుజూర్ అనే పరిస్థితిలు దాపురించాయి. మన రాజ్యాంగం బూర్జువా- భూస్వామ్య పాలనకు అనువైన రాజ్యాంగమే. అందులో సందేహంలేదు. రాజ్యాంగ లక్ష్యంగా ఉన్న సోషలిస్టు సమాజాన్ని ఆవిష్కరించాలంటే ఈ రాజ్యాంగం స్థానంలో మరింత పురోగామి భావాలతో నూతన రాజ్యాంగాన్ని అభివృద్ధి పర్చుకోవల్సి ఉంటుంది. కానీఇప్పుడున్న రాజ్యాంగమే ప్రమాదంలో పడుతున్న సందర్భం ఇది. ప్రస్తుతం అమలులో ఉన్న కనీస బూర్జువా ప్రజాస్వామ్య విలువలు కూడా నాశనమైతే మన ప్రజలు మరింత దుర్భర పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుంది. అందువల్ల ప్రస్తుత రాజ్యాంగాన్ని, దాని మౌలిక విలువలను కాపాడుకోవాల్సిన దేశభక్తియుత కర్తవ్యం మనందరిపైన ఉంది.



రాజ్యాంగ మౌలిక విలువలు

మన దేశ ఆధునికతకు పునాదిగా మన రాజ్యాంగం ఉంది. అనేక అభ్యుదయ, పురోగామి లక్ష్యాలు, విధులు, భాధ్యతలు అందులో చెప్పబడ్డాయి. మొత్తం రాజ్యాంగ ముఖ్యమైన సారాంశంగా నాలుగు అంశాలు మనం చెప్పవచ్చు. 1. లౌకిక ప్రజాసామ్యం 2. ఆర్థిక సార్వభౌమత్వం 3. సామాజిక న్యాయం 4. ఫెడరల్ వ్యవస్థ (రాష్ట్రాల హక్కులు). ఈ నాలుగింటిపైనా ప్రస్తుతం ప్రమాదకర దాడి సాగుతోంది.

లౌకిక ప్రజాస్వామ్యం : లౌకికత్వం అంటే అన్ని మతాలను సమానంగా చూడటం అని కాదు. మతాలను, మత సంప్రదాయాలను అనుసరించటానికి వ్యక్తులకు స్వేచ్ఛ యిస్తూనే రాజకీయాలు, ప్రభుత్వపాలన, విద్యాభోధన ఈ మూడు అంశాలను మతాలకతీతంగా నిర్వహించటం నిజమైన లౌకిక విధానం. ఎందుకంటే మన 140కోట్ల మంది ప్రజల్లో అనేక మతాలు ఉన్నాయి. ప్రజలందరికీ సంభందించిన ప్రభుత్వ పాలనగానీ, రాజకీయపార్టీ విధానాలుగానీ, విధ్యా విధానంగానీ ఒక మతానికి ప్రాధాన్యత ఇవ్వటం ప్రారంభిస్తే మిగతా ప్రజలు ఈ దేశాన్ని తమదిగా భావించలేరు. ఇప్పటికే ప్రజాస్వామ్యంలో కీలకమైన వాక్సభాపత్రికాస్వాతంత్ర్యాలు మృగ్యమవుతున్నాయి. పేస్‌బుక్, ట్విటర్‌లో పోస్టులు పెట్టినా రాజద్రోహంగా కేసులు వస్తున్నాయి. ప్రభుత్వాన్ని 'అసమర్థ ప్రభుత్వం' అని విమర్శించటం కూడా నేరమని నిర్ధారించిన మనకేంద్ర ప్రభుత్వం ఇంకారాజ్యాంగ విలువైన ప్రజాస్వామ్యా న్ని పాటిస్తున్నదని ఎవరైనా భావించగలరా? ఆ విధంగా దేశ ఐక్యత, సమైక్యతలకు ప్రమాదం పెరుగుతోందని, ప్రజాస్వామ్యం ఉరికంభానికిఎక్కించబడుతోందనిమనం గమనించాలి.

ఆర్థిక సార్వభౌమత్వం : మన దేశంలోని ప్రజల అవసరాలన్నింటిలో... ఆహారం, బట్టలు, మందులు, ఇతర అనేక పారిశ్రామిక ఉత్పత్తులు, వస్తు, సేవలలో ఏ విదేశస్తులపైనా ఆధారపడకుండా మనమే స్వయం సమృద్ధి సాధించటం ఆర్థిక సార్వభౌమత్వం. అలాగే ప్రతి వ్యక్తి, కుటుంబమూ ఆ విధంగా ఎదగటం సోషలిస్టు విధానం. ఈ లక్ష్యాలు సాధించటానికి సాతంత్ర్యానంతరం కొంతకృషి జరిగి ఫలితాలు సాధించాము. కానీ 1990 నుండి సరళీకరణ విధానాలతో ఈ క్రమానికి గండిపడింది. జాతిసంపదలన్నీ కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే విధానం పైచేయి సాధించింది. బీజేపీ పాలనలో ఇది మరింత పరాకాష్టకు చేరింది. ఇప్పుడు ముఖ్యమైన అన్ని ప్రభుత్వరంగ సంస్థలు, రైళ్లు, విమానాలు, గనులు, అడవులు, భూమి, స్టీల్‌ప్యాక్టరీలు, భీమా సంస్థలతో సహా కార్పొరేట్ల వశంఅవుతున్న తీరు మనంచూస్తున్నాం. అదికూడా తమకిష్టమైన పెట్టుబడుదారుల(క్రోనీలు-అదాని,అంబానీలు)కే మొత్తం జ్యేష్టవాటాను కట్టబెట్టే వికృత రూపం మన ముందున్నది. ఇక ఇప్పటి వరకూ కాస్తస్వతంత్రంగా బతుకీడుస్తున్న వ్యవసాయ˘ంగాన్ని కూడా కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు తీసుకువచ్చిన వ్యవసాయ చట్టాల గురించి ఇంకా మనం మర్చిపోలేదు కదా. ఆ కత్తి ఇంకా వేలాడుతూనే ఉంది.

సామాజిక న్యాయం : బీజేపీ పాలనలో తీవ్ర అన్యాయాలకు గురైన అంశాలలో 'సామాజిక న్యాయం' ఒకటి. ఈ కాలంలో మహిళలపై దాడులు, అత్యాచారాలు పెరిగాయి. దళితులు, మైనారిటీలపై దాడులు ప్రతిరోజూ జరుగుతూనే ఉన్నాయి. ఆహార అలవాట్లు, వస్త్రదారణ, యుక్తవయసులోని యువతీయువకుల హక్కులు నేరాలు గా మారిపోయాయి. భూమి, వేతనా లు, ఆత్మగౌరవంలాంటివి అంటరానిపదాలుగా మారిపోయాయి. ప్రైవే టుగుండాల దాడులు, ఖాప్ పంచా యతీలు, గ్రామీణ భూస్వామ్య రాజ్యా లు యధేచ్ఛగావర్ధిల్లుతున్నాయి. ఎ స్సీ, ఎస్టీచట్టాలు అమలు లేదు. ని ధులకేటాయింపునామమాత్ర మైంది.

ఫెడరల్ వ్యవస్థ : రాజ్యాంగం లోదేశ వైశాల్యమూ, వైవిధ్యతను దృష్టిలో ఉంచుకుని, పాలన అనేది కేం ద్రంతో పాటు రాష్ట్రాల ప్రాధాన్యతతో ఉండాలని చెప్పబడింది. ఇందుకోసం ఏఅంశాలు కేంద్రం అదీనం ఉండాలి, ఏ అంశాలు రాష్ట్రం ఆధీనంలో ఉండాలి, ఏఏ అంశాలు ఉభయులు సంప్రదించుకోవాల్సినవి అనేది స్పష్టంగా పేర్కొనబడింది. కానీ ఈ 76 సంవత్సరాల కాలంలో రాష్ట్రాల హక్కులు, అధికారాలన్నీ క్రమేణా కుదించబడుతుండగా, నేటి బీజేపీ పాలనలో రాష్ట్రాలను మున్సిపాలిటీల స్థాయికి దిగజార్చారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఏకపక్షంగా, పార్లమెంటులో చర్చే లేకుండా చట్టాలను మార్చేసింది.

సంపూర్ణ స్వాతంత్యం : మన దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని మొదట డిమాండ్ చేసింది కమ్యూనిస్టులే. స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించిన కాంగ్రెస్ పార్టీ చాలాకాలం వరకు భారతీయులకు ముఖ్యంగా పెట్టుబడిదారులకు కొన్నిహక్కులు, అవకాశాలు కల్పించాలని కోరారు తప్ప బ్రిటిష్ పాలనను వ్యతిరేకించలేదు. 1920లో ఏర్పడిన భారత కమ్యూనిస్టు పార్టీ 21లో జరిగిన గయ కాంగ్రెస్‌లో సంపూర్ణ స్వరాజ్యం కావాలనే తీర్మానం ప్రవేశపెట్టింది. కానీ కాంగ్రెస్ దానిని తిరస్కరించింది. ఆ తరువాత వరుసగా జరిగిన కాంగ్రెస్ మహాసభలలో కమ్యూనిస్టులు ఈ అంశంపై పోరాడుతూనే వచ్చారు. చివరకు 1937లో జరిగిన లాహోర్ కాంగ్రెస్ సభలో కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని డిమాండ్ చేస్తూ తీర్మానం చేయక తప్పలేదు.

లౌకిక ప్రజాస్వామ్యం : 1919లో జరిగిన జలియన్‌వాలాబాగ్ ఊచకోత తరువాత బ్రిటిష్ పాలకులు విభజించి పాలించాలనే కుతంత్రాన్ని పాటిస్తూ దేశంలో పెద్దయెత్తున మత కలహాలను రెచ్చగొట్టారు. ఆ తరువాత దేశం భారత్, పాకిస్థాన్‌లుగా విడిపోవటానికి కూడా బ్రిటిష్‌వారి ఈ కుట్రలే కారణం. సువిశాల భారతదేశంలో అనేక మతాలు కలిసి ఉండాల్సిన నేపథ్యంలో లౌకికవిధానమే ప్రభుత్వ విధానంగా ఉండాలని కమ్యూనిస్టులు ఆనాటి నుండీ పోరాడుతూ వచ్చా రు. ఆ విధంగా లౌకిక ప్రజాస్వామ్యం అనేది ఒకముఖ్యమైన విలువగా రాజ్యాంగంలో చేరింది.

ఆర్థిక సార్వభౌమత్వం: వెనకబడిన భారత ఆర్థిక వ్యవస్థను స్వయం సమృద్ధిగా అభివృద్ధి పర్చాలంటే పెట్టుబడిదారీ ఆధిపత్యం కాకుండా ప్రభుత్వ రంగం పాత్ర ప్రధానంగా ఉండాలనే వాదనను ఆనాడు కమ్యూనిస్టులు ముందుకు తెచ్చారు. వాస్తవానికి భారత పెట్టుబడిదారులు కూడా వారి ప్రయోజనాలకోసం ఈ విధానాన్నే సమర్థించారు. స్వాతంత్ర్యం వచ్చిన తొలిరోజుల్లో భారీపరిశ్రమలు నెలకొల్పటానికి, రైల్వేలు, విద్యుత్తు, స్టీల్ వగైరా రంగాలలో పెట్టుబడులు పెట్టేంత ఆర్థికశక్తి ఆనాటి పెట్టుబడిదారులకు లేకపోయింది.అందు వల్ల ప్రభుత్వరంగాన్ని అభివృద్ధిపర్చాలని వారూ కోరుకున్నారు. ఆ తరువాతకాలంలో తమ చేతుల్లో భారీగా పెట్టుబ డి పోగుబడ్డాక ఆ ప్రభుత్వరంగాన్నికాజేయటానికి తెగబడ్డారు.

సామాజిక న్యాయం : స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించింది పెట్టుబడిదారీ వర్గమే అయినా ఆ పోరాటంలో విశాల ప్రజానీకాన్ని సమీకరించే ఎజండాను ముందుకు తెచ్చింది కమ్యూనిస్టులే. దళితులు, గిరిజనులు, మహిళల సమస్యలపై పెద్దయెత్తున పోరాటాలు కమ్యూనిస్టుల నాయకత్వంలో నడిచాయి. తెలంగాణలో భూమి, వెట్టి చాకిరీ సమస్యలపై సాగిన సాయుధ రైతాంగ పోరాటం, కేరళలో జరిగిన పున్నప్ర వాయిలార్ పోరాటం, బెంగాల్‌లో జరిగిన తెభాగా పోరాటం, మహారాష్ట్రలో జరిగిన వర్లీ ఆదివాసీ పోరాటాలు స్వాతంత్ర పోరాటంలో మహెూజ్వల ఘట్టాలు. బొంబాయి కేంద్రంగా కార్మికోద్యమం పెద్దయెత్తున రంగంలోకి వచ్చింది. సామాన్య ప్రజలందరూ సామాజిక సమస్యలపై ఉవ్వెత్తున కదిలిన ఈ పోరాటాలన్నీ కమ్యూనిస్టుల నాయకత్వంలోనే జరిగాయి.

ఫెడరల్ వ్యవస్థ : స్వాతంత్ర్యం వచ్చేనాటికి ఇప్పటి రాష్ట్రాలు లేవు. ఆనాటికి బాంబే, మద్రాస్, కలకత్తా వగైరా కేంద్రాలుగా ప్రెసిడెన్సీలు ఉండేవి. అనేక భాషలు మాట్లాడే ప్రజలందరూ వాటిల్లో కలిసే ఉండేవారు. మన తెలంగాణ ఉన్న నిజాం సంస్థానంలో తెలంగాణతోపాటు కర్నాటక, మహారాష్ట్ర ప్రాంతాలు కూడా కలిసి ఉన్నాయి. స్వాతంత్ర్యం పోరాటంలోనే భాషాప్రయుక్త రాష్ట్రాల డిమాండ్‌ను కమ్యూనిస్టులు ముందుకు తెచ్చారు. విశాలాంధ్ర, ఐక్య కేరళ, సంయుక్త మహారాష్ట్ర, బీహార్ ఉద్యమాలలో కమ్యూనిస్టులు కీలక పాత్ర వహించారు. కాంగ్రెస్‌పార్టీ చాలాకాలం దాకా ఈ డిమాండ్‌ను అంగీకరించలేదు. తరువాత అంగీకరించినా తాను అధికారంలోకి వచ్చాక పాటించలేదు. కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే దేశంలో భాషాప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడ్డాయి. రాష్ట్రాల హక్కులు, అధికారాల గురించి రాజ్యాంగంలో ప్రత్యేకంగా ప్రస్తావన చేయబడింది. మన దేశ వైవిధ్యం రీత్యా అన్ని రాష్ట్రాలకు ఒకే అభివృద్ధి నమూనాలు సాధ్యపడవు. ఆయా రాష్ట్రాల ప్రత్యేకతలను బట్టి ప్రాధాన్యతలను నిర్ణయించుకోవాలి. అందువల్ల అత్యధిక అంశాలను రాష్ట్రాల పరిధిలోకి చేరుస్తూ రాజ్యాంగం రూపొందింది. కానీ కాలక్రమంలో రాష్ట్రాలను బలహీన పరుస్తూ కేంద్రంలో అధికారాలను కేంద్రీకరింపజేసే దోరణి బలపడింది. బీజేపీ పాలనలో ఈ దోరణి విపరీత స్థాయికి చేరింది.

రాజ్యాంగ మౌలిక స్వభావాన్నే తిరగదోడుతున్న బీజేపీ ప్రయత్నాలను అడ్డుకోవటం, లౌకిక ప్రజాస్వామ్యం, ఆర్థిక సార్వభౌమత్వం, సామాజిక న్యాయం, రాష్ట్రాల హక్కులు లాంటి ముఖ్యమైన రాజ్యాంగ విలువలను కాపాడుకోవటం నేటి మన కర్తవ్యం.

యోచన

నిశ్శబ్దంతోపడే మంచుబిందువులు .. సుగంధపరి మళాలను వెదజల్లే పుష్పాలు.. వికసించడానికి దోహదపడినట్లే భారతీయ సం స్కృతి, ప్రపంచదేశాలను ప్రభావితం చేస్తూ వచ్చింది. ఈ భూమండలంలో పుణ్యభూమి అని ప్రశంసించబడే ప్రదేశం ఏదైనా ఉందంటే అది కేవలం భారతదేశం మాత్రమే.అలాంటి భారతావనికి స్వాతంత్ర్యం సిద్ధించి 76 వసంతాలు నిండిపోయాయి. స్వతంత్రభారతం ఈ 76 సంవత్సరాలలో ఎన్నోరంగాలలో ఎంతో ప్రగతిని సాధించింది. ఇది నిర్వివాదాంశం. బాహ్యస్వాతంత్ర్యం మిరుమిట్లుగొలుపుతున్నా వేర్పాటువాదాలు, పరమత ద్వేషాలు, పరస్పర కలహాలతో సతమతమవుతూనే ఉంది నేటి భారతం.స్త్రీలపై దాడులు హత్యలు,ఆత్మహత్యలు పెరిగిపోయాయి.స్వాతంత్ర్య సమరం చేసి బాహ్యశత్రువులైన ఆంగ్లేయుల్ని తరిమికొట్టాం కానీ, అరిషడ్వర్గాలను జయించలేదు. ఈ అంతరింగిక శత్రువుల్ని ఎదుర్కొని 'ఆత్మ స్వాతంత్ర్యం 'సాధించడంలో ఘోరంగా విఫలమైనందువల్లనే, దేశప్రజలను ధర్మ మార్గంలో పాలించి, శాంతిసౌఖ్యాలను అందించవలసిన దేశరక్షకులు దేశభక్షకులుగా తయారవుతున్నారు. ఈ సకల అశుభ లక్షణాలు స్వతంత్రదేశంకు నిర్వచనాలా? మన ముఖం మనకు కనబడనట్లే మన ప్రవర్తనలో ముడతలూ మనకు కనిపించవు.ముఖానికి మెరుగులు దిద్దుకోవాలంటే అద్దంఎలాగో మనలోమంచి మార్పు రావాలంటే ఆత్మవిమర్శ అలాగే. ప్రస్తుత పాలకుల నిర్లక్ష్య ధోరణి వల్ల ప్రజాస్వామ్యం అడుగంటుతోంది, వారిని మరుగుజ్జు వక్షాల్లా మార్చేస్తోంది. ఈవిధంగా నేటి పాలకుల ప్రవర్తనవల్ల ఒక విధమైన నిరాశావాదంతోదేశం నిండిపోయింది. "భ్రష్టులతో" నిండిన ఈ దేశాన్ని తీర్చిదిద్దలేం" అనే నిరాశావాదం భారతీయులలో చోటుచేసుకుంది. నేను ఒంటరిగానైనా సరే దేశాన్ని కాపాడగలను, నా స్పర్శతో ఎడారులు నందనోద్యానవనాలవుతాయి, భీకరమైనపిడుగుధ్వని శ్రావ్యగాన మౌతుందనీ, మహామృత్యువు మధురముక్తిగా మారుతుందన్న ఆశావాదంతో ప్రతిపౌరుడూ ముందుకుసాగాలి. నాదేశం అమరధామమని చాటాలి. ఇదేవిధంగా పాలకులు త్యాగంలోనే శాశ్వతానందముందని,సర్వజనుల హితంలోనే నిజమైన సౌఖ్యముందని గుర్తెరగాలి.అప్పుడే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం.

– వేమూరి శ్రీనివాస్

యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

వేలేరు ఎస్ఐ హరిత

నవతెలంగాణ-వేలేరు



ప్రజలందరూ ముఖ్యంగా యువత గంజాయి, గుట్కా లాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి. వాహనదా రులు రోడ్డు భద్రతా నియమాలు ప్రతిఒక్కరు పాటించా లి. లైసెన్స్, ఫిట్నెస్, హైసెక్యూరిటీ నంబర్ ప్లేటు తో పాటు సరైన ధృవపత్రాలు ప్రతిఒక్కరు కలిగి ఉండాలి. ప్రజలూ చట్టివ్యతిరేక పనులకు పాల్పడితే కటిన చర్యలు ఉంటాయని వేలేరు ఎస్సై హరిత నవతెలంగాణతో మాట్లాడుతూ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఎదగాలన్నారు. మంచి సమాజ నిర్మాణానికి ప్రజలందరు తమవంతు కషిచేయాలన్నారు. చట్టాలపై అవగాహన కలిగి ఉండి బాధ్యతగా మెలగాలని సూచించారు. చట్టివ్యతిరేక పనులకు ఎవరైనా పాల్పడితే కటిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలన్నారు. అక్రమ వ్యాపారాలకు పాల్పడకూడదన్నారు. ప్రజల రక్షణ కోరకు పోలీసు అందుబాటులో ఉంటుందని తెలిపారు. సైబర్ నేరాలపట్ల అప్రమంతంగా ఉండాలన్నారు.

సైబర్ మోసాలకు గురిఅయినవారు 1930 నంబర్ కు వెంటనే డయల్ చేసి 24 గంటలలోపు పోలీసును సంప్రదించాలన్నారు. అపరిచిత వ్యక్తులపట్ల పట్ల అప్రమతంగా ఉండాలన్నారు. మహిళల , బాలికల భద్రత పట్ల పోలీసు వారు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు .

కాంగ్రెస్ నాయకుల అరెస్ట్ అప్రజాస్వామికం

నవతెలంగాణ-వేలేరు

వేలేరు మండల కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి సంపత్,పార్టీ మండల యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు వేలేరు ఉపసర్పంచ్ సద్దాంహుస్సేన్ అన్నారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ కార్యాలయం ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో వేలేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులను సోమవారం వేలేరు పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా కత్తి సంపత్, సద్దాంహుస్సేన్ మాట్లాడుతూ ముందస్తు అరెస్ట్ బిఆర్ఎస్ ప్రభుత్వ నియంత పాలనకు నిదర్శనమన్నారు. వారి పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. అరెస్టు అయినవారిలో వేలేరు వార్డుమెంబర్, అత్తెన రాజేం దర్,సీనియర్ నాయకులు లక్ష్మణ్‌నాయక్ బత్తుల రాజయ్య, సూ తపు కొంరయ్య, పాష తదితరులు ఉన్నారు.



సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మంచి ఆహారపు అలవాట్లు, క్రమం తప్పని

వ్యాయామం ఆరోగ్యవంతమైన జీవన విధానానికి పునాది

మేడిహీల్ హాస్పిటల్ డాక్టర్ ఎండి హనీఫ్ హుసేన్ ఎండి

జనరల్ మెడిసన్, జనరల్ ఫిజిషియన్ డయాబెటాలజిస్ట్

నవతెలంగాణ-వేలేరు

ఎస్ఎస్ఎస్ కాంప్లెక్స్ ఖాజిపేట్ సర్కిల్. రైతుబజార్ రోడ్, కడియం శ్రీహరి ఇంటిప్రక్కన సుబేదారి లలో మేడిహీల్ హాస్పిటల్ ను నిర్వహిస్తున్న ప్రముఖ వైద్యనిపుణులు డాక్టర్ ఎండి హనీఫ్ హుసేన్, ఎండి జనరల్ మెడిసన్, జనరల్ ఫిజిషియన్, డయాబెటాలజిస్ట్ తో సీజనల్ వ్యాధుల పట్ల ప్రత్యేక ఇంటర్వ్యూ !

నవతెలంగాణ : డాక్టరు గారు నమస్తే, మీ క్వాలిఫికేషన్?

డాక్టర్ : నమస్కారం. నాక్వాలిఫికేషన్ ఎండిజనరల్మెడిసన్, డయాబెటాలజిస్ట్.

నవ తెలంగాణ : అనారోగ్య సమస్యలు ఉన్నవారికి మీరిచ్చే సూచన ? ఎండి జనరల్ మెడిసన్, జనరల్ ఫిజిషియన్, డయాబెటాలజిస్ట్ అంటే మీరు అందించే చికిత్స ఏమిటి ?

డాక్టర్ : అనారోగ్య సమస్యలు ఉన్నవారు తప్పనిసరిగా ఎండి జనరల్ మెడిసన్, జనరల్ ఫిజిషియన్ వైద్యున్ని సంప్రదించాలి. అప్పుడు రోగి లక్షణాలు , వారికి కలుగుతున్న అనారోగ్య సమస్యలు వారి మాటల ద్వారా తెలుసుకొని, సరిఅయిన రీతిలో పేషంట్ అనారోగ్య సమస్యను డయాగ్నోసిస్ (గుర్తించి) చేసి తాము ఇచ్చే చికిత్స ద్వారా తగ్గే అవకాశం ఉంటే తగ్గించడం, లేదంటే పేషంట్ ని సంబంధిత ప్రత్యేక వైద్యుని వద్దకు చికిత్సకోసం వెళ్లమని సూచించడం ఎండి జనరల్ మెడిసన్ చేసిన వైద్యుని పని. అందుకే రోగికి సరిఅయిన చికిత్స అందాలంటే మొదటగా ఫిజిషియన్ని సంప్రదించాలి. ఇంకోవిధంగా చెప్పాలంటే శస్త్ర చికిత్స చేయని వైద్యున్ని ఫిజిషియన్ అంటారు. అందుకే తప్పకుండా అనారోగ్య సమస్యలు ఉన్నవారు ఎండిజనరల్ మెడిసన్ చేసిన వైద్యున్ని సంప్రదిస్తే సమస్యకు తగినటువంటి చికిత్స అందుతుంది. డయాబెటాలజిస్ట్ అంటే డయాబెటిస్ వ్యాధికి చికిత్స అందించడం .

నవ తెలంగాణ వేలేరు : సీజనల్ వ్యాధులు అంటే ఏమిటి ?

డాక్టర్ : ఇప్పుడు వర్షాలు పడటం మొదలైంది. కాబట్టి ప్రతి ఒక్కరు దోమల గురించి చాలా జాగ్రత్తగా ఉండాలి. పరిసరాలలో నీరు నిలువ లేకుండా చూసుకోవాలి. కొబ్బరిచిప్పలు తదితర వాటిల్లో నీరు నిలువ ఉండటం మూలాన దోమలు తయారై డెంగ్యూ, మలేరియా వంటి విషజ్వరాల బారిన పడే ప్రమాదం ఉంటుంది. వర్షాలవల్ల నీరు కలుషితమయ్యే అవకాశం ఉంటుంది. కలుషిత ఆహారం, నీరు తీసుకోవడం మూలాన అతిసార వ్యాధికి గురయ్యే అవకాశం ఉంటుంది. అందుకే పరిసరాలలో నీరు నిలువ ఉండకుండా జాగ్రత్త వహించాలి.

నవ తెలంగాణ : డెంగ్యూ జ్వరం గురించి వివరిస్తారా?



డాక్టర్ : డెంగ్యూ జ్వరం ఎడిసిజిప్టి అనే దోమకాటువల్ల సంక్రమించే వ్యాధి, డెంగ్యూ జ్వరంలక్షణాలు అధిక జ్వరం, దద్దుర్లు, తలనొప్పి, కండరాలు,కీళ్ల నొప్పులు. కొన్ని తీవ్రమైన కేసులు రక్తస్రావం, షాక్కు దారితీస్తాయి, ఇది ప్రాణాంతకమవుతుంది. సాధారణంగా సంక్రమణ తర్వాత నాలుగు , ఆరు రోజుల నుండి ప్రారంభమవుతాయి.10 రోజుల వరకు ఉంటాయి. ఆకస్మిక అధిక జ్వరం (105 డిగ్రీలు), కాలేయంపెద్దదిగా మారడం ,రక్త ప్రసరణ వ్యవస్థ వైఫల్యం వంటి అరుదైన సమస్యలు ఇందులో ఉన్నాయి. లక్షణాలు భారీ రక్తస్రావం, షాక్ మరణంగా మారవచ్చు. దీన్నే డెంగ్యూ షాక్ సిండ్రోమ్ అంటారు. మీ రక్తనాళాలు దెబ్బతిన్నప్పుడు, లీకేజీ అయినప్పుడు తీవ్రమైన డెంగ్యూ వస్తుంది. మీ రక్తప్రవాహంలో గడ్డకట్టే కణాల సంఖ్య (ప్లేట్లెట్స్) తగ్గుతుంది . ఇది స్ట్రోక్, అంతర్గత రక్తస్రావం, అవయవ వైఫల్యం, మరణానికి కూడా దారితీస్తుంది. ఎవరికైనా డెంగ్యూ జ్వరం లక్షణాలు కనిపించినపుడు వెంటనే వైద్యుడిని సంప్రదించండి.

నవతెలంగాణ : మలేరియా జ్వరం గురించి వివరిస్తారో?

డాక్టర్ : అన్ని దోమలు మలేరియాను వ్యాప్తి చేయవు. మలేరియా అనేది ప్లాస్మోడియం అనే పరాన్నజీవి వల్ల కలిగే ప్రాణాంతకమైన దోమల ద్వారా సంక్రమించే అంటువ్యాధి, కేవలం అనోఫిలస్ అనే ఆడజాతి దోమల వల్ల మాత్రమే మనుషులకు మలేరియా సోకుతుంది. గర్భంలో ఉన్న శిశువుకు తల్లి నుంచి వ్యాధి రావచ్చు. వ్యాధిగ్రస్తుని రక్తం ఎక్కించడం వలన, వ్యాధిగ్రస్తుడు వాడిన సిరంజిని వాడడంతో కూడా మలేరియా బారిన పడవచ్చు.

నవతెలంగాణ : మలేరియా జ్వరం లక్షణాలు, నివారణ ?

డాక్టర్: మలేరియా సాధారణ లక్షణాలు జ్వరం, చలి, తలనొప్పి, వికారం, వాంతులు, అలసట, పొత్తికడుపు నొప్పి, వేగంగా శ్వాస తీసుకోవడం, దగ్గు మొదలైనవి. ప్రస్తుతం మలేరియాకు సమర్థవంతమైన చికిత్స అందుబాటులో ఉంది. అయితే సమయానికి చికిత్స పొందకుంటే మలేరియా ప్రాణాంతకంగా పరిణమిస్తుంది.

నవ తెలంగాణ : అతిసార వ్యాధి కలగడానికి గల కారణాలు ? లక్షణాలు ?



డాక్టర్ : వర్షాకాలంలో త్రాగునీరు కలుషితమయ్యే అవకాశం ఎక్కువ, కలుషిత ఆహారం, నీరు తీసుకోవడం మూలాన అతిసార వ్యాధికి గురవుతారు. వ్యాధి లక్షణాలు వాంతులు, విరేచనాలు, తక్కువ ఉష్ణోగ్రతతో జ్వరం, డీసెంట్రి ఐతే రక్త విరేచనాలు, వికారంగా ఉండడం, అన్నహితం లేకపోవడం, మామూలుగా ఈ జబ్బు 2–3 రోజులలో తగ్గిపోతుంది. పిల్లల్లో అతిసారం సాధారణంగా ఐదు నుంచి ఏడు రోజుల లోపల తగ్గిపోతుంది లేదంటే రెండు వారాల వరకు ఉంటుంది. అతిసార వ్యాధిని ఆంగ్లభాషలో డయేరియా అంటారు. అతిసార వ్యాధి మామూలుగా వైరస్ వల్ల వస్తుంది. రెండు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు కలిగిన పిల్లలకు రోటా వైరస్ వల్ల వస్తుంది. ఇదే అతిసార వ్యాధితో పాటు నెత్తురు పడితే 'డీసెంట్రీ' అంటారు. పిల్లల్లో మత్యువుకు ఇది అతి ముఖ్యమైన కారణం.

డీసెంట్రి వివిధ రకాలైన బ్యాక్టీరియా, ప్రోటోజోవాల ద్వారా వల్ల వస్తుంది. కలరా కూడా ఒక రకమైన అతిసార వ్యాధి.రోగి బ్రతికితే డయేరియా చస్తే కలరా అంటారని సామెత . వరల్డ్ హెల్త్ ఆర్గనైసేషన్ ప్రకారం ఒక మనిషి రోజులో మూడు లేక అంతకంటే ఎక్కువ సార్లు వదులుగా వీరేచనాలు చేసుకుంటే దానిని అతిసారం అంటారు.

ఐదు సంవత్సరాల లోపు పిల్లలలో మరణానికి అతిసార వ్యాధి రెండవ ప్రధాన కారణం. అతిసార వ్యాధి సురక్షిత నీరు తాగుతూ, పరిశుభ్రత పాటించడము వలన నివారించవచ్చు.

నవ తెలంగాణ : డయాబెటిస్, అధిక రక్తపోటు చాలా మందిలో సాధారణంగా కనిపిస్తున్న అనారోగ్య సమస్య వీరికి మీరిచ్చే సూచన ?

డాక్టర్ : మంచి ఆహారపు అలవాట్లు, క్రమం తప్పని వ్యాయామం ఆరోగ్యవంతమైన జీవన విధానానికి పునాది. డయాబెటిస్, అధిక రక్తపోటు ఉన్నవ్యక్తులు మితమైన ఆహారం ఎక్కువసార్లు తీసుకోవడంతో పాటు వైద్యుని సంప్రదిస్తూ అతని సలహామేరకు క్రమం తప్పని కనీసం 30 నుండి 45 నిమిషాల వేగవంతమైన నడక లేక వ్యాయామం చేయడంవల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టులు అప్రజాస్వామ్యం

నవతెలంగాణ-వర్ధన్నపేట



వరంగల్ మున్సిపల్ నగర్ లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరదలతో ముంపునకు గురైన ప్రజలను తక్షణమే ఆదుకోవాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్పొరేషన్ ముట్టడి కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ పిలుపునివ్వడంతో ముట్టడి కార్యక్రమాన్ని నిర్వీర్యం చేయడానికి గ్రామీణ ప్రాంతాలలో సోమవారం తెల్లవారుజామున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వర్ధన్నపేట పట్టణ అధ్యక్షులు చిదురాల కుమారస్వామి పట్టణ ఉపాధ్యక్షులు నాను నాయక్ పట్టణ ప్రధాన కార్యదర్శి కొండేటి బాలకృష్ణను ముందస్తు అరెస్టు చేయడం జరిగింది. ఎక్కడికక్కడ అరెస్టు చేయడం పై కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కి శ్రీకాంత్ లు ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ అధిక వర్షాలకు వరదలతో వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని నష్ట పోయిన ప్రజలకు వెంటనే నష్టపరిహారం చెల్లించకపోగా నష్టపరిహారం కింద విడుదల చేసిన రూ. 300 కోట్ల రూపాయ లను ఎవరికీ ఇచ్చారు. నష్టపరిహారం ఎంతమందుకి ఇచ్చారు ? చెప్పక పోవడంతో వరదలలో నష్టపోయినా ప్రజలకు వెంటనే సహాయం అందించాలని వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ ముట్టడి పిలుపు ఇస్తే ఈ నిరంకుశ ప్రభుత్వం సహాయం అందించకపోగా ప్రజల పక్షాన నిలబడిన కాంగ్రెస్ నాయకులను కార్యకర్తలను గహనిర్బంధాలు ఆరెస్టు లతో ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు.

ఎన్ని చేసిన ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వ మెడలు వంచుతామణి వారు అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం నియంత పాలనకు చిమర గీతం పాడే రోజులు దగ్గర పడ్డాయని అన్నారు ప్రజాస్వామ్యం కాపాడడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

దామెర : గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు నిరసన ధర్నా చేపట్టాలని కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి పిలుపుమేరకు పరకాల నియోజకవర్గం లోని దామెర కాంగ్రెస్ నాయకులను ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ప్రజల ఆస్తులకు నష్టం జరిగినటి ఎలాంటి నష్ట పరిహారము ఇవ్వక రైతులను పట్టించుకోలేదని 9 ఏళ్లలో ఇచ్చిన హామీలు నెరవేర్చక ప్రజల హక్కులను కాలరాస్తూ నియంతల ప్రవర్తిస్తూ ప్రతిపక్షాల పై దాడులు చేస్తూ అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషనులకు తరలిస్తూ కెసిఆర్ అక్రమ ప్రజాస్వామ్య పద్ధతులతో పాలన సాగిస్తున్నారని అన్నారు.

రాబోయే ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెప్తారని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో దామెర మండల సీనియర్ నాయకులు సదిరం పోశయ్య, మండల ప్రధాన కార్యదర్శి దురిశెట్టి బిక్షపతి, పెంట కొమురయ్య, లింగయ్య, కొమురయ్య, కట్టయ్య రవి తదితర నాయకులు పాల్గొన్నారు.

54 ఎకరాలలో ఉద్యానవన పరిశోధన కేంద్రం

రూ.61.81 కోట్లతో బ్రిడ్జిలు, చెక్ డ్యాంలు, సీసీ, బీటీ రోడ్లు

విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

నవతెలంగాణ-నర్సంపేట

నల్లబెల్లి మండలం కన్నారావుపేట రెవిన్యూ గ్రామ పరిధిలో 54 ఎకరాలలో ఉద్యానవన పరిశోధన కేంద్రం ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల అనుమతులు జారీ చేసిందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తెలిపారు. సోమవారం క్యాంప్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాటాడుతూ తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన ఉద్యానవన పరిశోధన కేంద్రం నర్సంపేట నియోజకవర్గానికి దక్కడం అరుదైన అవకాశమన్నారు. తొలత అశోక్ నగర్లో మిర్చి పరిశోధన కేంద్రం ఏర్పాటుకు సన్నాహం చేయగా అటవీ శాఖ భూవివాదం కారణంగా నిలిచిపోయిందన్నారు. దీనిపై సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి నల్లబెల్లి మండలం కన్నారావుపేటలో ఏర్పాటు చేయాలని కోరగా సానుకూలంగా స్పందిస్తూ కేవలం మిర్చి పరిశోధన కేంద్రమే కాదు ఏకంగా ఉద్యానవన పరిశోధన కేంద్రంగా ఏర్పాటు చేయడానికి అంగీకరించారని తెలిపారు.ఈ ప్రాంతంలో అత్యధికంగా రైతులు సాగు చేస్తున్న మిర్చి పంటతో పాటు పండ్లు, కూరగాయలు, పూలు వంటి అనేక రకాల పంటలపై పరిశోధన కేంద్రం ఏర్పాటు కానుందన్నారు.ఈ అరుదైన అవకాశం ఇచ్చినందుకు సీఎం కేసీఆర్కు జీవితాంతం రుణపడి ఉంటానని నియోజకవర్గ ప్రజల తరుపున కృతజ్ఞతలు చెప్పారు.నాడు తాను ఓడిపోయి ఇంట్లో కూర్చోలేదని అనునిత్యం నియోజకవర్గ అభివృద్ధికై ప్రత్యేక ప్రణాళికలు ఏర్పాటు చేసుకొని పక్క విజన్తో ఇప్పటిదాకా ముందుకు సాగానన్నారు. ఆ కృషి ఫలితమే నేడు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యానవన పరిశోధన కేంద్రం ఏర్పాటు చేస్తుందని తెలిపారు.కన్నారావుపేటలోని సర్వే నెంబర్ 58లోని సీలింగ్ భూముల వివాదాన్ని పూర్తిగా పరిష్కరించామని ఎంజాయ్మెంట్ సర్వే చేయించి దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న రైతులకు పట్టాలు ఇప్పించామన్నా రు. ఎర్ర మట్టితో కూడిన సారవంతమైన నేలకు పరిశోధన కేంద్రానికి అనుకూలంగా ఉందని కూడా సాయిల్టెస్ట్లో తేలిపోయిందన్నారు. భవిష్యత్లో ఇక్కడే అనుసంధానంగా హార్టికల్చర్ రీసర్చ్ కళాశాలలు కూడా రావడానికి అవకాశం ఉందన్నారు.

ఉద్యానవన పరిశోధన కేంద్రంతో మారుమూల గ్రామమైనా ఈ ప్రాంతం స్వరూపమే మారిపోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రైతుల సహకారం ఎంతో గొప్పదన్నారు.



రూ.61.81కోట్లతో బ్రిడ్జిలు, బీటీ, సీసీ రోడ్లు మంజూరు

నియోజకవర్గంలో రూ.61.81 కోట్లతో బ్రిడ్జిలు, బీటీ, సీసీ రోడ్ల నిర్మాణాలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తెలిపారు. చెన్నారావుపేట, ఖానాపురం మండలాల రైతులు ఎన్నో యేండ్లుగా ఎదురు చూస్తున్న పాకాల కింద ఉన్న మున్నేరు వాగుపై బ్రిడ్జి, చెక్డ్యామ్లను నిర్మాణం చేపట్టబోతున్నామన్నారు. ధర్మారావుపేట ప్రాంత ఆయకట్టుకు వెళ్లడానికి వీలుగా మరో బ్రిడ్జి మంజూరు చేయించామని చెప్పారు. ఈ రెండింటితో రెండు మండలాలు అనుసంధానం అవుతూ రవాణ సౌకర్యం మెరుగుపడనుందన్నారు. దాదాపు 15వేల మంది రైతులకు ప్రత్యక్షంగా ఉపయోపడుతుందన్నారు. రూ.39 కోట్లతో బీటీ, సీసీ రోడ్లను పలు గ్రామాల్లో నిర్మాణం చేస్తామన్నారు. ఇదే కాకుండా దుగ్గొండి మండలానికి బీటీ రోడ్లు మంజూరు అయ్యాయని తెలిపారు.

రాజకీయ కుట్రలతో నిలిచిపోయిన మాధన్నపేట మినీ ట్యాంక్ సంకల్పం త్వరలోనే నెరవేరబోతుందన్నారు. నాగుర్లపల్లి నుంచి మాధన్నపేట పెద్ద చెరువుపై నుంచి కమలాపురం దగ్గర హైవే వరకు రూ.2 కోట్లతో రోడ్డు మంజూరు చేయించామన్నారు. అశోక్నగర్, మాధన్నపేట, ముగ్గుంపురం లోలెవల్ కాజ్వేల వద్ద, ఎన్టీఆర్ నగర్లో వట్టె వాగుపై బ్రిడ్జిల ప్రతిపాదన ప్రభుత్వానికి నివేదించామన్నారు. త్వరలోనే వీటిని కూడా సాధిస్తామన్నారు. ఈ సమావేశంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్, బీఆర్ఎస్ నాయకులు బుర్రి తిరుపతి, బాల్నే వెంకన్న, కాట భద్రయ్య, జక్క అశోక్, కోమండ్ల గోపాల్ రెడ్డి, తూటి శ్రీనివాస్, నామాల సత్యనారాయణ, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు ఎండీ.పాషా తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలి

పాఠశాలకు చెడ్డ పేరు తేవద్దు -సంఘటనపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలి : ఎంపీపీ




నవతెలంగాణ-శాయంపేట

మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులపై ఉపాధ్యాయ బందం ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టి నిఘ ఉంచాలని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి ప్రిన్సిపాల్ రాజకుమార్కు సూచించారు. 'ఎం జె బిపి విద్యార్థిని కొట్టి గాయపరిచిన తోటి విద్యార్థి, పేరెంట్స్ విజిటింగ్‌లో ఆలస్యంగా వెలుగు చూసిన వైనం, ప్రిన్సిపాల్ పై తల్లి దండ్రుల ఆగ్రహం, విద్యార్థిని కొట్టి చంపిన పట్టించుకోరా అని ఆగ్రహం, గురుకుల పాఠశాల ముందు విద్యార్థి తల్లిదండ్రులధర్నా, గాయపరిచిన విద్యార్థి టి సి ఇచ్చి పంపిస్తామని ప్రిన్సిపాల్ హామీ' అనే కథనం 'నవతెలంగాణ'లో ప్రచురితమైన విషయం విధితమే. ఈ కథనంపై స్పందించిన ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పాఠశాలకు వెళ్లి పూర్తిస్థాయిలో సమాచారం సేకరించాలని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డిని ఆదేశించారు. దీంతో సోమవారం ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి పాఠశాలకు చేరుకొని ప్రిన్సిపాల్ రాజ్ కుమార్‌తో మాట్లాడి జరిగిన సంఘటనపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. మంగళవారం రాత్రి సంఘటన జరిగితే ఎందుకు పట్టించుకోలేదని ప్రిన్సిపాల్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. సంఘటనకు సంబంధించి పూర్తిస్థాయి విచారణ చేపట్టి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, గురుకుల పాఠశాల యందు ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాలపై తాను కూడా విచారణ చేపట్టగా కొన్ని అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని తెలిపారు. ఉపాధ్యాయులందరూ క్రమశిక్షణతో మెలిగి విద్యార్థులకు సత్ప్రవర్తన నేర్పాలని, గతంలో నుండి పాఠశాలకు మంచి పేరు ఉందని, ఆ పేరును చెడగొట్టవద్దని ఉపాధ్యాయులకు సూచించారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి, నాయకులు ఇమ్మడిశెట్టి రవీందర్, పసుల ప్రవీణ్ పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్ పై చర్య తీసుకోవాలి

ఎం జె బిపి గురుకుల పాఠశాలలో జరిగిన సంఘటనపై సోమవారం స్వేరో నాయకులు మారపల్లి మనోజ్, డివైఎఫ్ఐ నాయకులు మంద సురేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు పెంబర్తి భరత్‌చంద్ర సందర్శించి ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్‌తో మాట్లాడారు. ఈ సంఘటనపై ఇప్పటివరకు ఆర్‌సిఓకు, ప్రిన్సిపల్ సెక్రెటరీకి రిపోర్టు పంపలేదని దీనిపైఅడగగా అప్పటికప్పుడే రిపోర్టుతయారు చేసి మాకు చూపించారని మండిపడ్డారు.



















జాతిపిత మహాత్మా గాంధీ చిత్ర ప్రదర్శన

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి



భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల ముగింపు ఉత్సవాలలో భాగంగా ఈ నెల 14 వ తేదీ నుండి 24 వ తేదీ వరకు జిల్లా కేంద్రంలోని ఊర్వశి, ఆనంద్ సినిమా దియేటర్ లలో జాతిపిత మహాత్మాగాంధీ చలనచిత్రాన్ని ఉచితంగా ప్రదర్శిస్తున్నట్టు జయశంకర్-భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. 2022 లో వజ్రోత్సవాల ప్రారంభ సమయంలో కూడా విద్యార్థుల్లో జాతీయ స్ఫూర్తిని పెంపొందించేలా గాంధీ చిత్రాన్ని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆదేశాల మేరకు ఉచితంగా ప్రదర్శించినట్టు తెలిపారు. జిల్లా లోని విద్యార్థులందరూ వీక్షించారని, ముగింపు ఉత్సవాల సందర్భంగా కూడా దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన జాతిపిత మహాత్మాగాంధీ జీవిత చరిత్రను తెలియజేసే గాంధీ చిత్రాన్ని కేవలం విద్యార్థులకు మాత్రమే కాకుండా వారి తల్లిదండ్రులు, సాధారణ ప్రజలు కూడా వీక్షించే విధంగా ప్రభుత్వం ఏర్పాట్లు చేసినట్టు చెప్పారు. సోమవారం ఉదయం 8 నుండి 11.30 గంటల వరకు చిత్ర ప్రదర్శన నిర్వహించామన్నారు. నేడు(15 వ తేదీన) ఇండిపెండెన్స్ డే సందర్భంగా, 20వ తేదీన ఆదివారం కారణంగా చిత్ర ప్రదర్శన ఉండదని చెప్పారు. 16 వ తేదీ నుండి 24 వ తేదీ వరకు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటలకు వరకు చిత్ర ప్రదర్శన ఉంటుందని తెలిపారు జిల్లాలోని ప్రజలు ఈ చిత్రాన్ని తిలకించి జాతీయతా భావాన్ని చాటాలని సూచించారు.

సినిమా థియేటర్లలో..

మహాత్మా గాంధీ చిత్ర ప్రదర్శన

నవతెలంగాణ - ములుగు



భారత స్వాతంత్ర వజ్రోత్సవాల ముగింపు ఉత్సవాలలో భాగంగా సోమవారం నుండి 24వ తేదీ వరకు సినిమా దియేటర్‌లలో జాతిపిత మహాత్మాగాంధీ చలనచిత్రాన్ని ఉచితంగా ప్రదర్శిస్తున్నారు. ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆధ్వర్యంలో అధికారులు ఏర్పాట్లు చేశారు. కాగా 2022 లో వజ్రోత్సవాల ప్రారంభ సమయంలో కూడా విద్యార్థులలో జాతీయ స్ఫూర్తిని పెంపొందించే విధంగా గాంధీ చిత్రాన్ని ప్రదర్శించారు. ఈ సారి కూడా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. సోమవారం ఉదయం 8 నుండి 11.30 గంటల వరకు చిత్ర ప్రదర్శన నిర్వహించారు. 16 వ తేదీ నుండి 24 వ తేదీ వరకు ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1.30 గంటలకు వరకు చిత్ర ప్రదర్శన ఉంటుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రజలు ఈ చిత్రాన్ని తిలకించి జాతీయతా భావాన్ని చాటాలని సూచించారు.

ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ క్రిస్టినాను కలిసిన

ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క

నవతెలంగాణ - ములుగు



ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ క్రిస్టినా ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క సోమవారం హైదరాబాద్లో మర్యాదపూర్వకంగా కలిసి నియోజక వర్గం లోని పలు సమస్యలు వివరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జిసిసి ఉద్యోగుల 2020 పిఆర్సి, కారుణ్య నియామకాలు చేపట్టాలని ఇటీవలే కురిసిన వర్షాలకు అనేక గ్రామాల రోడ్లు తెగిపోవడం జరిగిందని తెగిపోయిన రోడ్ల మరమ్మత్తులకు నిధులు మంజూరు చేసి వరద బాధితులకు ఆర్థిక సాయం తో పాటు డబుల్ బెడ్ మంజూరు చేయాలని లేఖలో పేర్కొన్నారు.

జెండాను గుండెల్లో ఎగరేద్దాం...



వందల సంవత్సరాల బానిస సంకెల్లనుండి విడిపడి 76సంవత్సరాల కిందట స్వాతంత్ర్య పతాకను ఎగరేసిన మన పూర్వీకుల ఘనతను స్మరించుకోవడం నేడు మనందరి కర్తవ్యం. మూడురంగుల జండా మన అస్తిత్వానికి ప్రతీక. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ అంటే ప్రస్తుత ఏలికలవలె కేవలం మూడు రంగుల జండాను ఎగురేయడం, సంబరాలు చేసుకోవడం ఎంతమాత్రం కాదు. ఆ జండా రెపరెపల వెనుక దాగున్న లక్షలాది గుండెల తపనను, వేలాది జీవితాల త్యాగాలను గుర్తుచేసుకోవడం. మన స్వాతంత్రం ఎంతవిలువైనదో, రక్తతర్పణలు చేసిన నాటి త్యాగధనుల దేశభక్తి ఎంతగొప్పదో స్మరించడం, ఆలోచించడం, వారి స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లడం. ఇదే త్రివర్ణపతాకానికి మనమిచ్చే నిజమైన గౌరవం.

మనం గొప్పగా చెప్పుకుంటున్న ఈ కాలంలో కూడా ఒంటరిగా పోలీసుస్టేషన్‌కు వెళ్ళడానికి జంకుతున్నాం, వ్యవస్థకు వ్యతిరేకంగా గళమెత్తడానికి భయపడుతున్నాం, సామాజిక మాధ్యమంలో కూడా స్వేచ్ఛగా అభిప్రాయాలను వ్యక్తం చేసే సాహసం చేయలేకపోతున్నాం. అటువంటిది వందల సంవత్సరాల బానిసపాలనలో, దేశం బ్రిటిష్ కబంధహస్తాలలో విలవిలలాడుతున్న కాలంలో దేశ స్వాతంత్రం కోసం ఎలుగెత్తడమే కాదు, తమ ధన మాన ప్రాణాలను తృణప్రాయంగా భారతమాత పాదాలముందు నిండు భక్తితో సమర్పించిన నాటి స్వాతంత్ర యోధుల ఘనతను, వారి నిష్కళంక దేశభక్తిని అందిపుచ్చుకోవడమే నేడు మనముందున్న కర్తవ్యం. ప్రపంచ చరిత్రలో అత్యంత పాశవిక ఘటనగా నిలిచిపోయిన 'జలియన్ వాలాబాగ్' సంఘటన ప్రపంచానికి తెలియడానికి నెలరోజులకుపైగా పట్టిందంటే నాటి నిర్బంధాన్ని ఏమని వర్ణించాలి!

నేడు సువిశాల భారతదేశం మన కండ్లముందు సుస్పష్టంగా కనిపిస్తున్నది. కానీ, నాడు 500 సంస్థానాల రూపంలో చిన్నాభిన్నంగా ఉన్న ప్రాంతాన్ని ఒక దేశంగా ఉహించుకుని, మాతృదేశ విముక్తికోసం ఎలుగెత్తిన నాటి తరాన్ని ఆదర్శంగా తీసుకోవాల్సింది పోయి మనలో కొందరు వారి చిత్తశుద్ధిని ప్రశ్నించడం, వికృత ఉద్దేశాలను నాటి మహనీయులకు ఆపాదించడం విడ్డూరం, దురదృష్టకరం. సర్వసత్తాక ఘనతంత్ర దేశంలో జీవిస్తూ కూడా విదేశీ పెట్టుబడులకు, సామ్రాజ్యవాదులకు దాసోహమంటున్న కొందరు నేటితరం సూడో దేశభక్తులనేమనాలి? నిర్బంధంలో కూడా రాజీపడకుండా గుండె ధైర్యాన్ని ప్రదర్శించిన, జీవితాలను తృణప్రాయంగా త్యాగంచేసిన నాటి స్వాతంత్ర యోధుల నిజాయితీని, నిష్కళంక దేశభక్తిని, ఔన్నత్యాన్ని దురుద్దేశంతో తూలనాడటం ఆకాశం మీద ఉమ్మేయడమే.

మువ్వన్నెల జండావెనుక దాగున్న మన పూర్వుల ఉద్దేశాలను, ప్రజాస్వామ్యం, లౌకికతత్వం, కులమతాలకతీతమైన శాంతి, సహనం, సామరస్యాల ఔన్నత్యాన్ని నిలబెట్టడం, కొనసాగించడంలోనే మన దేశభక్తి దాగున్నదనేది అక్షరసత్యం. ఏడున్నర దశాబ్దాల కిందట ఆ స్ఫూర్తిదాతలు మనకందించిన ఆ జయకేతాన్ని నిజంగా ఎగురేయాల్సింది మనింటి గోడలమీదనో, సందుచివర జండాగద్దెలమీదనో కాదు, మన గుండెల మీద.

పంద్రాగస్టుకు భద్రత ఏర్పాట్లు

నవతెలంగాణ-భూపాలపల్లి



జయశంకర్-భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ పుల్ల కరుణాకర్ ఆధ్వర్యంలో భద్రతా ఏర్పాట్లు చేశారు. భద్రతాపరంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా తగు చర్యలు చేపడుతున్నారు. పోలీసులు కూడా విధుల్లో నిమగ్నమయ్యారు. అంతకుముందు సాయుధ బలగాల పరేడ్ సాధనను ఎస్పీ పరిశీలించారు. వేడుకలు జరిగే ప్రాంగణంలో తనిఖీలు చేపడుతున్నారు. కాగా అదనపు ఎస్పీ ఏఆర్ వి శ్రీనివాస్, భూపాలపల్లి డీఎస్పీ ఏ రాములు, సీఐలు వేణుచందర్, శ్రీకాంత్, రత్నం తదితరులు సిబ్బందితో కలిసి ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

జాతీయ భావం పెంపొందేలా...

నవతెలంగాణ-వరంగల్



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జాతీయ భావం పెంపొందేలా జిల్లాలో జాతిపిత మహాత్మా గాంధీ చిత్ర ప్రదర్శనను జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. నేడు స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. దేశ స్వాతంత్రం కోసం అహింసా మార్గంలో నిరంతర పోరాటం చేసిన జాతిపిత మహాత్మాగాంధీ జీవిత చరిత్రను తెలియజేసే చిత్రాన్ని విద్యార్థులు ఉచితంగా వీక్షించే విధంగా ఏర్పాట్లు చేశారు. ఇందుకు సంబందించి థియేటర్ ల సీటింగ్ బట్టి పక్కాగా షెడ్యూల్ చేసుకోవాలని, ప్రతీ థియేటర్‌కు ఒక ఇన్‌చార్జిని పెట్టాలని కలెక్ట ఆదేశించారు. విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించి థియేటర్ ల వద్దకు తీసుకెళ్లి గాంధీ సినిమా వీక్షించాక క్షేమంగా వారి గమ్యస్థానాలకు చేర్చేందుకు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతి థియేటర్ వద్ద సానిటేషన్ నిర్వహణ చేపడుతున్నారు. అలాగే మెడికల్ టీం ను కూడా అందుబాటులో ఉంచుతున్నారు. విద్యార్థులు ఈ చిత్రాన్ని తిలకించి జాతీయతా భావాన్ని చాటాలని సూచిస్తున్నారు. అలాగే భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ ముగింపు వేడుకల సందర్భంగా ప్రతి ఇంటి మీద జెండా ఎగుర వేసేందుకు జిల్లాకి కేటాయించిన 90000 జెండాల పంపిణీ పూర్తి చేసేందుకు కృషి చేశారు.

స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు
CHAITANYA
(DEEMED TO BE UNIVERSITY)
(Declared u/s. 3 of UGC Act. 1956 by MHRD, Govt. of India)
Himayatnagar, Gandipet, Hyderabad
Ph.D. Programs Engineering, Pharmacy, Science and Commerce & Business Management
COURSES OFFERED: B.Tech.,CSE-Data Science,AI & ML, ECE-Specialization in IoT and Cyber Security, EEE, Civil, Mech, M.Tech., CSE,VLSI System Design, Power Electronics.
B.Pharmacy, Pharm D, M.Pharmacy-Pharmaceutics,Drug Regulatory Affairs, Industrial Pharmacy, Pharmaceutical Analysis
Bachelor of Science (BS)-Full Stack Development, BS-MS Medical Biotechnology, B.Sc. Cognitive Systems,Forensic Science, Nutrition , Dietetics & Food Science, Medical Lab Technology, B.Sc. (Hons) Agriculture, B.Sc (Hons) Nursing ,BS Computer Science (4 Year Course).
BBA General, Business Anayltics, Business Process Management, Logistics Management, Aviation Management,Bachelor of Commerce.
Allied Health Science Courses- B.Sc Radiology & Imaging Technology, Anaesthesia & Operation Theatre Technology, Cardiovascular Technology, Bachelor of Optometry, Bachelor of Physiotherapy.
BCA Cloud Technology & Information Security, Cyber Forensics, Cognitive Systems, AI,Ml & Robotics, AI & Data Science.
Master of Science - Biotechnology, Chemistry, Biochemistry,Microbiology, Physics, Data Science, Food Technology & Quality Control, Medical Biotechnology,Medical Lab Technology.
Master of Business Management (MBA), Master of Computer Applications (MCA)
9912272444, 7286874444, 9770884444 , 8367764444
www.chaitanya.edu.in
chaitanya@cdu.ac.in
@cdu_official



బీఆర్ఎస్‌లో చేరికలు

కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే పెద్ది

నవతెలంగాణ-నర్సంపేట

బీఆర్ఎస్‌లో చేరకల పరంపర సాగుతుంది. పలు మండలాలకు చెందిన వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో చేరారు. క్యాంప్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఖానాపురం మండలంల రాగంపేట గ్రామానికి చెందిన గడ్డం అనిల్, కప్పల పవన్, మాసాని సురేష్, నల్లా వీరన్న, తడుగుల రాజు తదితలు చేరగా ఖానాపురం గ్రామానికి చెందిన 1వ వార్డు సభ్యుడు బోడ స్వామి బీఆర్ఎస్‌లో చేరాడు. చెన్నారావుపేట మండలం పాపయ్యపేట, చెన్నారావుపేట కాలనీకి చెందిన 70 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు. కాంగ్రెస్ నుంచి బండి చంద్రమౌళి, కన్నం బాస్కర్, మేద, ప్యాస రాజు, లక్ష్మణ్, సాంబయ్య, తదితరులు చేరారు. ఇదే మండలానికి చెందిన లింగగిరి, లింగాపురం గ్రామాల నుంచి కాంగ్రెస్ నుంచి రాజీనామా చేసి 40 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరారు. సప్పెడ శ్యామ్, పద్మశాలి సంఘం అధ్యక్షులు అనుముల శ్రీనివాస్, సాదబోయిన అశోక్, యాదవ సంఘం పెద్ద మనిషి మేకల రాజు కూరపాటి సదానందం తదితర 20 కుటుంబాలు చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్,ఎంపీపీ వేములపెల్లి ప్రకాశ్‌రావు, బాల్నే వెంకన్న, బుర్రి తిరుపతి, కృష్ణ చైతన్య జక్క అశోక్ తదితరులు పాల్గొన్నారు.

గాంధీ సినిమా ప్రదర్శన

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని లక్ష్మీ శ్రీనివాస థియేటర్‌లో జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా ఆదేశాల మేరకు సోమవారం గాంధీ చలనచిత్రం ప్రదర్శించినట్లు మండల విద్యాశాఖ అధికారి సురేందర్ తెలిపారు. ఆదర్శ పాఠశాల కస్తూర్బా బాలికల విద్యా ర్థు లు గాంధీ చిత్రం ను చూసినట్లు తెలిపారు. మండల విద్యాశాఖ అధికారి చిలువేరు సురేందర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఊరుగొండ ఉప్పలయ్య క్లస్టర్ రిసోర్స్ పర్సన్ రాజేష్ సతీష్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ సృజన ఉపాధ్యాయులు ఎండి అంజాద్ విజయభాస్కర్, పోలిస్‌శాఖ, ఆరోగ్యశాఖ వారు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



జిల్లా ప్రజలకు, ఎమ్మార్పీఎస్ నాయకులకు, అధికారులకు,మిత్రులకు
స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు
బట్టు విజయ్ కుమార్
ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్
జయశంకర్ భూపాలపల్లి జిల్లా

చిల్పూర్, రఘునాథపల్లి, లింగాల ఘన్‌పూర్ మండల ప్రజలకు,ప్రజాప్రతినిధులకు, అధికారులకు, మిత్రులకు
స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు
ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి
రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్-రఘునాథపల్లి
జనగామ జిల్లా

31 వ డివిజన్ ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, మిత్రులకు
స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు
నవతెలంగాణ దినపత్రిక యాజమాన్యానికి, పాఠకులకు, పాత్రికేయులకు, సిబ్బందికి 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
JAI SAI RAM MARBLES
MARBLE & GRANITE
Stockist for : Makarana, Janjjar White, JK White, Hagariya Dongiri, Morwad All Kinds of Marble, Granite & Ceramic Tiles Avaibale.
Opp : JSM High School, New Shayampet, Hunter Road, Hanamkonda, Dist. Warangal (Urban). (T.S.)
Cell : 99493 10512
మామిండ్ల రాజు
31వ డివిజన్ కార్పొరేటర్
గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్
సెల్ : 98496 82996

జనగామ జిల్లా ప్రజలకు, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, అధికారులకు, మిత్రులకు శ్రేయోభిలాషులకు....
స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు
ESTD:1990
ST.MARY'S HIGH SCHOOL
ADMISSIONS OPEN 2023-2024
అభిరుచికి తగ్గ అభ్యాసం
డే & రెసిడెన్షియల్ స్కూల్
:: మా ప్రత్యేకతలు ::
✦ విశాలమైన ప్రాంగణంలో, విశాలమైన తరగతి గదులు
✦ విలువలతో కూడిన విద్య
✦ భావోత్తేరక అభ్యాసం
✦ ఫౌండేషన్
✦ ఐ.ఐ.టి. ఫౌండేషన్
✦ కంప్యూటర్ మరియు సైన్స్ ల్యాబ్స్
✦ ఆటలు మరియు క్రీడలు
✦ డిజిటల్ తరగతి గదులు
✦ క్షేత్ర ప్రదర్శనలు
✦ ఫైన్ ఆర్ట్స్
:: హాస్టల్ ::
✦ వసతి సదుపాయాలు బాల, బాలికలకు విడివిడిగా
✦ రుచికరమైన పోషకాహారం
✦ పరిశుభ్రమైన వంటగది మరియు భోజనం
✦ విశాలమైన పడకగదులు
✦ యోగా మరియు వ్యాయామం
✦ అందుబాటులో వైద్యం
✦ స్పెషల్ స్టడీ అవర్స్
హైదరాబాద్ రోడ్, జనగామ, సెల్: 9618305518



తునికాకు బోనస్ కోసం ఎదురుచూపులు !

మోకాలడ్డుతున్న అధికారులు

నవతెలంగాణ-వాజేడు

తునికాకు సేకరణ కార్మికుల తునికాకు బోనస్ డబ్బులు కోసం ఎన్నో ఆశలతో గత ఐదు సంవత్సరాల కాలం నుండి చూస్తున్న ఎదురుచూపుల ఆశలు ఫలించిన, చేతిదాకా వచ్చిన ముద్ద నోటిదాకా రాలేని పరిస్థితి, ములుగు జిల్లా వాజేడు వెంకటాపురం మండలాల్లో వుంది. దేవుడు కరుణించిన పూజారి కటాక్షం లేనట్లుగా, ప్రాణాలను పణంగా పెట్టి తునికాకు సేకరించిన కార్మికులకు రెండో దపా ప్రభుత్వం నుండి వచ్చే బోనస్ డబ్బులు తమ కుటుంబ అవసరాలకు,వ్యవసాయ పెట్టుబడులకు ఉప యోగ పడ తాయని ఎన్నో ఆశలతో ఎదురు చూస్తున్న,బోనస్ డబ్బులకు అటవీ శాఖ అధికారులు మోకాలొడ్డుతూ బాధి తుల ఆశలు ఆవిరి చేస్తున్నారు. అటవీ శాఖ నుండి రాష్ట్ర వ్యాప్తంగా తునికాకు బోనస్ విడుదలయ్యి, ఐదు నెలలు గడుస్తున్నా అధికారుల అలసత్వంతో లబ్ధిదారులకు బోనస్ డబ్బులు అందే పరిస్థితి లేదు. రెండు మండలాలకు సం బందించిన కోట్ల రూపాయలు తమ ఖాతాలో ఉంచుకొని విడుదల చేయక పోవ డంలో అంతర్యం ఏంటో అని అధి కారులపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. దాదాపు అన్నీ జిల్లాల్లో బోనస్ నిధులు లబ్ధి దారుల ఖాతాలో జమ చేశారు. ములుగు జిల్లాలో కొన్ని మండలాల్లో లబ్ధిదారుల ఖాతాలో జమ చేసి, వాజేడు వెంకటాపురం మండలాల్లో మాత్రం అధికారుల అలసత్వం చేస్తూ కాలయాపనతో లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచే స్తున్నారు. తునికాకు కార్మికులు బోనస్ కోసం ఆందోళనలు చేసిన అధికారులలో చలనం కలగడం లేదు. రేపు ఎల్లుండి అంటూ కాలం వెల్లదీస్తున్నారే తప్ప త్వరితగతిన లబ్ధిదా రులకు బోనస్ చెల్లించాలని అధికారుల ఆలోచనలో లేనట్లు స్పష్టం అవుతోంది. జిల్లా అధికారులు స్పందించి తునికాకు బోనస్ డబ్బులు లబ్ధిదారుల ఖాతాలో జమచేయాలని మండలాల ప్రజానీకం కోరుతున్నారు.



అకౌంట్‌లోకి జమ అవుతాయి

వాజేడు, వెంకటాపురం రెండు మండలాలకు కలిపి సుమారు రెండు కోట్లకు పైగా తునికాకు బోనస్ నిధులు విడుదల అయ్యాయి.లబ్ధిదారుల వివరాలు సేకరించి హెడ్‌ఆఫీస్ కు పంపించాం. మా వద్ద ఎటువంటి పెండింగ్ లేదు. నేరుగా లబ్ధిదారుల అకౌంట్ లోకి జమ అవుతాయి.

-చంద్ర మౌళి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్



దళారులను ఆశ్రయించాల్సి వస్తుంది

చిన్న సన్న కారు రైతులు వ్యవసాయ పెట్టుబడులకు దళారులను అశ్రయించాల్సి వస్తుంది.బోనస్ డబ్బులు వస్తే ఆ సమస్య తీరుతుంది. అధికారులు స్పందించి త్వరగా బోనస్ డబ్బులు పంపిణి చేయాలి.

గొంది కామేశ్వరరావు, సన్నకారు రైతు, మొరుమూరు



అధికారుల అలసత్వం వల్లే

అధికారుల అలసత్వం వలన తునికాకు సేకరణ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే తునికాకు బోనస్ డబ్బులు లబ్ధిదారుల ఖాతాలో జమ చేయాలి.

- మడకం నరేష్,తునికాకు కార్మికుడు, అరుగుంటపల్లి



సంవత్సరాలుగా ఎదురు చూపులు

తునికాకు బోనస్ డబ్బుల కోసం లబ్ధిదారులు సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్నారు. అధికారులు బోనస్ డబ్బులు పంపిణి చేయాలి. లేదంటే లబ్ధిదారులతో అటవీ శాఖ కార్యాలయాలు ముట్టడిస్తాం.

-పూనెం కృష్ణబాబు, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం మండల నాయకుడు



నేడు 76వ స్వాతంత్ర్య దినోత్సవం

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు రంగం సిద్ధమైంది. జిల్లా అధికార యంత్రాంగం ఈ మేరకు ఏర్పాట్లు పూర్తి చేసింది. జనగామ జిల్లాలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మహబూబాబాద్ జిల్లాలో రాష్ట్ర గిరిజన సంక్షేమం, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్, వరంగల్ జిల్లాలో శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్, హన్మకొండ జిల్లాలో ఛీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో రాష్ట్ర రైతుబంధు సమితి ఛైర్మన్, విప్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ములుగు జిల్లాలో శాసన మండలి విప్ ఎంఎస్ ప్రభాకర్‌రావులు జాతీయ పతాకాన్ని ఎగురవేయనున్నారు. ఈ మేరకు ఆయా జిల్లాల్లో అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేశారు.

సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి



ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రా ధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధి కారులను ఆదేశించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 26 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పెండింగ్ సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, సీపీఓ శామ్యూల్, డీఆర్‌డీఓ పురుషోత్తం, జెడ్పీ సీఈఓ విజయలక్ష్మి, బీసీ వెల్ఫేర్ అధికారిణి శైలజ, జిల్లా వైద్యాధికారి శ్రీరామ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి

జిల్లా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్

నవతెలంగాణ-ములుగు

ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ తెలిపారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ డి వేణుగోపాల్ సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను అధిక ప్రాధాన్యత ఇచ్చి వెంటనే పరిష్కారం చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ రోజు ప్రజావాణిలో మొత్తం 32 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో 8 రెవెన్యూ, 2 దళిత బందు, 2 బిసి బందు, 5 ఆర్ఓఎఫ్ఆర్, 15 ఇతర శాఖలకు చెందినవి ఉన్నాయి. స్వీకరించిన వాటిలో కొన్నింటిని సత్వరమే పరిష్కరించారు. వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు సిఫారసు చేశారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ అప్పయ్య, పశు సంవర్ధక శాఖ అధికారి విజయ్‌భాస్కర్, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, చీఫ్ ప్లానింగ్ అధికారిప్రకాష్, బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, ఎస్సీ కార్పొరేషన్ అధికారి తూల రవి, సంబంధిత జిల్లా వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఏజెన్సీ గ్రామాల్లో సెల్‌ఫోన్ సౌకర్యాలు మెరుగు పర్చాలి : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-ములుగు



ఏజెన్సీ గ్రామాల్లో సెల్ఫోన్ సౌకర్యాలు మెరుగు పర్చాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం కలెక్టర్ తన చాంబర్‌లో ఎస్పీ గౌస్ ఆలం, డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్‌తో కలిసి బీఎస్ఎన్ఎల్ , ఎయిర్ టెల్, జియో నెట్‌వర్క్ జిల్లా ఇన్‌చార్జిలతో సమావేశం నిర్వహించారు.ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని కొన్ని ఏజెన్సీ గ్రామాలలో సెల్ఫోన్ నెట్వర్క్ సరిగా రావడం లేదని నెట్వర్క్ సౌకర్యాలు మెరుగు పర్చాలని అన్నారు. ఎలక్షన్ సమయంలో ఎటువంటి సిగ్నలను అంతరాయం కలగ కుండా ప్రజలకు అందుబాటులో ఉండేలా బీఎస్ఎన్ఎల్ జియో ఎయిర్టెల్ అధికారుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆర్‌డీఓ సత్యపాల్‌రెడ్డి, తహసీల్దార్ విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు బాసటగా నిలవాలి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ పుల్ల కరుణాకర్

నవతెలంగాణ-భూపాలపల్లి



పోలీసు అధికారులు బాధితులకు అండగా ఉండాలని భూపాలపల్లి జిల్లా ఎస్పీ పుల్ల కరుణాకర్ అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాల యంలో ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా 18 మంది బాధితుల నుంచి ఎస్పీ ఫిర్యాదులు స్వీకరించి, వారి సమస్యలు ఓపిగ్గా విన్నారు. ఈ సంద ర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ప్రజలు తమ సమస్య పరిష్కారం అవు తుందన్న నమ్మకంతో పోలిస్ స్టేషన్‌కు వస్తారని, బాధితుల ఫిర్యాదులపై వాస్తవాలను పరిశీలించి, తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల సమ స్యలపై చట్టపరిధిలో వీలైనంత వేగంగా పరిష్కరించి, న్యాయం చేయాలని, సంబంధిత పోలిస్ అధికారులను ఆదేశించారు.

గాంధీ సినిమా ప్రదర్శన

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని లక్ష్మీ శ్రీనివాస థియేటర్లో జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా ఆదేశాల మేరకు సోమవారం గాంధీ చలనచిత్రం ప్రదర్శించినట్లు మండల విద్యాశాఖ అధికారి సురేందర్ తెలిపారు ఆదర్శ పాఠశాల కస్తూరిబా బాలికల విద్యార్థులు గాంధీ చిత్రంను చూసినట్లు తెలిపారు. మండల విద్యాశాఖ అధికారి చిలువేరు సురేందర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఊరుగొండ ఉప్పలయ్య, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ రాజేష్ సతీష్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ సృజన, ఉపాధ్యాయులు ఎండీ అంజాద్ విజయ భాస్కర్ పోలీస్‌శాఖ, ఆరోగ్యశాఖ, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



ఎన్నికల నిబంధనలపై అవగాహన ఉండాలి

వరంగల్ కలెక్టర్ పి ప్రావీణ్య

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



రానున్న సాధారణ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల నిర్వహణపై నియమించిన నోడల్ అధికారులు, ఎన్నికల నియమ, నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని వరంగల్ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో కాన్ఫరెన్స్ హాలులో రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న సాధారణ ఎన్నికలకుగాను వరంగల్ తూర్పు నియోజకవర్గానికి వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రిజ్వాన్ బాషా, వర్ధన్నపేటకు సంబంధించి అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే, నర్సంపేట నియోజకవర్గానికి ఆర్‌డివో క్రిష్ణవేణి రిటర్నింగ్ అధికారులుగా వ్యవహరిస్తారన్నారు. ఎన్నికలకు సంబంధించి వివిధ బాధ్యతల నిర్వహణకు నియమించిన నోడల్ అధికారులకు వచ్చే సార్వత్రిక ఎన్నికల నిర్వహణ, విధి విధానాలపై కలెక్టర్ వివిధ అంశాలవారీగా వివరంగా వివరించారు. జిల్లాలో ఎన్నికల విధుల నిర్వహణకు సంబంధించి 16 అంశాల వారీగా జిల్లాస్థాయిలో, అసెంబ్లీ స్థాయిలో నోడల్ అధికారులను నియమించామన్నారు. సిబ్బంది, శిక్షణ, మెటీరియల్ మేనేజ్‌మెంట్, రవాణా నిర్వహణ, కంప్యూటరైజేషన్, స్వీప్ కార్యక్రమాలు, శాంతి భద్రతలు, ఈవీఎంల నిర్వహణ, ఎన్నికల వ్యయ పర్యవేక్షణ, బ్యాలట్ పేపర్, పోస్టల్ బ్యాలెట్, మీడియా, కమ్యూనికేషన్ ప్లాన్, ఓటరు జాబితా, ఓటర్ హెల్ప్ లైన్ తదితర అంశాలకు వివిధ శాఖల అధికారులను నోడల్ అధికారులుగా నియమించినట్లు తెలిపారు. ప్రతి నోడల్ అధికారి వారికి అప్పగించిన బాధ్యతల పట్ల పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇసిఐ నుండి వచ్చే గైడ్‌లైన్స్‌ని ఎప్పటికప్పుడు తెలుసుకొని అప్‌డేట్‌గా వుండాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి విధి విధానాలను క్షుణ్ణంగా ఇప్పటి నుండే అవగాహన కలిగి వుండాలని సూచించారు. ఎలాంటి అనుమానాలున్నా రిటర్నింగ్ అధికారులను అడిగి లేదా ఎలక్షన్ సెల్‌లోగాని ఇసిఐ వెబ్‌సైట్‌లో గాని తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్‌లు అశ్విని తానాజీ వాకాడే, శ్రీవత్స, ఆర్‌డివోలు, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.



సామాన్యుడిపై బీఆర్ఎస్ సర్పంచ్ దాడి

మనస్తాపంతో ఆత్మహత్యాయత్నం

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

పరకాల నియోజకవర్గంలోని గీసుగొండ మండలంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎల్కుర్తి సర్పంచ్ ఉండ్రు జైపాల్‌రెడ్డి వివాదం పరిష్కరించాలని అడిగిన సామాన్యుడిపై దాడి చేయడం చర్చనీయాంశంగా మారింది. మండలంలో సర్పంచ్ జైపాల్‌రెడ్డి వ్యవహారశైలి ముందు నుండి వివాదాస్పదంగానే వుంది. బాధితుడి కథనం ప్రకారం ఎల్కుర్తి గ్రామంలో సురేష్ ఒక వివాదాన్ని పరిష్కరించాలని సర్పంచ్ జైపాల్‌రెడ్డిని ఆశ్రయించాడు. ఈ క్రమంలో సురేష్‌పై సర్పంచ్ జైపాల్‌రెడ్డి గ్రామస్తుల ముందే దాడికి పాల్పడ్డాడు. దీంతో మనస్తాపానికి గురైన సురేష్ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ప్రస్తుతం వరంగల్ ఎంజిఎం ఆసుపత్రిలో సురేష్ చికిత్స పొందుతున్నాడు. సర్పంచ్ జైపాల్‌రెడ్డి ముందు నుండి వివాదాస్పదుడిగానే వ్యవహరిస్తున్నాడు. సర్పంచ్‌పై గతంలోనూ తీవ్ర ఆరోపణలున్నాయి. దుడుకు స్వభావంతో వ్యవహరించడం సర్పంచ్‌కు పరిపాటిగా మారింది. పరకాల ఎమ్మెల్యే ఈ విషయంలో చొరవ తీసుకొని సర్పంచ్‌పై తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. బాధితుడు విషమ పరిస్థితిలో ఉన్నాడని, ఆదుకోవాలని కోరుతున్నారు.

అధికారులు బాధ్యతగా పనిచేయాలి : ఎమ్మెల్యే గండ్ర

నవతెలంగాణ-రేగొండ



అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి తోడ్పడాలని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఎంపీపీ లక్ష్మీరవి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరగగా ఎమ్మెల్యే గండ్ర హాజరై వివిధ శాఖల అధికారులతో మండల అభివృద్ధిపై చర్చించారు. అనంతరం విద్యుత్‌శాఖ ఏఈ కనకయ్యను ఇటీవల కురిసిన వర్షాలకు విద్యుత్తు అంతరాయం లేకుండా ఇస్తున్నారా లేదా ఆరా తీశారు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సౌజన్యతో మాట్లాడుతూ మండలంలోని తాగునీరు సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు నిరంతరం తాగునీరు అందించాలని సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి కి వచ్చే రోగుల వివరాలను అడిగి తెలుసుకుని ఓపి పెరిగే విధంగా వైద్యాధికారులు కషి చేయాలని సూచించారు. వర్షాకాలం దుష్ట రైతులు పనులకు వెళ్తారని సమయానికి కంటే ముందు రావాలని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు విధుల పట్ల బాధ్యత రహితంగా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. వర్షాకాలం దుష్ట గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నాయని గ్రామాలలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 15మంది సభ్యులకు ఏడు లక్షల 50 వేల రూపాయలను సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు అందజేశారు. నూతనంగా కోటంచ, చల్లగరిగె వరకు రోడ్డు వెడల్పు పనులకు నిధులు మంజూరైనట్లు తెలిపారు. అలాగే చెన్నాపూర్ చెంచుపల్లి, గోరుకొత్తపల్లి నిజాంపల్లి తిరుమలగిరి వరకు బీటి రోడ్లకు నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డి తెలిపారు. జగ్గయ్యపేట సుల్తాన్పూర్ గ్రామాల్లోని రోడ్డుకు ఇరువైపులా సైడ్ డ్రైనేజీ 50 లక్షలతో నిధులు మంజూరు చేసినట్లు త్వరలోనే పనులు ప్రారంభం కానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో సురేందర్‌గౌడ్, తాసిల్దార్ సత్య నారాయణ స్వామి, జిల్లా రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ మహేందర్ పిఎసిఎస్ ఛైర్మన్ విజన్ రావు జిల్లా కోఆప్షన్ సభ్యులు రహీం వైద్యాధికారి హిమబిందు, ఐబీ డీఈ గిరిధర్, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సిరికొండకు టికెట్ కేటాయించాలని అభిమానుల ర్యాలీ

నవతెలంగాణ-చిట్యాల

భూపాలపల్లి జిల్లా అభివృద్ధి ప్రధాత సిరికొండ మధుసూదనాచారికి జయశంకర్ భూపాలపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని కోరుతూ మండల కేంద్రంలో సోమవారం సిరికొండ అభిమానుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి హనుమాన్ టెంపుల్ లో ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిరికొండ వీర అభిమానులు చింతల రమేష్, పుల్లూరు సతీష్, మాజీ జెడ్పిటిసి కాత్రేవుల సాయిల్ మాట్లాడుతూ.. భూపాలపల్లి జిల్లాను తీసుకువచ్చి జిల్లాను అన్ని రంగాల్లో అభివద్ధి పరిచిన మదన్నకే బీఆర్ఎస్ టికెట్ కేటాయించాలని కోరారు. ఆపదలో ఆపద్బాంధవుడు అన్ని వర్గాల ప్రజల అభిమాన నాయకుడు సిరికొండ మధుసూదనాచారికి భూపాలపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ టికెట్ కేటాయించాలని సీఎంను కోరారు. చిట్యాల మండల కేంద్రం నుండి ర్యాలీ తీసి హనుమాన్ టెంపుల్ లో ప్రత్యేక పూజలు నిర్వహించి మార్కెట్ యార్డులో అన్నదాన కార్యక్రమాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన సిరికొండ అభిమానులు దొడ్డ శంకర్, కిరణ్, శ్రీదేవి, శ్రీకాంత్, కరుణ,గురుకుంట్ల కిరణ్, పిట్టల రామచందర్ టిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అవకాశం ఇస్తే సేవ చేస్తాం

జెడ్పీ చైర్మెన్‌లు పుట్ట మధు, జక్కు శ్రీహర్షిణి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



అవకాశం ఇస్తే సేవ చేస్తాం అని పెద్దపల్లి, భూపాలపల్లి జెడ్పీ చైర్మెన్లు పుట్ట మధుకర్, జక్కు శ్రీహర్షిణిరాకేష్ అన్నారు. మహాదేవపూర్ మండల కేంద్రంలో మైనార్టీ ముస్లింల ఆత్మీయ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు హాజరై మాట్లాడారు. మాటలు చెప్పే పార్టీ బీఆర్ఎస్ కాదని, చేతల్లో చూపించే పార్టీ అని అన్నారు. కేసీఆర్ ముందుచూపుతో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టినట్టు చెప్పారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలకు ఆత్మ బంధువు అయ్యాడని అన్నారు. గృహ లక్ష్మికి వేలల్లో ధరకాస్తులు వస్తుంటే, మీరు కట్టిన ఇందిరమ్మ ఇండ్లు ఏమైనట్లని మంథని ఎమ్మెల్యేను ప్రశ్నించారు. జిల్లా పరిషత్ సమావేశాలకు ఒక్కసారి కూడా హాజరు కానీ ఎమ్మెల్యే దేశంలో ఎక్కడైనా ఉంటాడా అని ప్రశ్నించారు. రెడ్డిపల్లికి బస్సు ఎందుకు రాలేదో చెప్పాలని అన్నారు. పుట్ట మధన్న విజయానికి తొలి మెట్టుగా ముస్లీం మైనార్టీల ఐక్యత నే నిదర్శనమని అన్నారు. ఓటు వినియోగించుకోవడం కాదు సద్వినియోగం చేసుకోవడంలోనే భవిష్యత్తు ఉందని అన్నారు. ఓటు హక్కు పై విప్లవం తీసుకువస్తానని, ఓటు పై గ్రామ గ్రామాన ప్రజల్లో చైతన్యం తీసుకువస్తానని అన్నారు. ఒకే కుటుంభం ఎక్కువ కాలం పాలించినా.. మంత్రిగా ఉండి కూడా 2013 లో మైనార్టీలకు కాలనీ కట్టిస్తానన్న మాట నిలబెట్టుకోలేదని అన్నారు. ఎమ్మెల్యే గా గెలిపిస్తే హైద్రాబాద్ లో ఉండి చదువుకునే ఈ ప్రాంత విద్యార్థుల కోసం రెండు హాస్టల్స్ కట్టించి ఉచిత వసతి కల్పిస్తానని అన్నారు. కాగితం లేకున్నా, కలం లేకున్నా తీర్మానం చేసుకున్నట్లే,మైనార్టీల ఓట్లన్నీ మధన్నకే వేస్తామని మైనార్టీ ముస్లీం పెద్దలు మజహర్ అన్నారు. భవిష్యత్తును తీర్చిదిద్దే నాయకుడు పుట్ట మధు లాంటి నాయకుడిని గెలిపించుకోవాలని అన్నారు. పుట్ట మధు ఎమ్మెల్యే గా పనిచేసింది నాలుగేండ్లు మాత్రమే నని, బట్టికొట్టులో 47 ఇండ్లు కట్టించిండని,ఎ న్నికల సమయంలో మైనార్టీ కాలనీ కట్టిస్తామని హామీ ఇచ్చి మీరు మరిచిన మాట వాస్తవం కాదా అని సర్పంచ్ శ్రీపతి బాపు అన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షులు, కాళేశ్వరం దేవస్థానం ఛైర్మెన్ లింగంపల్లి శ్రీనివాస్ రావు,వ్యవసాయ సహకార సంఘం ఛైర్మెన్ చల్ల తిరుపతి రెడ్డి,ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్,మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు మసూద్ అలీ,జామా మసీద్ అధ్యక్షులు మైమూద్ ఖాన్,మదీనా మజీద్ అధ్యక్షులు షాహేద్ ఖాన్, ముస్లీం అధ్యక్షులు ముజాహిద్‌ఖాన్, పెద్దలు మజహర్,కైసర్ బేగ్, భరాస మహిళా మంథని నియోజకవర్గ అధ్యక్షురాలు కేదారి గీత, మండల అధ్యక్షురాలు స్వప్న, యువజన విభాగం మండల అధ్యక్షులు అలీం ఖాన్ పాల్గొన్నారు.

మాంటిస్సోరి స్కూల్‌లో ఫీజుల దోపిడీని అరికట్టాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ - కాటారం



కాటారం మండల కేంద్రంలోని మాంటిస్సోరి విద్యాసంస్థల్లో విచ్చల విడిగా ఫీజులు వసూలు చేస్తున్నారని, ఏ ప్రైవేటు పాఠశాలలో లేని ఫీజులు కేవలం మాంటిస్సోరి విద్యాసంస్థలలో ఉందని, ఈ దోపిడీని అరికట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు కిషోర్ కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధిక ఫీజులు వసూలు చేస్తున్న మాంటిస్సోరి విద్యాసంస్థపై చర్యలు తీసుకోకపోతే దశలవారీగా ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు. పుస్తకాల పేరుతో ఒక్కొక్క విద్యార్థి నుండి 2 వేల నుండి 6000 వరకు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల రక్తం పిలుస్తున్నారని తెలిపారు. అక్షరాలు నేర్పి విద్య సంస్థలను, అక్షరాలు అమ్మే దుకాణాలుగా మార్చేశారని అన్నారు. విద్యార్థులకు మానసిక ఉల్లాసం అందించడం కోసం సరైన గ్రౌండ్స్ కానీ ఆట వస్తువులు గాని లేకపోవడం బాధాకరమని అన్నారు.విద్యాశాఖ అధికారులకు పలు దఫాలుగా తెలియజేసినా ఇంత వరకు చర్యలు తీసుకోవడంలో పూర్తి వైఫల్యం చెందారని విమర్శించారు. ఇప్పటి కైనా చర్యలు తీసుకోవాలని.. లేదంటే పాఠశాలల ఎదుట ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సభ్యులు సాగర్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పోలీసుల సేవకు ప్రభుత్వ గుర్తింపు

భూపాలపల్లి సీఐ రామ్ నర్సింహ రెడ్డి, కొయ్యూరు ఎస్సై వి నరేష్‌కు స్పెషల్ అవార్డు

నవతెలంగాణ-భూపాలపల్లి





జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో గత జూలై నెలలో కురిసిన భారీ వర్షాలకు కుంటలు, చెరువులు వాగులు పొంగి పొర్లగా ఆకస్మికంగా సంభవించిన వరదల్లో అనేక గ్రామాలు వరద నీటిలో చిక్కుకుపోగా అసాధారణమైన ధైర్య సాహసాలతో, విధుల పట్ల అంకిత భావంతో వరదల్లో చిక్కుకున్న అనేక మందిని జిల్లా పోలీసులు సురక్షిత ప్రాంతాలకు తరలించడంతోపాటు, బాధితుల ప్రాణాలను, వివిధ శాఖల సమన్వయంతో కాపాడారు. భూపాలపల్లి జిల్లాలో కొయ్యూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని పీవీ నగర్ లో మానెరు నదిలో చిక్కుకున్న ఇద్దరిని కొయ్యూరు ఎస్సై వి. నరేష్ తన సిబ్బందితో కలిసి కాపాడారు. వరద ఉధతితో మోరంచకు చెందిన గొర్రె ఒదిరెడ్డి కొట్టుకుపోయి చనిపోగా, మత దేహం కుళ్ళిపోయి ఉండటంతో ఒదిరెడ్డి శవాన్ని కర్రల సాయంతో మోసిన, భూపాలపల్లి సిఐ రామ్ నర్సింహ రెడ్డికి ఈ స్పెషల్ అవార్డు దక్కింది. ఈ సందర్భంగా ఎస్పీ కరుణాకర్ మాట్లాడుతూ జిల్లా పోలీసుల కషికి, సేవలకు ప్రభుత్వ గుర్తింపు లభించడం సంతోషకరమని, వరదల సమయంలో హెూంగార్డు నుండి సీనియర్ పోలీసు అధికారుల వరకు ఉత్తమంగా విధులు నిర్వర్తించారని ఎస్పి వెల్లడించారు. స్పెషల్ అవార్డు పొందిన పోలీసు అధికారులు, నేడు స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని, రాష్ట్ర రాజధాని హైదరాబాద్ గోల్కొండ కోటలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా స్పెషల్ అవార్డు అందుకోనున్నారు.



మాకినేని బసవ పున్నయ్య ట్రస్ట్ చేయూత

నవతెలంగాణ-గోవిందరావుపేట

వరద బాధితులకు హైదరాబాద్ మాకినేని బసవపున్నయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం ప్రాజెక్టునగర్, పస్రా గ్రామంలో 300 కుటుంబాలకు నిత్యావసరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బీరెడ్డి సాంబశివ మాట్లాడుతూ వరద బాధితులకు పరిహారం అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని అన్నారు. వరద బాధితులకు న్యాయం జరగాలని ఆందోళన కార్యక్రమాలు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరంతరం నిర్వహిస్తున్నామని అన్నారు. మాకినేని బసవ పున్నయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రాజెక్టు నగర్, పస్రా గ్రామాల్లో వరద బాధితులైన 300 కుటుంబాలకు నిత్యావసరాలు పంపిణీ చేసినట్టు తెలిపారు. వైద్య శిబిరం కూడా నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఆగిరెడ్డి, చిట్టీ బాబు, రాజేష్, సూర్యనారాయణ , మోహన్ రెడ్డి జ్యోతి, అరుణ్ జీవన్, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలోని ఎస్టీ బాలికల హాస్టల్‌లో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థిని లను పరిక్షించి, 35 మంది రక్త నమూనాలు సేకరించారు. ఇందులో ఐదుగురికి మలేరియా రాపిడ్ టెస్టులు చేసి వివిధ వైద్య పరీక్షల అనంతరం మందులు పంపిణీ చేశారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుస్మిత, డాక్టర్ గీత హెల్త్ అసిస్టెంట్ అడప రాజరమణయ్య, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస్, ఏఎన్ఎం హేమలత, డీఈఓ వెంకటేష్, వార్డెన్లు శారద, శైలజ, టీచర్లు స్వాతి, రమేష్, జైపాల్, ఆశా వర్కర్స్ శైలజ, మాధవి, రుద్ర, మల్లేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

కృష్ణారావుపేటలో పోలీసుల కార్డన్ సెర్చ్

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండల పరిధి కృష్ణారావుపేట గ్రామంలో ఎస్సై రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటి తనిఖీలు చేపట్టారు. అనంతరం గ్రామంలోని ప్రధాన కూడలిలో గ్రామస్తులతో కలిసి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఎస్సై మాట్లాడారు. గ్రామంలో అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. నిషేధిత పదార్థాలైన గుట్కా గుడుంబా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్ట పరంగా చర్యలు చేపడతామని తెలిపారు. యువత బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. గ్రామంలో ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.కార్యక్రమంలో పోలీసులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం అండగా ఉంటుంది : జెడ్పీ చైర్మెన్

నవతెలంగాణ-మల్హర్‌రావు

అధైర్య పడొద్దు, ప్రభుత్వం అండగా ఉంటుందని పెద్దపల్లి జెడ్పీ చైర్మెన్ పుట్ట మధుకర్ అన్నారు. మండలంలోని ఎడ్లపల్లి గ్రామంలో ఉరవేల్లి లచ్చక్క ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబాన్ని సోమవారం ఆయన పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి అధ్యక్షుడు గొనె శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు తాజొద్దీన్, బీఆర్ఎస్ నాయకుడు యదగిరిరావు పాల్గొన్నారు.

వాహనదారులు లైసెన్స్ కలిగి ఉండాలి : ఎస్సై

నవతెలంగాణ -మహాముత్తారం

లైసెన్స్ లేనిదే వాహనాలు నడపరాదని, ప్రతి వాహనదారుడు లైసెన్స్ కలిగి ఉండాలని మహా ముత్తారం ఎస్సై దాసరి సుధాకర్ అన్నారు. సోమవారం స్థానిక పోలిస్ స్టేషన్‌లో ఆటో యూనియన్ సభ్యులతో సమావేశమయ్యారు. రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపొద్దని అన్నారు. వాహనదారులు సంబంధిత పత్రాలు కలిగి ఉండాలని అన్నారు. వాహనాల్లో ఎవరైనా అనుమానిత వ్యక్తులు ఎక్కితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై సుధాకర్ సూచించారు.

జాతీయ జెండాలు పంపిణీ

నవతెలంగాణ-కాటారం

కాటారం మండల కేంద్రంలో 58 బెటాలియన్ సీఆర్పీఎఫ్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం చేపట్టారు. మండలంలోని ప్రభుత్వ జెడ్పీ హెచ్ఎస్ విద్యార్థులకు సోమవారం 58 సిఆర్పిఎఫ్ బెటాలియన్, కాటారం పోలీస్‌శాఖ సంయుక్తంగా జాతీయ జెండాలు పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో ఆటో డ్రైవర్స్, వ్యాపార వర్తకులు, పండ్ల దుకాణాల వారికి, మహిళలు, తదితర ప్రజలకు జాతీయ జెండాలు పంపిణీ చేశారు. ఆగస్టు 15న ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 58 బెటాలియన్ సీఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ వీర్పాల్ సింగ్, ఎస్ఐ అభినవ్, ప్రసాద్, సీఆర్పీఎఫ్ జవాన్లు, పోలిస్ సిబ్బంది, స్వచ్చంద సంస్థ యువకులు, తదితరులు పాల్గొన్నారు.



నిత్యావసర సరుకులు పంపిణీ

నవతెలంగాణ-గణపురం

రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో నీట మునిగిన మోరం చపల్లి, బూర్గుపేట, లక్ష్మీదేవీపేట, కొండాయి గ్రామాల వరద బాధితులకు సేవ్ ద లైఫ్ ఆర్గనై జేషన్ టీం ఆధ్వర్యంలో సోమవారంనిత్యవసర వస్తువులను 260 కుటుంబాలకు పంపిణీ చేశారు. 1000 మందికి భోజనాలు ఏర్పాటు చేసినట్లు ఆర్గనైజేషన్ సభ్యులు తెలిపారు.

గిరిజన సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలి

ఏటూర్‌నాగారం ఐటీడీఏ పీఓ అంకిత్

నవతెలంగాణ- ఏటూరునాగారం ఐటీడీఏ



గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంపై సెక్టార్ అధికారులు దృష్టి పెట్టాలని ఏటూర్ నాగారం ఐటీడీఏ పీఓ అంకిత్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో గిరిజనుల నుంచి 30 వినతులు స్వీకరించారు. మండలంలోని ఆకుల వారిఘణపురం గ్రామానికి చెందిన ఈసం రాజు అటవీహక్కుల చట్టం ద్వారా మంజూరైన భూములకు హద్దులు గుర్తించాలని కోరారు. మహబూబాబాద్ జిల్లా సంద్రాళ్లగూడెం గ్రామానికి చెందిన తులం ప్రావన్య ఏకలవ్య గురుకులం పాఠశాలలో ఏఎన్ఎం ఉద్యోగం ఇప్పించాలని కోరారు. కొత్తగూడ గ్రామానికి చెందిన ధనసరి రజిత, గుగులోతు సుజాత, మల్లెల శ్యామల ఏఎన్ఎం పోస్టులు ఇప్పించాలని కోరారు. నర్సంపేటకు చెందిన మూక్య రాజు కొత్తగూడలోని గిరిజన గురుకులంలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం ఇప్పించాలని వేడుకున్నారు. ఏటూరునాగారం క్లస్టర్ పరిధి ఏటీడీఓను నియమించాలని, ఐటీడీఏ హెడ్ క్వార్టర్స్‌లో పీఈటీసీ ప్రిన్సిపాల్‌ను నియమించాలని, సమ్మక్క సారలమ్మ తాడ్వాయి మండలంలోని కొండపర్తి జీపీఎస్ స్కూల్‌లో టీచర్లను నియమించాలని, గిరిజన భవనం చుట్టూ ప్రహరీ నిర్మించాలని, ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఖర్చులను ఇప్పించాలని తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు పులిశె బాలకృష్ణ కోరారు. వెంకటాపురం (ఎం) మండలం బూర్గుపేట గ్రామానికి చెందిన కోట సుప్రియ ఐటీడీఏ పరిధిలో జీవనోపాధి కోసం ఏదైనా చిన్న ఉద్యోగం ఇప్పించాలని వేడుకున్నారు. వాటిని పీఓ పరిశీలించి ఆయా సెక్టార్ అధికారులకు పంపించి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ వసంతరావు, ఎస్‌డీసీ వెంకన్న, జీసీసీ డీఎం ప్రతాప్‌రెడ్డి, ఈఈ హేమలత, ఆర్‌సీఓ రాజ్యలక్ష్మి, ఏఓ దామోదరస్వామి, ఎస్ఓ రాజ్‌కుమార్, డిప్యూటీ డీఎంహెచ్ఓ క్రాంతికుమార్, ఎంపీడీఓ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

16 నుంచి సెకెండ్ ఏఎన్ఎంల సమ్మెబాట

నవతెలంగాణ-వెంకటాపురం



సెకెండ్ ఏఎన్ఎం లను రెగ్యులర్ చేయాలని కోరుతూ ఈ నెల 16 నుంచి విధులను బహిష్కరించి సమ్మె బాట పట్టనున్నట్లు తహసీల్దార్ కు సోమవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా వెంకటాపురం రెండవ ఏఎన్ఎంల సంఘం మండల అధ్యక్షురాలు వీరలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలో నేషనల్ హెల్త్ మిషన్‌లో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్స్‌తో కూడిన సమ్మె నోటీసు 15 రోజుల ముందు అందించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి హామీ రాలేదని, దీంతో సమ్మెబాట పట్టా మన్నారు. ఈ కార్యక్రమంలో పార్వతి, లక్ష్మి, వెంకటరమణ, సరస్వతి, వీరలక్ష్మి, విమల, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

క్లరికల్ స్టాఫ్‌ను కూడా చేర్చాలి

సెక్రటేరియల్ స్టాఫ్ అధ్యక్ష, కార్యదర్శులు

నవతెలంగాణ-కోల్‌బెల్ట్



సింగరేణి నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉత్తమ ఉద్యోగుల విభాగంలో సెక్రటేరియల్ స్టాఫ్ ని కూడా చేర్చాలని ఆ సంఘం భూపాలపల్లి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిప్పకుర్తి రమేష్, బోగ రమేష్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. సోమవారం వారు జయశంకర్ జిల్లా కేంద్రంలో సంయుక్తంగా విలేకరులతో మాట్లాడానేజ సింగరేణిలో ప్రతి ఏడాది నిర్వహిస్తున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉత్తమ ఉద్యోగులను గుర్తించి, సత్కరించడం ఆనవాయితీ అన్నారు. ఉత్తమ ఉద్యోగులను గుర్తించే క్రమంలో ఉత్తమ క్లరికల్ స్టాఫ్ ఉద్యోగులను కూడా ఎంపిక చేయాలన్నారు. సింగరేణిలో ఏ విభాగం పని చేయాలన్న ముఖ్య భూమిక పోషించే క్లరికల్ స్టాఫ్ ఉద్యోగులను యాజమాన్యం చిన్నచూపు చూస్తోందని అన్నారు. పర్సనల్ డిపార్ట్మెంట్,అకౌంట్స్ విభాగం, క్వాలిటీ డిపార్ట్మెంట్, కోల్ డిస్పాచ్‌లో నిబద్ధత, నిజాయితీతో పనిచేసే క్లరికల్ స్టాఫ్‌ను యాజమాన్యం గుర్తించకుండా చిన్న చూపు చూస్తోందని ఆరోపించారు. గణతంత్ర దినోత్సవం,స్వాతంత్ర దినోత్సవం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం, సింగరేణి డే పలు ప్రత్యేక సందర్భాలలో ఉత్తమ కార్మికులుగా ఉత్తమ ఉద్యోగులుగా ఉత్తమ అధికారులుగా అన్ని విభాగాలను నామినేట్ చేస్తున్నారని, కానీ క్లరికల్ స్టాఫ్ విషయంలో వారి ఊసే లేకుండా పోతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సెక్రటేరియల్ స్టాఫ్ విభాగం నుండి ఉత్తమ ఉద్యోగులను గుర్తించి వారికి తగిన గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

మత్స్యశాఖ ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

రాష్ట్ర ప్రభుత్వం గంగ పుత్రులు కులసంఘాల సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తున్న దృష్ట్యా మత్స్యశాఖను మరింత బలోపేతం చేసేందుకు మత్స్యశాఖ కాంట్రాక్టు పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను రెగ్యులరైజ చేయాలని గంగపుత్రుల సంఘం మండల అధ్యక్షుడు నాగుల ధర్మయ్య కోరారు. తమను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం హైదరాబాద్ లోని మసబ్ ట్యాంక్ మత్స్యభవన్ ముందు 193 మంది కాంట్రాక్టు ఉద్యోగులు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. వారికి సంపూర్ణ మద్దతు గంగ పుత్రులు మత్స్యశాఖ అందిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మచ్చ వెంకన్న, ముద్రగడ శివరాం, సంతోష్, శ్రీధర్, రఘు, గట్టయ్య, శంకరయ్య, కొమురయ్య, రమేష్, శంకర్, సతీష్ పాల్గొన్నారు.



ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ- కాటారం

మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం కాటారం ఎంపీపీ పంతకాని సమ్మయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. హాస్పిటల్ లో ఉన్న రోగులను పరామర్శించారు. హాస్పిటల్లో పూర్తిస్థాయి సిబ్బంది లేకపోవడం, ఉన్న వైద్య సిబ్బందిని ఇతర మండలాలకు, జిల్లా కేంద్రాలకు డిప్యూటేషన్ పై పంపించడం తో ఐదు మండలాల ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. 24 గంటలు పూర్తిస్థాయిలో సేవలు అందించాల్సిన ఉండగా డాక్టర్స్, హెచ్ వి, హెచ్ ఈ ఓ, ఏఎన్ఎంలు, స్టాఫ్ నర్సులు, ఎల్ టి కంప్యూటర్ ఆపరేటర్లు తదితర సిబ్బంది లేకపోవడంతో రోగస్తులు తీవ్ర అవస్థలు పడుతున్నారని అన్నారు . జిల్లా కలెక్టర్, డీఎంహెచ్ఓ స్పందించి కాటారం ఆరోగ్య కేంద్రానికి పూర్తిస్థాయిలో వైద్య సిబ్బందిని కేటాయించాలని కోరారు. ఎంపీపీ సమ్మయ్య వెంట యూత్ కాంగ్రెస్ డివిజన్ కార్యదర్శి కదారి విక్రమ్, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కొట్టే శ్రీహరి, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి : బీజేపీ

నవతెలంగాణ-గణపురం





ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గణపురం మండలంలో దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని బిజెపి నియోజక వర్గ ఇన్‌చార్జి కీర్తిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని చెల్పూర్, ధర్మారావుపేట గ్రామంలో వరదల కారణంగా గండ్లు పడిన చెరువులను కాలువలను పరిశీలించారు. చాలా మంది రైతులు పంట పొలాల్లో ఇసుక మేటలు వేసి నష్టం జరిగిందన్నారు. భూమి సాగు చేయలేని స్థితిలో రైతులు ఉన్నారు. ఒక ఎకరం పొలం గండ్లు పూడ్చి పంటకు సిద్ధం చేయాలంటే కనీసం రూ.70,000, రెండు పంటల నష్టానికి రూ.1,00000గా నష్టపోయిన రైతులకు తక్షణ సహాయం అందించాలని కోరారు. తెగిపోయిన చెరువులో నీళ్ళు లేకపోవడం వల్ల చెరువు కట్ట భూములను సాగు చేయలేరని, అత్యవసరంగా చెరువుల కాలువల గండ్లను పూడ్చాలన్నారు. మొన్న జరిగిన శాసనసభ సమావేశాల్లో నష్టపోయిన రైతుల గురించి మాట్లాడకపోవం బాధకరమని అన్నారు. రైతులకు నష్టం పరిహారం అందించాలన్నారు. వరంగల్ పార్లమెంట్ కో కన్వీనర్ చాడ రఘునాథ్ రెడ్డి, మండల అధ్యక్షులు జిట్టబోయిన సాంబయ్య, ప్రధాన కార్యదర్శి దుగ్గిశెట్టి పున్నం చందర్, జిల్లా నాయకులు మిట్టా కుమారస్వామి, విప్లవరెడ్డి, రమేష్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటిపై జాతీయ జెండా ఎగరేయాలి

మల్హర్‌రావు : అజాది కా అమత్ మహోత్సవం ల్ కార్యక్రమం లో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు ఈనెల 13 నుంచి 15వ తేదీ వరకు ఇంటింటికి జాతీయ జెండా కార్యక్రమంలో భాగంగా బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన తిరంగా ర్యాలీలో చంద్రుపట్ల సునీల్ రెడ్డి మాట్లాడారు. ప్రపంచంలో మన దేశం దినదినం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రపంచ దేశాల అన్నిటికి మన దేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పిన దేశ తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని స్థాపించారని అన్నారు. కరోనా కాలంలో దేశ ప్రజలనే కాకుండా ప్రపంచ దేశాలకు టీకాలు అందించి ఎంతోమంది ప్రాణాలను కాపాడిన ఘనత కూడా మన దేశానికి దక్కిందని తెలిపారు.

ఏరియా ఉత్తమ ఉద్యోగులు



నవతెలంగాణ- కోల్‌బెల్ట్

సింగరేణి యాజమాన్యం ప్రతి ఏడాది నిర్వహించే స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఏరియాలో పనిచేసే ఉత్తమ ఉద్యోగులను గుర్తించడం ఆనవాయతి. దీనిలో భాగంగా కేటికే -1 ఇంక్లైన్ నుండి ఇజ్జగిరి వెంకటేశ్వర్లు హెడ్ ఓవర్ మెన్, అజ్మీర శివ లాల్ ఎస్డిఎల్ ఆపరేటర్, కేటికే -5 ఇంక్లైన్ నుండి సొల్ల కుమారస్వామి ఎస్డిఎల్ ఆపరేటర్, కాపుర బోయిన రమేష్ లైన్మెన్, కేటికే-6 ఇంక్లైన్ నుండి మెరుగు లచ్చయ్య సీనియర్ మైనింగ్ సర్దార్, చీర్ల జగన్ కోల్ కట్టర్, కేటికే-8 ఇంక్లైన్ నుండి నూనె నరేష్ ఎస్ డి ఎల్ ఆపరేటర్, దోర్నాల శ్రీనివాస్ ఫిట్టర్, కేటికే ఓసి-2 నుండి వైనాల శ్రీనివాస్ కన్వేయర్ ఆపరేటర్, ఎండి. అహ్మద్ జనరల్ మజ్దూర్, కేటీకే ఓసి -3 నుండి కావటి రమేష్ సర్వేయర్, గుండా శ్రీనివాస్ హెడ్ ఓవర్ మెన్లను యాజమాన్యం ఉత్తమ ఉద్యోగులుగా గుర్తించింది. వీరందరికీ నేడు జరగబోయే స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో జీఎం బళ్లారి శ్రీనివాసరావు చేతుల మీదుగా సత్కార కార్యక్రమం ఉంటుంది.

సింగరేణి ఉత్తమ ఉద్యోగి పి నారాయణ మూర్తి

కొత్తగూడెం కార్పొరేట్ ఆఫీసులో నిర్వహించే స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భూపాలపల్లి ఏరియా నుండి సింగరేణి ఉత్తమ ఉద్యోగిగా ఎంపికైన పొన్నాల నారాయణమూర్తి సింగరేణి సంం సీఎండి ఎన్ శ్రీధర్ చేతుల మీదుగా సత్కారం అందుకోనున్నారు.



గ్రామపంచాయతీని అడిషనల్ కలెక్టర్ తనిఖీ

నవతెలంగాణ-గణపురం

మండలంలోని బుర్రకాయల గూడెం గ్రామపంచాయతీని సోమవారం అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు ఆకస్మిక తనిఖీ చేశారు. గ్రామ పంచాయతీలో ఉన్న రికార్డులను పరిశీలించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యల గురించి పంచాయతీ కార్యదర్శి అజయ్‌ని అడిగి తెలుసుకున్నారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వర్షాకాలం సీజన్‌లో రోడ్ల వెంట బ్లీచింగ్ పౌడర్ చల్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఈవో పీఆర్డీ హరిచంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి దరఖాస్తులపై ఇంటింటి సర్వే

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలంలోని 17 గ్రామపంచాయతీల్లో గృహలక్ష్మి దరఖాస్తులు చేసుకున్న వారి ఇంటింటి సర్వేను రెండు రోజుల నుండి ముమ్మరంగా చేపట్టారు తహసిల్దార్ సతీష్ కుమార్, ఎంపీడీవో అరుంధతి ఆధ్వర్యంలో టీం లుగా ఏర్పడి సర్వేలు చేపట్టారు. 3447 దరఖాస్తులు రాగా గ్రామాలలో ఇంటిం టికి వెళ్లి సర్వే చేపట్టారు. పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు రెవెన్యూ సిబ్బంది, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, కారోబార్లు తదితరులు సర్వే చేస్తు న్నారు. సోమవారం బుర్రకాయల గూడెంలో జరుగుతున్న సర్వేను ఎంపీడీవో అరుంధతి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నవీన్, ఫీల్డ్ అసిస్టెంట్ దూలం శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు దారుల ఇంటింటి పరిశీలన

నవతెలంగాణ -మహాముత్తారం



మహాముత్తారం మండలంలోని ములుగుపల్లి గ్రామ పంచాయతీలో గృహ లక్ష్మి పథకానికి ధరకాస్తు చేసుకున్న లబ్దిదారుల ఇంటింటి సర్వేతోపాటు ఇంటి స్థలాలను మండల స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు సోమవారం పరిశీలించారు. సర్పంచ్ దూలం మల్లయ్యగౌడ్, సిసి రాంబాబు, పంచాయతి కార్య దర్శి లక్ష్మి లబ్ధిదారులు పాల్గొన్నారు.

విస్తృతంగా ఇంటింటి సర్వే

నవతెలంగాణ-గోవిందరావుపేట



గృహ లక్ష్మి దరఖాస్తుదారుల ఇంటింటి సర్వే మండల వ్యాప్తంగా అధికారులు ముమ్మరంగా నిర్వహిస్తు న్నారు. సోమవారం మండల కేంద్రంలో ఎన్టీఆర్ కాల నీలో గృహలక్ష్మీ కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఇండ్లను ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి దేగల శంకర్‌తో కలిసి పరిశీలించారు. తహ సీల్దార్ అల్లం రాజకుమార్, ఆర్ఐ రవీందర్ కలిసి పస్రా గ్రామంలో దరఖాస్తు దారుల ఇంటింటి సర్వే నిర్వహించారు. సర్వే 80శాతం పూర్తయిందని దరఖా స్తుదారులు పూర్తిస్థాయిలో సహకరిస్తున్నారని అధికారులు తెలిపారు.

ఉన్నత శిఖరాలు అధిరోహించాలి : పుట్ట

నవతెలంగాణ-మల్హర్ రావు



విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పెద్దపల్లి జెడ్పీ చైర్మెన్ పుట్ట మధుకర్ ఆకాంక్షించారు. సోమవారం మండల కేంద్రమైన తాడిచెర్ల జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచితంగా బస్ పాస్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కోట గుళ్ళు గోశాలకు దానా బస్తాల వితరణ

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల గోశాల గోమాతలకు చిట్యాల మండలం గోపాలపురం గ్రామానికి చెందిన పోశాల రాజు, అనుష ల మేనల్లుడు కీ.శే చర్లపల్లి సుప్రజ కుమారుడు చర్లపల్లి గౌతమ్ పుట్టినరోజు సందర్భంగా అదేవిధంగా భూపాలపల్లి కి చెందిన శ్రీరామ్ తిరుపతి రమాదేవి దంపతుల కుమారుడు రోహిత్ పుట్టినరోజు సందర్భంగా దాన బస్తాలను గోశాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మునునూరు నరేష్ వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. గోశాలకు దాన బస్తాలను అందజేసిన దంపతులకు కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.



కేటికే ఓసీ-2 లో గద్దర్ సంతాప సభ

నవతెలంగాణ- కోల్‌బెల్ట్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కేటీకే ఓసి-2 గనిపై సోమవారం ప్రజా గాయకుడు గద్దర్ అభిమానులు, సింగరేణి కార్మికులు సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా అందరూ పూలమాలలతో గద్దర్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ గద్దర్ సాం స్కృతిక యోధునిగా, ప్రజా కళాకారునిగా, విప్లవ వాగ్గేయ కారునిగా ప్రజల ను చైతన్య పరిచిన గొప్ప వ్యక్తిని, తనకు వేరొకరు సాటి లేరని కొనియాడారు. గద్దర్ తెలంగాణ ఉద్యమంలో ముఖ్య భూమిక పోషించారని, అన్నివర్గాలు, శ్రామికుల కోసం పాటలు పాడి ప్రజా యుద్ధనౌకగా ప్రసిద్ధి చెందారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు ఏబూసి ఆగయ్య, మంద సంపత్, కరీముల్లా, కోడెపాక శంకర్, నారాయణ, బి సుదర్శన్, బి కుమారస్వామి, కృష్ణ, ప్రభాకర్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

సంఘం నాయకులు సదానందం

నవతెలంగాణ-చిట్యాల



గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని వారి సమస్యలను వెంటనే పరిష్కరిం చాలని గ్రామపంచాయతీ సంఘం చిట్యాల మండల కేంద్ర నాయకులు అంకం సదానందం ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు గత 30 రోజులకు పైన విధులకు హాజరు కాకుండా సమ్మె చేపట్టామని అనేక ఇబ్బం దులు ఎదుర్కొన్నామని చివరికి తమల్ని అరెస్టు చేయడం జరిగిందని అన్నారు సమ్మెబాట కొనసాగించినప్పటికీ ప్రభుత్వం తమ పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంభించిందని పేర్కొన్నారు. తమకు ప్రజలు ప్రజా సంఘాలు సంపూర్ణ మద్దతు తెలిపాయని తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిశీలించి తమకు న్యాయం చేయడం కోసం కృషి చేయాలని కోరారు. మంత్రి నెల రోజుల్లో పరిష్కారం చూపు తాననటే తాత్కాలిక సమ్మె నిరసన నిలిపివేసినట్టు తెలిపారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి ప్రభుత్వం పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని కోరారు. ఈ సందర్భంగా అంకం సదానందం మాట్లాడుతూ... 12 సంవత్సరాలుగా గ్రామపంచాయతీలు కార్మికులుగా పనిచేస్తూ ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం 8 గంటల వరకు పనిచేస్తున్నామని పేర్కొన్నారు. అయినా ప్రభుత్వం కార్మికులను గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రకటించిన అనేక స్వచ్ఛ పథకాలను తీసుకొని గ్రామాలను సుందరంగా తీర్చిదిద్ది, గ్రామపంచాయతీలను అభివృద్ధి పథంలో భాగస్వామ్యమైన కార్మిక సిబ్బందిపై ప్రభుత్వం స్పందించి పర్మినెంట్ చేసి తమ సమస్యలు పరిష్కరించాలని సిబ్బంది పక్షాన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

చిట్యాల మండల కేంద్రానికి నూతన గ్రామపంచాయతీ భవనం నిర్మించాలి

సర్పంచ్ పూర్ణచంద్రరావు

నవతెలంగాణ-చిట్యాల



మండల కేంద్రంలో ఉన్న గ్రామ పంచాయతీ శిథిలావస్థలో ఉందని దీనిని నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని మంజూరు చేయాలని ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్కు గ్రామ సర్పంచ్ ఇరుకు లపాటి పూర్ణచంద్రరావు విజ్ఞప్తి చేశారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఆయన నవ తెలంగాణతో మాట్లాడుతూ 30 ఏళ్ల క్రితం నిర్మించిన గ్రామపం చాయతీ శిథిలావస్థకు చేరుకుందని అన్నారు. వర్షానికి గోడల నుండి నీరు పంచాయతీ లోనికి ప్రవేశించి ఫైళ్లు బీరవాలు తడిచి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. విధులు నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ కార్యదర్శికి సిబ్బందికి వర్షాకా లంలో రూముల్లో ఉండాలంటే ఎక్కడ బిచ్చలు మీద పడతాయోనని భయాందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. గ్రామపంచాయతీలో కూర్చోవడానికి సరైన రూములు లేక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని అన్నారు. మండలంలోని అతిపెద్ద గ్రామపంచాయతీగా పేరు ఉన్న చిట్యాల గ్రామానికి నూతన హంగులతో భవన నిర్మాణాన్ని మంజూరు చేయాలని కోరారు. సంబంధిత జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే స్పందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు ఎవరైనా ఏవైనా దరఖాస్తులు ఇస్తే వాటిని భద్రపరి చాలంటే వర్షానికి ఎక్కడ తడుస్తాయని భయాం దోళన గురికావాల్సి వస్తుందన్నారు. సమావేశాన్ని ఏర్పాటు చేసుకుందామంటే సరైన గది లేదని ఉన్న వర్షానికి మొత్తం కురుస్తుందని తెలిపారు. కంప్యూ టర్ ఫైల్స్, సీసీ కెమెరాలు ఇటీవల కురిసిన భారీ వర్షం కారణంగా తడిసి తీవ్ర నష్టం జరిగిందని పేర్కొన్నారు. గోడలు తడిచి షార్ట్ సర్క్యూట్ అయ్యే ప్రమాదం కూడా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే నూతన భవనాన్ని మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మండల అధికారులకు ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు ఆయన తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన మంత్రి ఎర్రబెల్లి



నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తన స్వగృహంలో సోమవారం రాయపర్తి మండలం బీఆర్ఎస్ ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రిలీఫ్‌ఫండ్ నుండి మంజూరు అయిన రూ.47వేల విలువ కల చెక్కును శివరామపురం గ్రామానికి చెందిన మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్‌గౌడ్‌కు మండల పార్టీ నాయకులు సమక్షం లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అందజేశారు.

ఎంజేపీబీసీ గురుకులంలో ముగ్గురు ఉద్యోగులకు మెమోలు జారీ

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతి గురుకుల పాఠశాలలో జరిగిన సంఘటనపై బాధ్యులను చేస్తూ ముగ్గురికి మెమోలు జారీ చేసినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రాజ్కుమార్ తెలిపారు. పాఠశాలలో జరిగిన సంఘటనపై ఆర్ సి ఓ కు రిపోర్టు అందజేసినట్లు తెలిపారు. సంఘటనపై బాధ్యులుగా హౌస్ మాస్టర్ వీరన్న, హెచ్ఎస్‌సి ప్రేమలత, నైట్ వాచ్మెన్ సందీప్ లకు మెమోలు జారీ చేసినట్లు తెలిపారు. గాయపడిన విద్యార్థి అభిలాష్‌కు చికిత్స చేయించామని, అతని ఆరోగ్య పరిస్థితి కుదుటపడిందని, వారం రోజులు రెస్ట్ కోసం వాళ్ళ తల్లిదండ్రుల ఇంటికి పంపించినట్లు తెలిపారు.

ఘటనకు బాధ్యుడైన రేవంత్‌ను వారి ఇంటికి పంపించి వేసామని, అతనికి టిసి ఇచ్చి పంపించనున్నట్లు ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ తెలిపారు. విద్యార్థులపై ప్రత్యేక పర్యవేక్షణ చేపడుతున్నామని, తల్లిదండ్రులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని ప్రిన్సిపాల్ తెలిపారు.

పలువురిని పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి ఎర్రబెల్లి



నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో జనగామ జిల్లా దేవరుప్పుల మండల కామారెడ్డిగూడెం, గొల్లపల్లి, మన్‌పహాడ్, గ్రామాలకు చెందిన ఎంపిటిసి మహమ్మద్ జకీర్ హుస్సేన్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు.అలాగే కామారెడ్డిగూడెం కాంగ్రెస్ గ్రామపార్టీ అధ్యక్షుడు పులివంపుల భాస్కర్, యువజన నాయకుడు మహమ్మద్ మేహరు తదితరులు కాంగ్రెస్ పార్టీ కి రాజీనామా చేసి వరంగల్ జిల్లా పర్వతగిరిలో సోమవారం మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నివాస గృహం లో మంత్రి స్వయంగా గులాబీ కండువాకప్పి టిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ పార్టీలో వారికి సముచిత గౌరవం ఉంటుందన్నారు పార్టీఅభివృద్ధికి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడానికి కృషి చేయాలని వారికి సూచించారు. కాగా, టిఆర్ఎస్ పార్టీలో చేరిన ఎంపిటిసి జకీర్ మాట్లాడుతూ మంత్రి వర్యులు చేస్తున్న అభివద్ధి చూసి పార్టీలో చేరుతున్నాను. నన్ను నమ్ముకొని ఎంపిటిసి గా గెలిపించిన తన కార్యకర్తలకు, వారి కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, మంత్రి సహకారంతో అందించి వారిని ఆర్థికంగా బలోపేతం చేయడానికి కృషి చేస్తానని అన్నారు.

గొల్లకిష్టంపల్లి జీపీ భవన నిర్మాణానికి శంకుస్థాపన



నవతెలంగాణ-వేలేరు

మండలంలోని నూతన గ్రామపంచాయతీ గొల్లకిష్టంపల్లి జీపీ భవన నిర్మాణానికి గ్రామ సర్పంచ్ సందెల పరమేశ్వరి ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తున్న కార్యక్రమంలో భాగంగా నూతన మండలంగా వేలేరు ఆవిర్భవించిందన్నారు. శరవేగంగా వేలేరు మండలం అభివద్ధి చెందుతుందని గతంలో రూ.25 కోట్లలతో రహదారులు నిర్మించుకున్నామ న్నా రు. ఇంకా అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ఎన్నికల సమీపిస్తున్న వేళ మరొకమారు సీఎం కేసీఆర్ రూ.12.25 కోట్లు కుడా నిధులు మంజూరు చేసారన్నారు. కుడా పరిధిలో వేలేరు తో పాటు ఐదు మండలాలు వస్తాయని ప్రతి గ్రామానికి రూ.10 లక్షలతో సిసి రోడ్లు నిర్మించడానికి ఇట్టి నిధులు కేటాయించబడ్డాయన్నారు. గ్రామాలలో మిగిలిపోయిన సిసిరోడ్ల నిర్మాణానికి ఇట్టి రూ.10లక్షలు వినియోగించుకోవచ్చని తెలిపారు. బిఆర్ఎస్ తోటే రాష్ట్ర అభివద్ధి సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ చాడ సరిత, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కాయిత మాధవరెడ్డి, కోఆప్షన్ జానీ, ఎంపీడీవో లక్ష్మీప్రసన్న, ఎంపిఓ విమల, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు నర్సింగరావు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధనకు సహకరించాలి



నవతెలంగాణ-మట్టెవాడ

ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలనే డిమాండ్తో పోరాటాలు చేస్తున్న ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో లక్ష్యసాధన కోసం అన్ని ప్రధాన రాజకీయ అధ్యక్షులతో పాటు ప్రముఖ నాయకులను కలుస్తూ ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధన కోసం మద్దతు కూడా గడుతున్న తరుణంలో ఆదివారం ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి అన్నిజిల్లాల నాయకులు రాష్ట్ర నాయకత్వం అధ్యక్షతన ఆదివారం భారతీయ జనతా పార్టీ ఎలక్షన్ కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్‌ను హుజురాబాద్ క్యాంపు కార్యాలయంలో కలిసి మెమోరండం అందజేసి ఆర్యవైశ్య ప్రత్యేక కార్పొరేషన్ సాధన కోసం సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ బిజెపి పార్టీ తరపున ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధన కోసం తన వంతుకృషి చేస్తానని రాబోయే ఎన్నికల మేనిఫెస్టోలో కచ్చితంగా ఆర్యవైశ్య కార్పొరేషన్ అంశం చేరుస్తామనిహామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు బొద్దుకూరి కిరణ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి కైలాసనవీన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగమల్ల శ్యామ్ ప్రసాద్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు గుండా ప్రభాకర్‌గుప్తా, యువజన కార్యదర్శి చీదర అబిషేక్, హుజురాబాద్ బిజెపి పట్టణ అధ్యక్షుడు గంగిశెట్టి రాజు, మంచిర్యాల జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చేనేత పరిశ్రమను కాపాడుకోవాలి



నవతెలంగాణ-శాయంపేట

ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను ధరించి చేనేత పరిశ్రమలు కాపాడుకోవాలని పరకాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంతోష్ అన్నారు. చేనేత వారోత్సవాలను పురస్కరించుకొని సోమవారం మండల కేంద్రంలోని చేనేత సొసైటీని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఉపాధ్యాయ బందం సందర్శించి కార్మికులతో మాట్లాడారు. వస్త్రఉత్పత్తిని ప్రత్యక్షంగా వీక్షించారు. నూలు దారం నుండి వస్త్రాలు ఎలా తయారవుతున్నాయో విద్యార్థులకు విశదీకరించారు. అనంతరం చేనేత సొసైటీ నుండి ప్లేకార్డులతో బస్టాండ్ కూడలి వరకు చేనేత వస్త్రాలను ధరించాలని, పరిశ్రమలను కాపాడాలని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ చేనేత వస్త్రాలకు అధిక ధరఉండడం, మా ర్కెట్లో డిమాండ్ తగ్గిపోవడంతో, చేనేత కార్మికులకు ఉపాధిలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరు చేనేత వస్త్రాలు ధరించి కార్మికులకు ఉపాధి కల్పించాలని కోరారు. రెడీమేడ్ వస్త్రాల మోజులో పడి చేనేత వస్త్రాలపై చిన్న చూపు చూడవద్దనికోరారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు డాక్టర్ నవీన్, ఓదేలు, రవికుమార్, అనిల్ కుమార్, రాజయ్య, అశోక్ కుమార్, అరుణ, ఇందిర, సుష్మిత, స్వప్న, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయుల భర్తీకి ఇంటర్వ్యూలు

పర్వతగిరి : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయుల భర్తీ కోసం ఈ నెల 16న ఇంటర్వ్యూ లు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ పి. శ్రీదేవి ఒక ప్రకటనలో తెలిపారు. పిజిటీ ఎకనామిక్స్,పి జి టి కామర్స్,టి జి టి ఇంగ్లీష్,టి జి టిహిందీ సబ్జెక్ట్ లను బోధించుటకుగాను ఇంటర్వ్యూ లు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో బుధవారం ఉదయం 10 గంటల వరకు పాఠశాలకు హాజరు కావాలని తెలిపారు.

పశ్చిమ నియోజకవర్గ ప్రజలే నా బలగం

నేను చేసిన అభివద్ధి పనులే మళ్లీ నన్ను గెలిపిస్తాయి

కాంగ్రెస్, బీజేపీ నాయకులకు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదు

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, ప్రభుత్వచీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్





నవతెలంగాణ-హనుమకొండ

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ప్రజలే నా బలం నా బలగం నేను చేసిన అభివద్ధి పనులే మళ్లీ నన్ను పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిపిస్తాయని ప్రభుత్వ చీఫ్‌విప్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్ ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 'నవతెలంగాణ ' తో ఆయన ముచ్చటించారు.

పశ్చిమలో పాగా వేసేది మళ్లీ నేనే...

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం అభివద్ధి కోసం నేను రేయింబవళ్లు కష్టపడుతున్నానని నియోజకవర్గ ప్రజలే నా బలం నా బలగం అని రాబోయే ఎన్నికల్లో కూడ వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి నేనుచేసిన అభివృద్ధి పనులే మళ్లీ నన్ను గెలిపిస్తాయని దాస్యం వినయ్ భాస్కర్ స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని ప్రతి కుటుంబానికి ఆపదవస్తే నేనే ఆదుకుంటానని గత కరోనా సమయంలోను, ఎప్పుడు వరదలు వచ్చినా నేను 24గంటలు వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించడానికి వారి కుటుంబ సభ్యుడిగా ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ నియోజక వర్గాన్ని కంటికిరెప్పలా కాపాడుకుంటున్నానని అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో టిఆర్ఎస్ ఎమ్మెల్యేగా గత 2009 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో జరిగిన ఉప ఎన్నికల నుండి తెలంగాణ ఆవిర్భవించిన తర్వాత 2019 వరకు అప్రతిహితంగా మూడుసార్లు హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా ప్రజల ఆశీర్వాదంతో గెలుస్తున్నానని సీఎం కేసీఆర్‌తో పాటు టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహకారంతో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధిపథంలో ముందుకు నడిపిస్తున్నానని స్పష్టం చేశారు. 2014-15లో సీఎం కార్యాలయం ఇన్చార్జిగా పార్లమెంటరీ సెక్రటరీగా ప్రస్తుతం ప్రభుత్వ చీఫ్‌విప్‌గా కొనసాగుతున్నానని రాబోయే ఎన్నికల్లో కూడా ముమ్మాటికి నేనే గెలుస్తానని ప్రజలు నన్ను మరోసారి ఆశీర్వదించి గెలి పిస్తే నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అగ్రగామిగా నిలబెడతానని హామీఇచ్చారు.

అభివృద్ధి పథంలో పశ్చిమ నియోజకవర్గం...

మార్చి 2023 వరకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా అమత్ సి బి ఎఫ్ సీఎం అస్యూరెన్స్ జనరల్ ఫండ్స్, గ్రాంట్ ఇన్ హెడ్ హడ్కో ఎంపి లాండ్స్ ,మరియు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ స్మార్ట్ సిటీ 15వ ఫైనాన్స్ కమిషన్ ద్వారా మొత్తము 3838 పనులు 522.78 కోట్లు, రోడ్లు మరియు భవనాలు హౌసింగ్ డిఎంఎఫ్టి కోడ్స్ ఎస్ ఆర్ నాన్ ప్లాన్ ఎం డి ఆర్ ప్లాన్ ఎమ్మెల్యే క్యాంప్ కం రెసడెన్స్ఐడిఓసిస్ ద్వారా 14 పనులు 259.2 కోట్లు, ఎస్ హెచ్ మరియు ఐబి మిషన్ కాకతీయ. స్మార్ట్ సిటీ ద్వారా మొత్తం పది పనులు 80.7 కోట్లు, బీసీ వెల్ఫేర్ సిబిఎఫ్ సిడిపిసి ఎంఎ డిసబుల్ వెల్ఫేర్, హయ్యర్ ఎడ్యుకేషన్ , ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఎంపీ లాడ్స్ ద్వారా మొత్తము 482 పనులు 52. 24 కోట్లు, టిఎస్ఎంఐడిసి ఆరోగ్యశ్రీ సిబిఎఫ్ సీఈవో ఈహెచ్ఎస్, జేహెచ్ఎస్ డిపాజిట్ వర్క్స్ ఎంసీఏ వర్క్స్ మొత్తము 51 పనులకు గాను 98.77 కోట్లు, మిషన్ భగీరథ ద్వారా అమృత్ పథకం 120.46 కిలోమీటర్లు 455 కోట్లు, కూడా అభివృద్ధి పనుల ద్వారా 230.97 కోట్లు, ఎస్-ఎస్ఏ పంచాయతీరాజ్ మొత్తము 417 పనులు 249.97 కోట్లు, ఎండోమెంట్ ఫారెస్ట్ సకల ద్వారా 34 పనులు 21.50 కోట్లు మొత్తము అభివృద్ధి పనుల ద్వారా 1794.13 కోట్లు ఖర్చు చేశామని వివరించారు.

సంక్షేమ రంగం

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లో సంక్షేమ అభివద్ధి కార్యక్రమాల ద్వారా రైతు బంధు మరియు రైతు భీమా మొత్తము 18,245 రైతులకు1807 చెక్కుల ద్వారా 100. 91 కోట్లు, మార్క్ఫెడ్ ద్వారా డిఏపి కాంప్లెక్స్ యూరియా ఏంఓపి ఫర్టిలైజర్స్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా 5.89 కోట్లు, సీఎం రిలీఫ్ ఫండ్స్ మొత్తము 1498 పేషెంట్లకు 12.88 కోట్లు, డిఆర్‌డిఎ పెన్షన్లు మొత్తము లబ్దిదారులు 18,970 మందికి 216.96 కోట్లు, రెవెన్యూ శాఖ ద్వారా కల్యాణ లక్ష్మి లబ్దిదా రులు 1703 మంది, షాదీముబారక్ 263 మందుకి 27.6 కోట్లు, మత్స్యకా రుల కు వాహనాలు 164 మందికి 1.07కోట్లు, సర్వశిక్ష అభియాన్ ద్వారా యూని ఫాంలో పుస్తకాలు ఆరోగ్యం, మధ్యాహ్న భోజనం పథకం ద్వారా 14.20 కోట్లు, హార్టికల్చర్ ద్వారా 484మంది లబ్దిదారులు 1.04 కోట్లు, ట్రైబల్ వెల్ఫేర్ శాఖ ద్వా రా 43, 895 లబ్దిదారులకు 103.39 కోట్లు, మైనారిటీ వెల్ఫేర్ శాఖ ద్వారా 909 లబ్దిదారులకు 0.90 కోట్లు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా బతుక మ్మ చీరలు 383679 స్త్రీలకు12.29 కోట్లు, మెప్మా ద్వారా స్వయం సహాయక బృందాలకు, 9,624 గ్రూపులకు 443.56 కోట్లు, టీఎస్ ఎన్పీడీసీఎల్ ద్వారా ట్రాన్స్ఫార్మర్ల మరమ్మతులు, కొత్త స్తంభాలగాను 125 కోట్లు, ఎస్సీ వెల్ఫేర్ , మెయిల్స్ ప్రోగ్రాం ద్వారా 72500 మంది విద్యార్థులు 112 లబ్దిదారులకు 145.64 కోట్లు మొత్తము 1337.97 కోట్లు మొత్తం అభివృద్ధి సంక్షేమం కార్యక్రమాలద్వారా రూ.3132. 10కోట్లు ఖర్చు చేసి అభివృద్ధి పథంలో కొనసాగిస్తున్నామని తెలిపారు.

కాంగ్రెస్, బీజేపీ నాయకులకు ఓట్లు అడిగే నైతిక లేదు

జిల్లాలో ప్రధాన ప్రతిపక్ష పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ నాయకులకు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని ప్రధానంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెలంగాణకు గాని వరంగల్‌గాని చేసిందేమీ లేదని పైగా పనిచేస్తున్న ప్రభుత్వానికి కాళ్లలో కట్టెలు పెడుతున్నారని ధ్వజమెత్తారు. విభజన హక్కు చట్టం ప్రకారం తెలంగాణకు రావలసిన ప్రధానమైన మూడు డిమాండ్లు వరంగల్ కు ముడిపడి ఉన్నాయని అందులో ప్రధానంగా కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ములుగులో గిరిజన యూనివర్సిటీ బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఈ మూడు ప్రధాన డిమాండ్లు కేంద్ర ప్రభుత్వం నెరవేర్చకుండా మళ్ళీ ఓట్లు అడిగే ముఖం లేదని స్పష్టం చేశారు. ఇక జాతీయ పార్టీ అంటున్న కాంగ్రెస్ పార్టీ కేంద్రంలోని బిజెపి పార్టీని పల్లెత్తు మాట అనకుండా కేవలం రాష్ట్రంలో మాత్రం కేసీఆర్ ను తన కుటుంబ సభ్యులను వ్యక్తిగతంగా దూషిస్తూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నవ్వుల పాలవుతుందని ఏది ఏమైనా రాబోయే ఎన్నికల్లో వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మొత్తం స్థానాలు బిఆర్ఎస్ పార్టీ గెలుచుకుంటుందని దాస్యం వినయ్ భాస్కర్ ధీమా చేశారు.

సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు

ఇద్దరు వ్యక్తులు అరెస్టు..రిమాండ్ తరలింపు : ఏసీపీ కిషోర్ కుమార్



నవతెలంగాణ-ఆత్మకూర్

సోషల్ మీడియంలో తప్పుడు ప్రచారం చేస్తే కఠినచర్యలు తప్పవని పరకాల ఏసీపీ కిషోర్ కుమార్ హెచ్చరించారు. సోమవారం ఆత్మకూరు పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఏసీపీ కిషోర్‌కుమార్ మాట్లాడుతూ పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిపై తప్పుడు ప్రచారంతోపాటు, మనోభావాలను కించపర్చే విధంగా జన్ను సంతోషను ప్రోత్సహించి, ఆమెతో వీడియోరికార్డులను చేసి, సోషల్ మీడియాలో ప్రచారం చేయించిన ఆత్మకూరు మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజులను సోమవారం ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు పరకాల ఏసీపీ కిషోర్ కుమార్ తెలిపారు. జన్ను సంతోష సర్వే నెంబర్ 791 భూమిపై 1962 సంవత్సరంలో రకం కట్టిన రశీదు తీసుకవచ్చి అట్టి భూమి నాదేనని పేర్కొన్నారు. అట్టి రశీదుతీసుకోని విచారణ చేయగా అట్టిభూమి గూడెప్పాడ్ శివారులోని చెరువుశిఖం అని తేలిందని ఎలాంటి డాక్యు మెంట్స్ లేవన్నారు. ఎమ్మెల్యే చల్లాధర్మారెడ్డి గూడెప్పాడ్ శివారులో 806, 807 సర్వేనెంబర్లో 18గుంటల భూమి కోనుగోలు చేశారన్నారు. గతనెలలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కొనుగోలు చేసిన భూమి వద్దకు సంతోష, మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజుతోపాటు మరోకొంత మంది కలిసి వెళ్లిచుట్టూ ఉన్న కనీలను పీకి వేసినట్లు చెప్పారు.

ఈభూమి ఎవరిది అని రెవెన్యూ కార్యాలయంలో విచారణ చేయగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి దేనని తెలిసిందన్నారు. జన్ను సంతోషను ప్రోత్సహించి ఇష్టాను సారంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మనోభావాలను కించే పర్చివిధంగా సోషల్ మీడియంలో ప్రచారం చేయించిన పర్వతగిరి రాజులపై పెంచికలపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ మందపల్లి సంజీవయ్య ఎమ్మెల్యేకు విరుద్ధంగా సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేయించారని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

ఈ ఫిర్యాదు మేరకు జన్ను సంతోష, మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజును టాస్క్ ఫోర్స్ పోలీసులతో విచారణ చేయించగా నిజనిజాలు బయట పడ్డాయన్నారు. వీరి ఇద్దరితోపాటు, మరో కొంత మంది ఉన్నారన్నారు. వారిని కూడా త్వరలోనే విచారణ చేస్తామన్నారు. ఇద్దరిపై ఆరు కేసులు నమోదు చేశామన్నారు. అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించామన్నారు. ఈసమావేశంలో సిఐ రవిరాజు,ఎస్సై ప్రసాద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆయుష్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు మంద శ్యామ్



నవతెలంగాణ-కాశిబుగ్గ

గత పదిరోజులుగా సమ్మె చేస్తున్న ఆయుష్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని బీఎస్పీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు మంద శ్యామ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వరంగల్ నగరంలోని ఆయుష్ కళాశాల వద్ద విద్యార్థులు చేస్తున్న సమ్మెకు సోమవారం బీఎస్పీ నాయకులు సంఘీభావం ప్రకటించారు. ఈసందర్భంగా మంద శ్యామ్ మాట్లాడుతూ 2014 నుండి ఇప్పటివరకు ఆయుష్ విద్యార్థులకు స్టైపెండ్ పెంచకుండా వైద్య విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి హౌస్ సర్జన్ విద్యార్థులకు రూ.10,500 నుండి 25 వేల వరకు, పీజీ విద్యార్థులకు రూ.23 వేల నుండి రూ.55 వేల వరకు స్టైఫండ్‌పెంచాలని డిమాండ్ చేశారు. ఆయుష్ విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని లేనియెడల అసెంబ్లీని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో బిఎస్పి నాయకులు జన్ను అనిల్, రాజేశ్వరి, సోమ లక్ష్మి, మహేందర్, పుష్ప, లయ, నీలిమ, శ్రీకాంత్, రాజు, చంటి, లోకేష్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

గ్రేటర్ వరంగల్ 55 వ డివిజన్ భీమారం గ్రామానికి చెందిన సంగాల జగన్ సీఎంఆర్ఎఫ్ నుండి మంజూరైన రూ.1లక్ష, జక్కుల దూడ య్య మంజూరైన రూ.16 వేల చెక్కును వారి ఇళ్లకువెళ్ళి స్వయంగా లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే అరూరి రమేష్ అందిచారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్,జక్కుల రజిత, వెంకటేశ్వర్లు, డివిజన్ ప్రెసిడెంట్ అటికం రవీందర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌ను కలిసిన సర్పంచ్

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట మండల తహశీల్దార్‌గా ఇటీవల పదవీ బాధ్యతలు చెపట్టిన జి.శుభాషిణిని సోమవారం పత్తిపాక సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి, బండ జయపాల్‌రెడ్డి, గంట శ్యాంసుందర్‌రెడ్డి, పసుల ప్రవీణ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియ జేశారు.



భవిష్యత్ తరాలకు దిక్సూచి బుద్ధభవన్

బుద్ధ భవన నిర్మాణానికి రూ.50 లక్షలు మంజూరు

ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనంకొండ కుమార్‌పల్లిలో గల భగవాన్ బుద్ధభవన్ పున నిర్మాణ సమీక్ష సమావేశంలో వినయ్ భాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ బుద్ధ భవనను పవిత్రంగా, ప్రజ శ్రమదానంతోని, కలిసిక ట్టుగా, ఐక్యతతోనే నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు. అందుకే ఇప్పటి వరకు చెక్కు చెదరలేదని, అందరిలో ఐక్యత ప్రేమ భవిష్యత్ తరాలకు అండగా బుద్ధభవన్ను తీర్చిదిద్దినటువంటి మహనీయులు బీఆర్ భగవాన్దాస్ అంబేద్కర్ ఆలోచన విధానంతో ఈ ప్రాంతంలోని అనేక మంది యువతీ యువకులకు ఉద్యోగు ఉపాధి అవకాశాలను కల్పించిన ఈ బుద్ధభవ న్ అన్నారు. ఇక్కడ అనేక మందికి క్రీడలు, వయోజన విద్యఉపాధి అవకాశాల కోసం వసతి కల్పించి ఎంతగానో తోడ్పడ్డారన్నారు. బుద్ధభవన్ పునర్నిర్మాణం చేపట్టే విధంగా ఇక్కడికి వచ్చానని అన్నారు. పాత జ్ఞాపకాలను నెమరు వేసుకునేలా పొందు పరచాల న్నారు. పునర్నిర్మాణ కమిటీ, అభివృద్ధి కమిటీ పనిచేయాలన్నారు. ఇవేకాకుండా యూత్ కమిటీ, మహిళా కమిటీ కోసంకూడా నిర్మాణం చేపడతామ ని తెలిపా రు రాబోయే తరానికి ఆదర్శంగా ఉండే విధంగా నిర్మాణం చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్.లెనిన్, డాక్టర్ కార్పొరేటర్లు బైరి లక్ష్మి పోతుల శ్రీమాన్, మామిళ్ల రాజు, అంబేద్కర్, సారయ్య, గోకారపు శ్యామ్, సిపిఎం జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాములు, బుద్ధ భవన్‌కమిటీ, నాయకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా యుద్ధనౌక గద్దర్‌కు టీడీపీ నాయకుల ఘననివాళి





నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రజా యుద్ధనౌక విప్లవకారుడు బహుజన పోరాట యోధుడు గద్దర్ సంతాపసభ టీడీపీ గిరిజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు రామావత్ నరేష్ నాయక్ ఆధ్వర్యంలో ప్రకాష్‌రెడ్డి పేట, రామారావు, కాలనీ లష్కర్‌బజార్‌కాలనీలో సంతాప సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ రాష్ట్ర నాయకులు హాజరయ్యారు. గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి సంతాపం తెలియజేసి మౌనంపాటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ ఉద్యమంలో గద్దర్ సేవలు, కృషి మరువలేనిది అని, తెలంగాణ ఉద్యమకారుడైన గద్దర్ తన గొంతును ఆయుధంగా మార్చి తెలంగాణ ప్రజలను చైతన్య పర్చి ఉద్యమకారులకు ఆదర్శం నిలిచారన్నారు. అలాంటి మహనీయుడు గద్దర్ ఈ రోజు మనమధ్య లేక పోవడం చాలా బాధాకరమన్నారు. పాటల రూపంలో నువ్వు ప్రజల గుండెల్లో చిరకాలం జీవించే ఉన్నావ్ గద్దరన్న అని వారికి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కార్యనిర్వాక కార్యదర్శి హన్మకొండ సాంబయ్య, రాష్ట్ర కార్యదర్శి షేక్ బాబా ఖాదర్ అలీ, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బైరా పాక ప్రభాకర్, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు ఎలుగు వెంకటేశ్వర్లు, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి నాగవెల్లి సురేష్, తెలుగుదేశం పార్టీ పార్లమెంటు ఉపాధ్యక్షులు జీఎల్ శ్రీధర్, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి నల్లకుంట రవికుమార్, వర్ధన్నపేట టిడిపి ఇన్చార్జి చాడా మరియా, సురేఖ, ఉమ్మడి వాణిజ్య సెల్ మాజీ అధ్యక్షులు వెలగందల రవీందర్ గుప్తా, తెలుగుదేశం పార్టీ వరంగల్ పార్లమెంట్ కార్యాలయం కార్యదర్శి పిట్టల శ్రీనివాస్ ముదిరాజ్, గోవిందు, విజయ, పాలరావు, చందు, సునీత, దినేష్, శ్రీనివాస్, వెంకట్, నరసింహ, కాజా, విజయ్, రామకృష్ణ, మోహన్, పెద్ద ఎత్తున కాలనీవాసులు పాల్గొన్నారు.

పేదల కోసం నిరంతరం శ్రమించిన యోధుడు గద్దర్

భీమదేవరపల్లి : పేద ప్రజల కోసం నిరంతరం శ్రమించిన గొప్ప యోధుడు గద్దర్ అని తెలంగాణ జేఏసీ చైర్మన్ దేగల సారయ్య అన్నారు మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద గద్దర్ సంస్మరణ సభ గురువారం జరిగింది ఈ సందర్భంగా పలువురు నాయకులు గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు గద్దర్ తన జీవితమంతా బడుగు బలహీన వర్గాల కోసం పనిచేశారన్నారు తెలంగాణ ఉద్యమం గద్దర్ తోనే ఊపందుకున్నదని అన్నారు ఆయన లేని లోటు సమాజానికి తీరనిది అని అన్నారు ఈ కార్యక్రమంలో జడ్పీటిసి వంగ రవి ఎంపీపీ జక్కుల అనిత రమేష్ నాయకులు డాక్టర్ ఎదులాపురం తిరుపతి కండి చక్రపాణి మాట్ల వెంకటస్వామి పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE Ist ADDL. JUNIOR CIVIL JUDGE AT HANAMKONDA

O.S.No. 235 OF 2023

BETWEEN:

1. Talla Srivani.
2. Talla Raghavendra.
3. Talla Ram Charan.

...Plaintiffs

AND

1. Whom so ever concern.
2. O/o.: The Divisional Railway Manager.
3. Revenue Divisional Officer, Bhoiguda, Hyderabad.
4. District Collector, Hanamkonda.

...Defendants.

To,
Whom So Ever Concern.

NOTICE

The above said plaintiffs are the legal heirs of the Talla Santhosh Kumar, as wife and sons. The said Talla Santhosh kumar was missing from 2008.(If any person is not found in any means for seven years is considered as died). The plaintiffs are only the legal heirs of the Talla Santhosh Kumar. So the plaintiffs hereby approached the Hon'ble Ist Addl. Junior Civil Judge, Hanamkonda to declare the Talla Santhosh Kumar as Died and declare the plaintiffs as the legal heirs of the Talla Santhosh Kumar. The case is posted on 18.09.2023. In case of any claims/ objections, kindly appear before the Hon'ble Ist Addl. Junior Civil Judge, Hanamkonda at 10.30 am.

// BY COURT ORDER//

Dr. K. GOPIKA RANI
Advocate.
B.A, LLM, Ph.D.
HANAMKONDA.
Ph.: 6281491106

కొమ్మూరిని కలిసిన కాంగ్రెస్ కౌన్సిలర్లు



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా నియమించబడిన మాజీ శాసనసభ్యులు, పీసీసీ సభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డిని సోమవారం హైదరాబాదులోని ఆయన నివాసంలో పార్టీకి చెందిన పలువురు జనగామ మున్సిపల్ కౌన్సిలర్లు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. డీసీసీ అధ్యక్షులను కలిసిన వారిలో 24వ వార్డు కౌన్సిలర్ మున్సిపల్ పార్టీ ఫ్లోర్ లీడర్ గంగరబోయిన మల్లేశం, 22వ వార్డు కౌన్సిలర్ బాల్నే ఆంజనేయులు, 1వ వార్డు కౌన్సిలర్ రామగళ్ళ అరుణ విజయ్ కుమార్, 4వ వార్డ్ కౌన్సిలర్ మంత్రి సుమలత శ్రీశైలం, 6వ వార్డు కౌన్సిలర్ వంగాల కళ్యాణి మల్లారెడ్డి, 9వ వార్డ్ కౌన్సిలర్ ముస్తాల చందర్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా తనను కలిసిన కౌన్సిలర్లతో జిల్లా పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో పార్టీని గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

నిస్వార్థ సేవకు నిదర్శనం హోంగార్డుల విధులు

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



నవతెలంగాణ-మహబూబాబాద్

సుదీర్ఘకాలం పోలీస్ డిపార్ట్మెంట్‌కు సేవలందించి పదవీ విరమణ పొందిన హోంగార్డు సీ.హెచ్ లక్ష్మి నారాయణని మహబూబాబాద్ జిల్లా ఎస్పీశరత్ చంద్ర పవార్ శాలువా పూలదండతో సన్మానించారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్లో హెూంగార్డుల పాత్ర కీలకమని, హెూంగార్డులు విధులు నిర్వహించడం నిస్వార్థ సేవకు నిదర్శనమని పేర్కొన్నారు. పూలమాల, శాలువాతో సత్కరించి బహుమతిని అందజేశారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని హెూంగార్డులు తమ శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ జోగుల చెన్నయ్య, ఏ.అర్ డిఎస్పీ విజయ్ ప్రతాప్, అర్.ఐ భాస్కర్, అర్.ఎస్.ఐ పుల్లరావు తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణులకు ప్రత్యేక ట్రస్ట్ ఏర్పాటు చేయాలి

పీఏసీఎస్ చైర్మన్ హరి ప్రసాద్



నవతెలంగాణ-తొర్రూరు

రాష్ట్రంలో బ్రాహ్మణులకు ట్రస్ట్ ఏర్పాటు చేయడం ద్వారా పేద బ్రాహ్మణులను ఆదుకునేందుకు దోహదపడుతుందని బ్రాహ్మణ సంఘం నాయకులు, పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్ అన్నారు. సోమవారం తొర్రూరులో జరిగిన పాలకుర్తి నియోజకవర్గం బ్రాహ్మణ సంఘం సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ట్రస్టు ఏర్పాటు చేయడం ద్వారా బ్రాహ్మణులకు సహకారంగా ఉంటుందని ఆయన కోరారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ అఫీషియల్ ప్రొఫెషనల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వింజమూరి సుధాకర్ మాట్లాడుతూ ఒకప్పుడు రాజకీయాలలో బ్రాహ్మణులు ఆధిపత్యంలో ఉండేవారని నేడు ఒకరు ఇద్దరు మాత్రమే రాజకీయాలలో రాణిస్తున్నారనారు.కేవలం రాజకీయ నాయకులు బ్రాహ్మణులను ఒక సామాన్య కార్యకర్తగా సలహాలు సూచనలకు మాత్రమే అన్ని పార్టీల రాజకీయ నాయకులు ఉపయోగించుకుంటున్నారని తెలిపారు. ఇప్పటికైనా రాబోయే ఎన్నికలలో అన్ని పార్టీల నుండి బ్రాహ్మణ జనాభా ప్రాతిపదికన ఉత్సాహం ఉన్నవాళ్లకు టికెట్లు కేటాయించాలని కోరారు. అందులో పాలకుర్తి నియోజకవర్గం నుండి కూడా ఆశిస్తున్నా మన్నారు. బ్రాహ్మణులను చిన్నచూపు చూసే రాజకీయ పార్టీలను మనగడలోకి రాకుండా చూడాలన్నారు. తమ్మెర విశ్వేశ్వరరావు మాట్లాడుతూ బ్రాహ్మణులు నామినేటెడ్ పోస్టుల్లో కానీ, దేవస్థాన కమిటీ చైర్మన్, మార్కెట్ కమిటీ చైర్మన్, మున్సిపాలిటీ కౌన్సిలర్ వార్డు మెంబర్స్ కూడా లేరని ఆవేదన వ్యక్తం చేశారు. తొరూరు పట్టణంలోని అమ్మాపురంలో రోడ్‌లో గల వేణుగోపాలస్వామి దేవాలయమునకు చెందిన భూమిని తొర్రూరు మున్సిపాలిటీ వారు అంగడి, గోశాల నిర్వహణ కొరకు ఉపయోగించుకుంటున్నారని, దేవాలయంనకు రావలసిన రుసుములు చెల్లించుటలేదని ఆరోపించారు. కావున దేవాలయ నిర్వహణ కొరకు ఆర్థికపరమైన ఇబ్బందులు కలుగుచున్నవని ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి భూమిని అన్యాక్రాంతం కాకుండా చూడాలని కోరారు. దేవాలయ భూములకు రైతుబంధు, కౌలుకు సంబంధించిన ఎలాంటి ఆదాయం దేవాలయమునకు అందటం లేదని, ధూప, దీప, నైవేద్య స్కీములు లేనందున నిత్య నైవేద్యములు కైంకర్యముల నిర్వహణకు ఆర్థికపరమైనటువంటి సమస్యలు ఎదురవుతున్నాయని, ధూప, దీప, నైవేద్య స్కీము బ్రాహ్మణ కమ్యూనిటీ సర్టిఫికెట్ ఉన్న వారికి మాత్రమే కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోపాలకుర్తి మండలంలోని బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగు నవీన్ శర్మ, గంగు శ్రావణ్ శర్మ, గంగు రఘు శర్మ, ఓలేటి వెంకటాచార్యులు, ఓలేటి లక్ష్మణాచార్యులు, కొల్లావజ్జల రమేష్, రాము, రాంబాబు, నర్సింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల అరెస్ట్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

వరంగల్ కార్పొరేషన్ ముట్టడికి ఆ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేందర్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం తెల్లవారుజామున జనగామ కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్, ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి మేడ శ్రీనివాస్, ఓబీసీ సెల్ రాష్ట్ర కో కన్వీనర్ చింతకింది మల్లేష్, మండల పార్టీ అధ్యక్షులు మహేందర్రెడ్డి, మరిగడి ఎంపీటీసీ శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి నోముల రాజు, ఉపాధ్యక్షుడు మహేష్, యువజన కాంగ్రెస్ నాయకులు పులిగిల్ల మహేష్ తదితరులు ఉన్నారు.

విజయవంతంగా మహాత్మా గాంధీ చలనచిత్ర ప్రదర్శన

విద్యార్థులతో కలిసి తిలకించిన కలెక్టర్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు చేపట్టిన మహాత్మా గాంధీ చలనచిత్ర ప్రదర్శన సోమవారం విజయవంతంగా జరిగింది. స్థానిక కృష్ణ కళామందిర్ థియేటర్లో కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య విద్యార్థులతో కలిసి చిత్రాన్ని తిలకించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈరోజు నుండి 24వ తేదీ వరకు మహాత్మా గాంధీ చలనచిత్ర ప్రదర్శన ఉంటుందని, జిల్లాలోని ఐదు థియేటర్లలో ప్రత్యేక షోలు ప్రదర్శించడం జరుగుతుందని, మొదటి రోజు జనగామ దేవి థియేటర్లో 703 మంది విద్యార్థులు, స్వర్ణ కళామందిర్లో 458, కృష్ణ కళామందిర్లో 570 ఉంది విద్యార్థులు, స్టేషన్ ఘన్పూర్‌లోని మహాలక్ష్మి థియేటర్లో 275, పాలకుర్తిలోని ప్రియా థియేటర్లో 430, మొత్తం జిల్లా వ్యాప్తంగా 2436 మంది విద్యార్థులు ఈ చిత్రాన్ని తిలకించినట్లు ఆయన చెప్పారు. చిత్ర ప్రదర్శన జరుగుతున్న సందర్భంలో సంబంధిత థియేటర్లో ప్రత్యేక అధికారులను నియమించి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన చెప్పారు. ఈ చిత్ర ప్రదర్శన కార్యక్రమంలో జనగామ ఆర్డీవో మురళీకృష్ణ, డీఈవో రాము, సిపిఓ ఇస్మాయిల్, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, అసిస్టెంట్ సెక్రటరీ రామరాజు, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదు దారులకు న్యాయం చేయాలి

ఎస్పీ శరత్ చంద్ర పవార్



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఎస్పి వివిధ మండలాల నుంచి వచ్చిన బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించి సంభందిత అధికారులకు సూచించారు. ప్రతి రోజు ప్రజావాణి కార్యక్రమం ఉంటుందని బాధితులు నుండి ఫిర్యాదులు స్వీకరించేందుకు ఉదయం 11:00 నుండి 2 వరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో అందుబాటులో ఉంటానని ఎస్పి తెలిపారు. ప్రజల రక్షణ కోసమే అనునిత్యం పోలీసులు పనిచేస్తున్నారని, సమస్యలు పరిష్కరించడంలో పోలీసులు ముందుండి, ప్రజలకు న్యాయం జరిగేలా చూడటమే పోలీసుల కర్తవ్యం అని మహబూబాబాద్ జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ అన్నారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందేలా ప్రతి పోలీసు అధికారి పనిచేయాలని, బాధితుల ఫిర్యాదులపై విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేయాలని పోలీసు అధికారులను ఎస్పి ఆదేశించారు.

ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

అధికారులకు కలెక్టర్ ఆదేశం



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్ డే సందర్భంగా సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌తో కలిసి ఆయన ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరిస్తు న్నామని చెప్పారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారికి 4, ఎస్సీ కార్పొరేషన్ అధికారికి 1, విద్యాశాఖ అధికారి 3, టెక్నికల్ 1, ఇరిగేషన్ 1, లీడ్ బ్యాంకు 1, మున్సిపాలిటీ 2, ఎంపీడీవో రఘునాథ్‌పల్లి 1, ప్రాజెక్టు డైరెక్టర్ హౌసింగ్ 2, ఎస్సీ వెల్ఫేర్ 1, రెవెన్యూ శాఖకు 21, మొత్తం అన్ని శాఖలు కలిపి 45 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలనాధికారి రవీందర్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ కె.శశాంక



నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రజా సమస్యల పరిష్కారానికి అధికార చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కే.శశాంక ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రజల నుండి వినతులను అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ కె.శశాంక స్వీకరించారు. ప్రజల యొక్క పలు సమస్యలకై చేసుకున్న దరఖాస్తులను అధికారులు త్వరగా పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా పెద్దవంగర మండలం గంట్లకుంట గ్రామానికి చెందిన యాకేష్ తనకు సంవత్సరం వయసు కలిగిన పాప పుట్టుకతోనే తలసేమియా వ్యాధితో బాధపడుతుందని రక్త మార్పిడి కై బెనిఫిషరీ సర్టిఫికేట్ ఇప్పించగలరని కోరారు. కేసముద్రం మండలం ఈదుల పూసపల్లికి చెందిన కాలేరు ప్రభావతి తను బీదరాలునని గృహలక్ష్మి పథకం ద్వారా తనకు లబ్ధిని చేకూర్చాలని దరఖాస్తులు సమర్పించారు.గార్ల మండలం బాలాజీ తండా గ్రామ పంచాయతీకి చెందిన సిద్ధ బోయిన వరలక్ష్మి తనకు పంఎజీ చేసిన పోడు పట్టాలో తప్పులను సరిచేసి ఇప్పించగలరని కోరారు. పట్టణంలోని వి.ఎస్. లక్ష్మీపురానికి చెందిన వెంకన్న తను వికలాంగుడని అతి బీద కుటుంబానికి చెందిన వాడనని తనకు భూమి గానీ, ఆస్తులు గాని లేవని దళిత బంధు ద్వారా సెంట్రింగ్ షాప్ పెట్టుకోవడం తనకు సహాయం చేయగలరని కోరారు. కొత్తగూడ మండలం జంగవాని గూడెం గ్రామానికి చెందిన చెన్నూరి మహేందర్ తను ఆర్థికంగా ఎటువంటి ఆసరా లేకుండా జీవిస్తున్నానని స్వచ్ఛంద సంస్థలలో పని చేస్తూ సామాజిక అవగాహన కార్యక్రమాలు నిర్వహించానని తన ఆర్థిక పరిస్థితి మెరుగుపరుచుకునేందుకు దళిత బంధు పథకాన్ని అర్హునిగాగుర్తించిలబ్ధి చేకూర్చాలని కోరారు. ఈరోజు నిర్వహించిన ప్రజావాణిలో (97) దరఖాస్తులను వివిధ శాఖల అధికారులకు వెంటనే చర్యలకై ఆదేశించారు. ఈ ప్రజావాణిలో జెడ్పీ సీఈఓ రమాదేవి, వివిధ శాఖల అధికారులు, మండలాధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు పట్ల హర్షం

సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-గార్ల

దశాబ్దాల కాలంగా రాంపురం,మద్దివంచ పంచాయితీ ప్రజలకు ప్రధాన సమస్యగా ఉన్న పాకాల చెక్ డ్యాం పై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి సియం కేసీఆర్ నిధులు మంజూరు చేయడం అభినందనియం అని ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా అన్నారు.పాకాల చెక్ డ్యాంపై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణంకు 15కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేయడాన్ని హర్షిస్తూ స్థానిక పాకాల చెక్ డ్యాం వద్ద సియం కేసీఆర్ చిత్రపటానికి సోమవారం ఎమ్మెల్యే హరిప్రియా ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే హరిప్రియా మాట్లాడుతూ గత ప్రభుత్వాల పాలన కారణంగా నిర్లక్ష్యానికి గురైన హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం గురించి, రహదారి లేక వరదలో కోట్టుకుపోయి చనిపోయిన ఘటనలు సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకవెళ్లడం, అ సెంబ్లీలో ప్రస్తావించడం జరిగిందని చెప్పారు. ఈ ప్రాంత ప్రజలకు హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టక పోతే ఓట్లు అడగనని గతంలో అనేక సార్లు చెప్పానని,ఓ వివాహ కార్యక్రమానికి మద్దివంచ గ్రామానికి వచ్చిన నేపథ్యంలో ఎమ్మెల్యే అయిన నన్ను గ్రామస్తులు, రాజకీయ పార్టీలు అడ్డుకున్నారని గుర్తు చేశారు. రాజకీయ పార్టీలు నాపై తప్పుడు ప్రచారం చేస్తూ ఓట్లు వేస్తేనే బ్రిడ్జి నిర్మాణం చేస్తానని అన్నట్లు నా మాటలు వక్రీకరించారని రాజకీయం అబద్దాలు ప్రచారం చేస్తే పాశ్చాత్తాపం పడే రోజులు త్వరలోనే వస్తాయని హితవు పలికారు.ఈ ప్రాంత ప్రజల రహదారి కష్టాలు తీర్చిన సీఎం కేసీఆర్‌ను, ఎమ్మెల్యే అయిన నన్ను ఈ మండల ప్రజలు రానున్న ఎన్నికలలో ఆశీర్వదించాలని కోరారు. వైద్య విధాన పరిషత్ ద్వారా 5 కోట్ల రూపాయలతో ముప్పై పడకల ఆసుపత్రి నిర్మాణం చేసి మండల ప్రజలకు ప్రభుత్వం వైద్యం అందుబాటులోకి తెచ్చామని, స్పెషలిస్ట్ వైద్యులతో ఆపరేషన్ థియేటర్‌లను ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేతుల మీదుగా త్వరలోనే హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకు స్థాపన చేస్తామని ప్రకటించారు. అర్‌టిసి బస్సు సౌకర్యం గురించి ఎంపిపి శివాజీ చేసిన కృషి అభి నందనీయం అని ఆర్‌టిసి బస్సు సర్వీసును మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల ప్రజల సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే హరిప్రియాను శాలువలతో ఘనంగా సత్కరించి స్వీట్లు పంచి పెట్టారు.

ఘనంగా ఎంపీపీ జన్మదిన వేడుకలు

ఎంపిపి మూడ్ శివాజీ చౌహాన్ జన్మదిన వేడుకల ను స్థానిక నెహ్రూ సెంటర్‌లో ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఎంపిపి శివాజీ ఆయురారోగ్యాలతో జీవించాలని శుభాకాంక్షలు తెలియజేశారు. జన్మదిన రోజును పురస్కరించుకుని ఎంపిపి శివాజీ స్థానిక బిఎస్ఎస్ పాఠశాలకు 15 వేల రూపాయల చెక్‌ను విరాళంగా ఇచ్చారు. అనంతరం ఆస్పత్రిలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు.

108 అంబులెన్స్ ప్రారంభం

స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో ఇటివల ప్రభుత్వం మంజూరు చేసిన 108 నూతన అంబులెన్స్ వాహనాన్ని ఆస్పత్రి వైద్య అధికారి రాజ్ కుమార్ జాదవ్‌తో కలిసి ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు జి.లక్ష్మణ్ నాయక్, ఎంపిటీసి శీలం శెట్టి రమేష్, సర్పంచ్‌లు జి.తారాబాయి, బి.మోతీలాల్, సక్రు, ఉప సర్పంచ్ వై.నవత,కో-అప్షన్ సభ్యులు ఖదీర్, నాయకులు పి.రాధాకృష్ణ, ఎల్.ఉమేష్, యం.శ్రీనివాస్, వి.వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సైకిల్ యాత్రను జయప్రదం చేయండి : ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ-జనగామ

జనగాం జిల్లా విద్యారంగ సమగ్ర అభివృద్ధికై ఈ నెల 16వ తేదీ నుండి 21వ తేదీ వరకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టే సైకిల్ యాత్రను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మ బిక్షం పిలుపు నిచ్చారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, సంక్షేమ హాస్టల్స్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 16 నుండి 21 తేదీ వరకు జనగామ జిల్లా విద్యారంగ సమగ్ర అభివృద్ధికై జరిగే సమర భేరి సైకిల్ యాత్రను జయప్రదం చేసేందుకుగాను సోమవారం స్థానిక ఏబీవీ కళాశాల వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ధర్మభిక్షం మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీ కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య, సంక్షేమమే తమ ధ్యేయంగా ప్రకటించిందన్నారు. కానీ అధికారం చేపట్టి నేటికి 9 సంవత్సరాలు పూర్తి అవుతున్న ఈ జిల్లాకు మంత్రి ఉన్న సంక్షేమ హాస్టల్స్ విద్యార్థుల సమస్యలను పరిష్కారం చేసిన పరిస్థితి లేదని విమర్శించారు.రోజురోజుకు నిత్యావసర ధరలు పెరుగుతున్న విద్యార్థుల మిస్చార్జీలు పెంచడం లేదన్నారు. విద్యార్థుల సమస్యలను పరిష్కారం చేయాలని ప్రభుత్వం విద్యను బలోపేతం చేయాలని ఎస్ఎఫ్ఐ సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. ఈ యాత్ర జిల్లాలోని అన్ని మండలాలు బచ్చన్నపేట, నర్మెట్ట, తరిగొప్పుల, చిల్పూర్, రఘునాథ్‌పల్లి, స్టేషనపూర్, జఫర్‌గడ్, పాలకుర్తి, కొండకండ్ల, దేవురుప్పుల, లింగాల ఘనపూర్ ల నుండి జనగామలో ముగింపు ఉంటుందని 21న విద్యార్థులతో భారీ భాహిరంగ సభ ఉంటుందన్నారు. కావున విద్యార్థి మిత్రులు ప్రజలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు దడిగే సందీప్, జిల్లా నాయకులు యాకన్న, రాము, రాజేష్, రమేష్, అఖిల, నవ్య తదితరులు పాల్గొన్నారు.



పాలకుర్తిపై కాంగ్రెస్ జెండా ఎగుర వేయాలి : ఝాన్సీ రెడ్డి

బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-పెద్దవంగర

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పాలకుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని పార్టీ శ్రేణులకు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని కొరిపల్లి, గంట్లకుంట గ్రామాలకు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి ఝాన్సీ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాలకుర్తిలో ఇక బీఆర్ఎస్ ఆటలు సాగవన్నారు. స్థానికేతరులను నియోజకవర్గం నుండి సాగనంపాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవడానికే అమెరికా వదిలి వచ్చినట్లు చెప్పారు. ప్రజలు ఆశీర్వదిస్తే వచ్చే ఎన్నికల్లో పాలకుర్తి నుండి పోటీ చేసి భారీ మెజారిటీతో విజయం సాధిస్తానన్నారు. ఒక్క అవకాశం ఇస్తే పాలకుర్తి రూపురేఖలు మారుస్తానని స్పష్టం చేశారు. రాజకీయాల్లోకి రాకముందే ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టానని, భవిష్యత్తులోనూ ప్రజల సహకారంతో మరిన్ని సేవలందిస్తానని పేర్కొన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ అధికారం చేపట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ విజయం కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మాజీ సభ్యులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముద్దసాని సురేష్, ఉపాధ్యక్షులు రంగు మురళి గౌడ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ సమ్మయ్య పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు పెద్దనాగారం విద్యార్థులు ఎంపిక



నవతెలంగాణ-నర్సింహులపేట

మండలంలోని పెద్దనాగారం జెడ్పీఎస్ఎస్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు గంట శ్రీనిధి, సాయి నిఖిల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. 2023లో భాగంగా టిఎస్ఐసి ద్వారా నిర్వహిస్తున్న ఇంటింటా ఇన్నోవేటర్‌లో తమ ప్రతిభను చాటారు. ఇన్నోవేషన్స్ రాష్ట్ర స్థాయికి ఎంపిక అయినట్లు సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సికిందర్ తెలిపారు. విద్యార్థులకు గైడ్ టీచర్‌గా ఝాన్సీ వ్యవహరించినట్లు ఆయన తెలిపారు.

ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు రవి, లచ్చా, భాగ్య లక్ష్మీ, రాజు, బాలవేణు, మల్లయ్య శ్యామల అభినందించారు. ఎంపిక అయిన పిల్లలను, గైడ్ టీచర్ ఝాన్సీని అభినందించారు.

అక్రమ అరెస్టులతో అణచివేసే ధోరణి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

కేసీఆర్ నియంత పాలనలో రాష్ట్ర ప్రజలు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రశ్నిస్తున్న కాంగ్రెస్ నాయకులను అక్రమ అరెస్టులతో అణచి వేసే ధోరణిని తీవ్రంగా ఖండిస్తున్నామని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇంచార్జీ సింగపురం ఇందిర అన్నారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడారు. వరంగల్ మున్సిపల్ కార్యాలయం ముట్టడిలో భాగంగా కాంగ్రెస్ శ్రేణులు పాల్గొనకుండా ముందస్తు అరెస్టులు చేయడం ముమ్మాటికీ దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. రాష్ట్రంలో జరుగుతున్న అక్రమాలను, అరాచకాలు వెలుగులోకి రానీయకుండా ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడటం సిగ్గుచేటన్నారు. ప్రజల తరపున కొట్లాడేటందుకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్ట్‌తో ఉద్యమాన్ని ఆపలేరు



నవతెలంగాణ-లింగాలఘనపురం

శాంతియుతంగా నిరసన తెలిపేందుకు వెళ్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులను కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేసి ఉద్యమాన్ని ఆపలేరని ప్రజా ప్రతినిధులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి పిలుపుమేరకు వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ముట్టడిలో భాగంగా ఉదయము 6 గంటలకు ముందస్తు అరెస్టు చేసి లింగాలగణపురం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో ఎంపిటిసి కెమిడి బిక్షపతి, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి కిసర దిలిప్ రెడ్డి, సాంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి ఎంపిటిసి గుగీల నర్సయ్య, కిసాన్ సెల్ పడిద రాజశేఖర్, యువజన నాయకులు దేవరాయ రాజు, కడకంచి రవి ఉన్నారు.

17 మహబూబాబాద్ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 17 తేదీన ఎన్టీఆర్ స్టేడియంలో ఉదయం ఎనిమిది గంటలకు జిల్లాస్థాయి అథ్లెటిక్ పోటీలు ప్రారంభం చేయనున్నట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి బాస నాగమణి తెలిపారు.జిల్లాస్థాయి మిడిల్ అండ్ లాంగ్ డిస్టెన్స్ అథ్లెటిక్స్ మీట్ అండర్ 14, 16,18,20 బాల బాలికలకు, మహిళలు అండ్ పురుషులకు పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని ఆగస్టు 20వ తేదీన ఆర్టిలరీ సెంటర్ గోల్కొండ హైదరాబాద్ ఇన్ఫర్మేషన్ రెగ్‌లో జరిగే తెలంగాణ రెండవ రాష్ట్రస్థాయి మిడిల్ మరియు లాంగ్ డిస్టెన్స్ మీట్‌కు ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు.పూర్తి వివరాల తనను 9052670288లి సెల్ ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

కుష్టు వ్యాధి నిర్మూలనకు కృషి చేద్దాం

డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ వనకర్ రెడ్డి



నవతెలంగాణ-తొర్రూరు

కుష్టు వ్యాధిని సమూలంగా నిర్మూలించేందుకు ఐక్యంగా కృషి చేద్దామని డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ వనకర్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమంలో భాగంగాఆశా, ఎఎన్ఎంలకు కుష్టు వ్యాది పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. లెప్రసీ వ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు ఈ నెల 16 నుండి 31 వరకు తొర్రూరు డివిజన్ పరిధిలో గల ఆరు మండలాల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఆశ వర్కర్లు, ఆరోగ్య సిబ్బంది అందరూ కలిసి ఇంటింటికీ వెళ్లి కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. కుష్టు వ్యాధి అతి సామాన్యమైన అంటువ్యాధని,ఈవ్యాధి మైకో బాక్టీరియం లెప్రీ అనే సూక్ష్మక్రిమి వలన సంక్రమించుతుందని, ప్రాథమిక దశలో స్పర్శ లేని మచ్చలు అవి గోధుమవర్ణము,ఎరుపు వర్ణము,లేదా రాగి వర్ణము కలిగినటువంటి మచ్చలు శరీరం పైన ఎక్కడ అయినా రావచ్చు అని అన్నారు. అట్టి మచ్చలు ఆరు నెలల కంటే ఎక్కువ రోజులు ఉంటే ఆ మచ్చలు కుష్టు వ్యాధికి సంబంధించిన మచ్చలు కావచ్చు అన్నారు.అప్పుడు మీ సమీపంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని డాక్టర్‌ను సంప్రదించి బహుళ ఔషధ చికిత్స తీసుకుంటే నూటికి నూరు శాతం మచ్చలు లేకుండా పోతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మానస, సూపర్వైజర్, సిబ్బంది, ఆశావర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

కలెక్టర్‌కు ఎన్ఎస్‌యుఐ ఫిర్యాదు



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ప్రభుత్వ నిబంధనలు పాటించని, అనుమతులు రావని తెలిసి ఎటువంటి అనుమతులు లేకుండా నడుపుతున్న వైష్ణవి పాఠశాలలను మూసివేయాలని, యాజమాన్యంపైకఠినచర్యలు తీసుకోవాలని ఎన్ఎస్‌యూఐ జనగాం జిల్లా శాఖ అధ్యక్షులు చిలువేరు అబి గౌడ్ జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్యకు ఫిర్యాదు చేశారు. వైష్ణవి హై స్కూల్ శ్రీ చైతన్య టెక్నో కార్యులం పేరుతో గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలను విద్యార్థులను మోసం చేస్తూనే ఉందని, గత సంవత్సరం నుండి జిల్లా కలెక్టర్, డీఈఓకు, ఆర్‌జెడికి ఫిర్యాదు చేస్తూనే ఉన్నామని, ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్లు ఫోర్జరీ చేసి కేసులు నమోదైన పాఠశాల ఇంకా నడుస్తుందంటే సమాజంలో అధికారులు ఈ విధంగా పని చేస్తున్నారో అర్థమవుతుందని, సీజింగ్ ఆర్డర్ వచ్చాక కూడా అదే అధికారులు అదే పాఠశాలకు ఆరో తరగతి నుండి పదవ తరగతి వరకు అనుమతిని వ్వడం వెనుక ఏం జరిగి ఉంటుందో తెలుస్తుందన్నారు. ఈ విషయాలన్నీ మరోసారి ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు అబి గౌడ్ పేర్కొన్నారు. అక్రమాలకు పాల్పడుతున్న ఎంఈఓ, ఆర్‌జెడిలపై చర్యలు తీసుకునేంతవరకు ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు.

ఎస్సైకి శుభాకాంక్షలు తెలిపిన కురుమ సంఘ సభ్యులు



నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట ఎస్సై శ్రీకంకల సతీష్ కురుమ సంఘం నాయకులు సోమవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ బేజాడి సిద్దులు, బోన కొల్లూరు సర్పంచ్ మీసా ఐల్మమల్లయ్య,శ్రీనివాస్,రామచంద్రపురం సర్పంచ్ సుంకే లక్ష్మీ కనకయ్య, ఇటుకలపల్లి ఉపసర్పంచ్ బియ్య అశోక్, బచ్చన్నపేట కురుమ సంఘం అధ్యక్షులు జంగిడి సిద్దులు, జిఎంపిఎస్ అధ్యక్షులు శ్రీనివాస్, మేకల బిక్షపతి, ఏనుగుల కనకయ్య,కరికే కరుణాకర్,పరిదే మల్లేష్ పాల్గొన్నారు.

ఆడబిడ్డలకు మేనమామ సీఎం కేసీఆర్

ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి



నవతెలంగాణ-బచ్చన్నపేట

ఆడబిడ్డలకు మేనమామ సీఎం కేసీఆర్ అని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పనులు ముందుచూపుతో చేస్తారని, కానీ కేంద్రం అడ్డంకులు సృష్టిస్తుందన్నారు. రాబోయే రోజుల్లో సీఎం కేసీఆర్ దేశమంతా తిరిగి ఎర్రకోటలో జెండా ఎగర వేయడం ఖాయమన్నారు. తెలంగాణ అభివృద్ధి చెందుతుంటే దేశంలోని వివిధ రాష్ట్రాలు తెలంగాణ వైపు చూస్తున్నాయని కానీ కేంద్రం మాత్రం నువ్వు ఆ పని చేయద్దు ఈ పని చేయద్దు అని అడ్డంకులు కలిగిస్తుందన్నారు. తెలంగాణలో కేటీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయం అన్నారు. కేటీఆర్ రాష్ట్రానికి అనేక సంస్థలు తీసుకువచ్చి లక్షల ఉద్యోగాలు కల్పిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ విశాలాక్షి, సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, సర్పంచుల పూర్ మండల అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, సర్పంచ్‌లు, లబ్ధిదారులు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గుర్రపు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్తుల సేవయే పరమావధి

వైస్ ఎంపీపీ, సర్పంచ్ ఉమాసుధీర్ రెడ్డి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

గ్రామ ప్రజలకి సేవ చేయడమే పరమావధిగా భావిస్తూ అనేక మౌళిక సదుపాయాలను సమకూరుస్తున్నామని వైస్ ఎంపిపి, సర్పంచ్ చల్లా ఉమా సుధీర్ రెడ్డి దంపతులు అన్నారు. మండలంలోని తాటికొండ గ్రామంలో వైస్ ఎంపిపి తండ్రి కీ.శే. చల్లా ప్రతాప్ రెడ్డి జ్ఞాపకార్థం గ్రామానికి రూ. 2.5 లక్షల స్వంత ఖర్చులతో సోమవారం వైకుంఠ రథాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో గ్రామ ప్రజలకు మాట ఇచ్చిన మేరకు వైకుంఠ రథాన్ని ఏర్పాటు చేశామని, అంతేగాక అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామస్తులకు ఏలాంటి కష్టమొచ్చినా సంప్రదిస్తే ఆపదలో ఉన్నవారిని ఆదుకునేందుకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాములు, వార్డు సభ్యులు ఉమ్మగోని రమ రాజు, పద్మ, పండుగ లక్ష్మి రేణుక, చల్లా నర్సింహ రెడ్డి, ఉపేంద్ర, రాజయ్య, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.




సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూర్ గౌడ జర్నలిస్టుల ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా ఈనెల 18న తొర్రూర్ సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం వద్ద 373 వ జయంతి ఉత్సవాలు, మహాఅన్నదాన కార్యక్రమం జరుగుతుందని దీనిని జయప్రదం చేయాలని టీయూడబ్ల్యూజే (ఐజేయు) సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యులు దూలం శ్రీనివాస్ గౌడ్ కోరారు. సోమవారం స్థానిక రోడ్లు భవనాల శాఖ అతిథి గహంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తొర్రూర్ డివిజన్ వ్యాప్తంగా ఉన్న గౌడ పరపతి సంఘాలు, కల్లుగీత కార్మిక సంఘాలు, గౌడ కుల బాంధవులు, గౌడ యువజన సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఎలక్ట్రానిక్ మీడియా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు నాగపురి అశోక్ గౌడ్. మెరుగు రమేష్ గౌడ్, కొయ్యడ సాంబశివ గౌడ్, పంజాల శ్రీకాంత్ గౌడ్, గిరికత్తుల శ్రీనివాస్ గౌడ్, బొలగాని రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.






కాంగ్రెస్ యువ నాయకుడు బుడిగె సతీష్‌కు సన్మానం

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో బోనాల పండుగ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బుడిగె సతీష్‌ను గ్రామంలోని ముత్యాలమ్మ ఆలయ ఆవరణలో గ్రామ పెద్దలు, యువకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పూనెం యాకయ్య, సమ్మెట శ్రీను, ముత్యం శ్రీను, బత్తుల రమేష్, గోపగాని అశోక్, దొణికెల కుమారస్వామి, మేరెడ్డి సురేందర్, పబ్బోజు యాకాచారి, డాక్టర్ భూపతి శ్రీను, యువకులు దుడ్డెల శ్రీకాంత్, మేరెడ్డి శేఖర్, ఈసం గణేష్, దోసపాటి శ్రీను, కారింగుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.







చల్లబడ్డ వాతావరణం - తగ్గిన ఉష్ణోగ్రత


నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

గత 15 రోజులుగా వేసవిని తలపించే ఎండతోపాటు 30 నుంచి 38డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా గత రెండు రోజులుగా వాతావరణం ఒక్కసారి చల్లబడింది. జూలై 18 వరకు వరుసగా 15 రోజులపాటు కురిసిన వర్షాలకు నేల బండ బారినట్లు అయింది. దానితో ముఖ్యంగా చౌక భూముల్లోని మిట్ట పంటలు మొక్కజొన్న, పత్తి మొదలగు పంటలు వల్లిపోతున్నాయి. రైతులు ఒక సాలేటి వాన పడితే బాగుంటుందన్న ఆశాభావంతో ఉన్నారు. చౌక భూములు సాధారణంగా నెలకు మూడు వర్షాలు పడితేనే పంటలు సమృద్ధిగా పండే అవకాశం ఉంటుందని రైతులు అంటున్నా రు. కాగా వరి నాట్లు వేయడం చివరి దశకు వచ్చింది.















ఇండ్ల కేటాయింపులో నిరుపేదలను గుర్తించాలి

సీపీఎం మండల నాయకులు ఇసంపేల్లి సైదులు

నవతెలంగాణ-నెల్లికుదురు

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం అర్హులైన నిరుపేదలకు అందేలా అధికారులు చొరవ చూపాలని సిపిఎం మండల నాయకులు ఇసంపేల్లి సైదులు అన్నారు. మండల కేంద్రంలో ఆయన సోమవారం మాట్లాడారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండు సార్లు అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు పూర్తి స్థాయిలో పక్క గృహలు పేదలకు అందించడంలో విఫలం చెందారని, పేదలకు అందించడంలో పైరవీలకు తావు లేకుండా ఇవ్వాలని, క్షేత్ర స్థాయిలో అధికారులు సర్వే నిర్వహించాలని దరఖాస్తు పెట్టుకున్న ప్రతి పేదవారికి ఇంటి జాగ కలిగిన ప్రతీ ఒక్కరికి ఇవ్వాలని. పరిమితులు లేకుండా అర్హులైన వారందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

సీసీ రోడ్లకు శంకుస్థాపన



నవ తెలంగాణ-బయ్యారం

మండల పరిధిలోని వెంకట్రాంపురం గ్రామ పంచాయతీకి చెందిన చొక్లాతండాకు 10 లక్షల రూపాయలు,జగ్నాతండాకు 10లక్షల రూపాయల అంచనాతో గ్రామానికి ఐదు, సీసీ రోడ్లను ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ డి.ఎం.ఎఫ్.టి నిధుల నుండి మంజూరు చేయడం జరిగింది. ఈ సిసి రోడ్లకు సోమవారం నాయకులు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ బానోత్ నీలమ్మ రాము నాయక్, ఉప సర్పంచ్ పెండ్యాల సుధాకర్, ఎంపీటీసీ జర్పుల కవితా శ్రీను నాయక్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు ఇస్లావత్ వీరన్న నాయక్, మండల ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ రవీందర్ రావుకు వై కేటగిరి భద్రత కల్పించాలి

తొర్రూరు వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ జిలకర యాలాద్రి

నవతెలంగాణ-నెల్లికుదురు

ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్ రావుకి వై కేటగిరి భద్రత కల్పించాలని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ జిలకర యాలాద్రి అన్నారు. మండల కేంద్రంలో ఆయన సోమవారం మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్సీ హెూదాలో ఉన్న తక్కలపల్లి రవీందర్ రావుకి సీఎం, కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఎమ్మెల్సీ పై దయవుంచి వై కేటగిరి భద్రత పెంచి ఎస్కార్ట్ సదుపాయాలు కల్పించాలని, మహబూబాబాద్ జిల్లాలో అధికార పార్టీలో వర్గపోరు ఎక్కువ ఉన్నందున పార్టీలో కీలకంగా పని చేస్తున్న వ్యక్తి ఎమ్మెల్సీ రవీందర్ రావు అని అన్నారు.గతంలో ఎమ్మెల్సీ రవీందర్ రావు నల్లగొండ జిల్లాలో మూడు చోట్ల ఉప ఎన్నికల్లో ఇన్చార్జిగా పని చేశారు. ఆ ప్రాంతంలో మూడు ఉప ఎన్నికలలో విజయం సాధించేందుకు ఎంతగానో కష్టపడి పార్టీ అభివృద్ధికి కృషి చేశాడు.వై కేటగిరి గన్మెన్లను, కల్పించాలని తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ తెలంగాణ తొలి వైస్ చైర్మన్ యాలాద్రి ప్రభుత్వాన్ని కోరారు.

అక్కకు తోడ పుట్టిన రుణం తీర్చుకున్న చెల్లి

తల కొరవి పెట్టిన చెల్లి నాగలక్ష్మి - దహన సంస్కరణలో పాల్గొన్న సర్పంచ్



నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని మదనతుర్తి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందినటువంటి గంధం అన్నపూర్ణమ్మ పరమపదించిన సందర్భంగా తన చెల్లె అయినా నాగలక్ష్మి తలకొరవి పెట్టి రుణ తీర్చుకుంటూ గ్రామపంచాయతీ సర్పంచ్ కొమ్ము అనిల్ పాలకవర్గం దహన సంస్కారాలలో పాల్గొన్నారు. గ్రామ పెద్దలు సర్పంచ్ మాట్లాడుతూ ఆమెకు ఎవరు పిల్లలు లేరని నిరుపేద కుటుంబంలో ఉన్నందున మా గ్రామంలో కొంతమంది ప్రజలు కొంత ఆర్థికంగా జమ చేసుకొని దహన సంస్కరణలో పాల్గొన్నామన్నారు. ఆమెకు బలం బలగం గ్రామ ప్రజలమే అని తెలిపారు. అందుకోసం ఆమె తోడబుట్టిన చెల్లి నాగలక్ష్మి పర్వతగిరి గ్రామంలో ఉండగా ఆమెకు సమాచారం అందించి ఆమెకు తల కొరవి చెల్లె పెట్టడంలో ఆ గ్రామంలో ప్రజలు కన్నీటి పర్వతమయ్యారు. చెల్లెతో పాటు సహదయ దాతలు వార్డు సభ్యులు గోపగాని యాకయ్య, వనబత్తుల వెంకటేశ్వర్లు, బేతమల్ల వెంకట రామ నరసయ్య, మంజునాథ ఫర్టిలైజర్ యజమాని గోపగాని మల్లేష్, అశోక్, శేఖర్,గంధసిరి యాకయ్య, వడ్లకొండ యాకయ్య, కొప్పు జగ్జీవన్ రావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు టైప్ బెల్టులు అందజేత

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని మునిగలవీడు ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా టై, బెల్టులను పాఠశాల ఉపాధ్యాయుడు పెనుగొండ యాకేందర్ తన సొంత ఖర్చులతో అందజేశారని మునిగల వీడు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు గంగాధర్ తెలిపారు. ఆ పాఠశాల ఉపాధ్యాయుడు ఇచ్చిన టై బెల్ట్‌లను విద్యార్థులకు సోమవారం పంపిణీ చేశారు. ముఖ్య అతిధిగా హాజరైన మునిగలవీడు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తాడూరి గంగాధర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించవచ్చు అని అన్నారు. ప్రతీ సంవత్సరం ఈ కార్యక్రమాన్ని తీసుకున్నందుకు ఆ ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కడియం వెంకటయ్య, పాఠశాల ఉపాధ్యాయులు రెహమతున్నిసా, బేతి మధు తదితరులు పాల్గొన్నారు.



ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా గ్రామాల్లో పలు అభివృద్ధి పనులు

2019లో సుమారు కోటి రూపాయల నిధులు కేటాయింపు - ఎంపిపి ఫోరం జిల్లా అధ్యక్షురాలు చిట్ల

నవతెలంగాణ-లింగాలఘనపురం



మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా మండల పరిధిలోని అన్ని గ్రామాలలో పలు రకాల అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో మండల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్లు ఎంపీపీ ఫోరం జిల్లా అధ్యక్షురాలు చెట్ల జయశ్రీ ఉపేందర్రెడ్డి అన్నారు. సోమవారం 'నవతెలంగాణ'తో మాట్లాడుతూ మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పనులు చేపట్టి ముందుకు తీసుకు పోవడం జరుగుతుందన్నారు. మండల పరిషత్ నుండి 60 లక్షల రూపాయలతో అన్ని గ్రామాలలో అభివృద్ధి పనులు చేపట్టామని వాటర్ ట్యాంకుల మరమ్మతులు పారిశుధ్యం పనుల్లో భాగంగా అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులు పెయింటింగ్ వర్క్స్ ఆరోగ్య ఉప కేంద్రాలకు ప్రహరీ కూడా నిర్మాణ పనులు అంగన్వాడి నిర్మాణ పనులు చేపట్టామన్నారు.మరికొన్ని సమస్యలను విడతల వారి పరిష్కారం చేస్తామని తెలిపారు. 2019లో సుమారు కోటి రూపాయల వరకు నిధులు కేటాయించి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. నెల్లుట్లలో 20 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు, చీటూరులో10లక్షల రూపాయల, సిరిపురంలో ఐదు లక్షల రూపాయల, మాణిక్యాపురంలో ఐదు లక్షల రూపాయల, కుందారంలో 10లక్షల రూపాయల,వడ్డిచర్లలో ఐదు లక్షల రూపాయల, బండ్ల గూడెంలో 10లక్షల రూపాయల సిసి రోడ్ల నిర్మాణం పనులు చేపట్టామన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా నెల్లుట్ల గ్రామంలో సూర్యపేట రోడ్డు నుండి నర్సరీ వరకు 84లక్షల రూపాయల నేల పోగుల గ్రామంలో 20 లక్షల రూపాయలతో, వనపర్తిలో 20లక్షల రూపాయల, కుందారంలో50 లక్షల రూపాయల,నవాబు పేటలో 50లక్షల రూపాయల సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టామన్నారు.మండల ప్రజల భాగస్వామ్యంతో మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిలోకి తీసుకొచ్చి ఆదర్శ మండలంగా తీర్చిదిద్దామన్నారు అభివృద్ధి కోసం నిధులు కేటాయించినటువంటి ఎమ్మెల్యేలు మంత్రులు ఎమ్మెల్సీలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా

ఎలక్ట్రానిక్ మీడియా ఐజెయూ జిల్లా అధ్యక్షులు నాగపురి అశోక్ గౌడ్

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తానని ఎలక్ట్రానిక్ మీడియా ఐజేయు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు నాగపురి అశోక్ గౌడ్ అన్నారు. ఐజేయు ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులుగా రెండవ సారి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా తొర్రూరు వర్కింగ్ జర్నలిస్టులు నాగపూరి అశోక్ గౌడ్ ను శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు నూతనంగా ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడిగా మరోసారి ఎన్నికైన సందర్భంగా చిన్న పత్రికలు పెద్ద పత్రికలు అంటూ తారతమ్యం చూపించకుండా జర్నలిస్టులు అంటే అంతా ఒక్కటే అనేలా అందరినీ కలపకపోతు సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని అశోక్ గౌడ్‌కు వర్కింగ్ జర్నలిస్టులు సూచించారు. అనంతరం అశోక్ గౌడ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో రెండవసారి ఐజేయు ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడిగా నియమించినందుకు నమ్మకాన్ని వమ్ము చేయకుండా అంకిత భావంతో పనిచేస్తూ నిరంతరం కలం కార్మికుల పక్షాన నిలబడుతూ సమస్యల పరిష్కారం కోసం కషి చేస్తానన్నారు.కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్టులు కొమ్మనబోయిన యాకయ్య, చేను రామకృష్ణ,వేర్పుల మహేష్, దాసు, మధు,సారయ్య, మురళి, మహేందర్, శేఖర్, రమేష్, బిక్షపతి, ఐలయ్య, యాకస్వామి, గణేష్, మురళి పాల్గొన్నారు.

మేరీ మాటి మేర దేశ్‌లో భాగంగా మొక్కల పెంపకం



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

దేశానికి స్వాతంత్య్రం వచ్చి 75యేండ్ల సందర్భంగా సోమవారం మండలంలోని ఇప్పగూడెం, కోమటి గూడెం గ్రామాలలో మేరీ మాటి మేర దేశ్‌లో భాగంగా 75 మొక్కలను నాటారు. అనంతరం జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు గూడెళ్ళి అశోక్, పర్షరాములు, పంచాయితీ కార్యదర్శి తిరునగిరి శ్రీకాంత్, సంతోష్ నాయక్, టీఏ జాంబ, ఎఫ్ఏ మంథపురం కవిత ఏల్లాగౌడ్, కరోబార్ శ్రీనివాస్, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు అండగా ప్రభుత్వం : ఎమ్మెల్యే



నవతెలంగాణ-లింగాలఘనపురం

చేనేత కార్మికులకు అండగా ప్రభుత్వం ఎప్పుడూ ఉంటుందన్ని ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని నెల్లుట్ల గ్రామంలో సూర్యాపేట రోడ్డులోని భ్రమరాంబ నాన్/ఏసి ఫంక్షన్ హాల్ జనగామలో జాతీయ చేనేత వారోత్సవాల సందర్భంగా జిల్లా చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా నేతన్నకు చేయూత పథకం ద్వారా 1 కోటి 30 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలు వెనుకబడిన తరగతుల చేతి వత్తుల తదితర కుల ఆధారిత వారికి ఆర్థిక అభివృద్ధి సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టిద్దన్నారు. నేతన్నకు బీమా పథకం కింద ఐదు లక్షల రూపాయల బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. చేనేత మిత్ర పథకం కింద 40 శాతం నూలు పై సబ్సిడీ అందిస్తున్నట్లు చెప్పారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత చేనేత కార్మికులకు అనేక పథకాలు అమలుపరుస్తూ వారి కుటుంబాలకు ఆర్థిక భరోసానిస్తున్నట్లు తెలిపారు.చేనేత వృత్తిలో నైపుణ్యం పొందిన కార్మికులకు మెమొంటో శాలువాతో ఘనంగా సన్మానించారు.చేనేత రంగంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో పాల్గొని గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు శాల్ మెమొంటోతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు చేనేత జౌళి శాఖ అధికారిని పి.చౌడేశ్వరి, సంఘ అధ్యక్షులు వేముల బాలరాజు, గుర్రం నాగరాజు, భేతి విమల, కూరపాటి శ్రీనివాస్, వెంకటేష్, కోడం శ్రీనివాస్, డెవలప్మెంట్ ఆఫీసర్ రజిని, హేమలత, జిల్లా అధికారులు, చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

సీతారామ ప్రాజెక్ట్ నీటిని గార్లకు మళ్లించాలి

నవతెలంగాణ-గార్ల

ఆంధ్ర ప్రాంతాన్ని నిండబెట్టి తెలంగాణలో ఏజెన్సీ ప్రాంతమైన ఇల్లందు నియోజకవర్గాన్ని ఎండబెట్టే రాష్ట్ర ప్రభుత్వ విధానాలను విడనాడాలని అఖిలపక్షం నాయకులు జడ సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్థానిక సిపియం కార్యాలయంలో కందునూరి శ్రీనివాస్ అధ్యక్షతన సోమవారం నిర్వహించిన అఖిలపక్షం సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతానికి నీళ్లు ఇవ్వకుండా ప్రభుత్వం ద్రోహానికి పాల్పడిందని విమర్శించారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా జిల్లా ఏజెన్సీ ఇల్లందు నియోజకవర్గంలోని పలు మండలాలకు నీళ్లు ఇవ్వాలని, రోళ్లపాడు రిజర్వాయర్‌గా చేసి బయ్యారం చెరువు తోపాటు డోర్నకల్ నియోజకవర్గంలోని అన్ని మండలాలకు నీళ్లు అందిస్తామని ప్రకటించి 2016 ఫిబ్రవరి 16న సీఎం కేసీఆర్ రిజర్వాయర్‌కు శంకుస్థాపన కూడా చేసారని గుర్తు చేశారు. సీతారాం ప్రాజెక్టులో రోళ్ళపాడు రిజర్వాయర్ డిజైన్‌ను మార్చి తెలంగాణకు రావాల్సిన నీళ్లను ఆంధ్రకి తరలించడానికి కుట్రలు చేస్తూ రైతాంగానికి అన్యాయం చేస్తున్నారని ఆవేదన చెందారు. రోళ్లపాడు రిజర్వాయర్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రోల్లపాడు రిజర్వాయర్ నుండి బయ్యారం చెరువు, కారేపల్లి, గార్ల, డోర్నకల్ మీదుగా సాగునీరు అందించేందుకు డిపిఆర్ ప్రకారం పనులు పూర్తి చేయాలని, సీఎం కేసీఆర్ హామీ ప్రకారం ఇల్లెందు, టేకులపల్లి, ఆళ్లపల్లి, గుండాల తదితర ఏజెన్సీ మండలాలకు సీతారామ ప్రాజెక్టు నీళ్లను మొదటి ప్రాధాన్యతగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. మన నీళ్లను మనకు ఇవ్వకుండా బయట ప్రాంతానికి తరలించే జలదోపిడికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు టి.కృష్ణ గౌడ్, జె.మురళి తారక్,యం. గిరి ప్రసాద్, జె.వెంకన్న, కె.కుమార్ గౌడ్, టి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-ములుగు

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణకు జిల్లా కలెక్టరేట్ ఆవరణలో చేసిన ఏర్పాట్లను సోమవారం జిల్లా కలెక్టర్ఇలా త్రిపాఠి పరిశీలించారు. కలెక్టరేట్ ఆవరణలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు స్టేజి ఏర్పాట్లు, ప్రోటోకాల్ ప్రకారం సిట్టింగ్ ఏర్పాట్లు, పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని కలెక్టర్ సూచించారు. జాతీయ పతాకావిష్కరణ సమయంలో అనుసరించాల్సిన మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. పబ్లిక్ అడ్రస్ సిస్టం పనితీరును ముందస్తుగా పరిశీలించాలని, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు విచ్చేసే ప్రజలకు, అధికారులకు, ప్రభుత్వ సిబ్బందికి అవసరమైన త్రాగునీటి సౌకర్యం, ఇతర ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ప్రజలు అత్యధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని, అలాగే ప్రభుత్వ శాఖల అధికారులు తమ కార్యాలయ సిబ్బంది అందరితో కలిసి తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు. ఈకార్యక్రమంలో



కలెక్టరేట్ కార్యాలయం ఇన్‌ఛార్జ్ ఏవో ప్రసాద్, ములుగు తాహసిల్దార్ విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ ఎస్పీలను కలిసిన జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు





నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లాలో నూతనంగా ఎన్నికైన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ ఎ.అప్పయ్య డీఎంహెచ్ఓ, పాలకమండలి సభ్యులు సోమవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ గౌష్ ఆలంలను మర్యాదపూర్వకముగా కలిశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనుకోకుండా సంభవించే ప్రమాదాలు, అధిక వర్షాల వల్ల వరదల వల్ల నష్టపోయిన ప్రజలను గుర్తించి వారిని ఆపద సమయంలో ఆదుకోవాలని వారికి కావలసిన అత్యవసరమైన వాటిని అందించి వారికి అండగా నిలవాలన్నారు. ఎస్పీ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ ఇటీవల వరదల వల్ల నష్టపోయిన వారికి ఆదుకోవడం, వారికి కావాల్సిన సామాను అందించడం చాలా గొప్ప విషయమని అభినందించారు. ఈకార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండల సభ్యులు కొత్తపల్లి ప్రసాద్‌రావు, వైస్‌చైర్మన్ గంశెట్టి శ్రీనివాస్, కోశాధికారి శిల్ప సతీష్, కార్యదర్శి చుంచు రమేష్, జిల్లా సభ్యులు కొట్టే రాజిరెడ్డిలు పాల్గొన్నారు.

వరద బాధిత వడ్డెరలకు నిత్యవసర సరుకుల పంపిణీ

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలో ఇటీవల విస్తారంగా కురిసిన వర్షాలకు మేడారంలో జంపన్న వాగు వరద ఉధృతికి నిస్సహాయులైన వడ్డెర కులానికి చెందిన 30 కుటుంబాలకు సోమవారం హైదరాబాద్ వడ్డెర కులస్తులు, వడ్డెర సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు ఆలకుంట రమేష్ ఆధ్వర్యంలో బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. కుటుంబానికి 25 కేజీల బియ్యం ఉప్పు, పప్పు, బియ్యం, కారం, మంచి నూనె నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వడ్డెర సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు ఆలకుంట రమేష్ మాట్లాడుతూ మేడారంలో చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న వడ్డెర కులస్తులు వరద ఉధృతికి మొత్తం కొట్టుకొని పోయి వడ్డెరల జీవితాలు దుర్భరంగా మారాయని, అది తెలుసుకొని నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన హైదరాబాద్ వడ్డెర సంఘం సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. మేడారంలో ఉన్న వడ్డెర నిరుపేద వరద బాధితులకు ఎవరైన దాతలు ఉన్నా సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో గండికోట సాంబరావు, పల్లపు మహేందర్, గండికోట ప్రసాద్, గండికోట సాగర్, ఆలకుంట చిన్న, గుంజే జంపయ్య, రాపోలు



సంపత్, ఆలకుంట సారయ్య వడ్డెర సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పరేడ్ రిహార్ సెల్

నవతెలంగాణ-ములుగు

77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు పరేడ్ రిహార్ సెల్ ను జిల్లా ఎస్పీ గౌష్ ఆలం సోమవారం స్వయంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో నేడు జరగబోవు భారతదేశపు 77వ స్వాతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా ముఖ్య అతిథులకు గౌరవ వందనం సమర్పించే కార్యక్రమంలో భాగంగా భారతదేశపు మువ్వన్నెల జెండా కు సగర్వంగా గౌరవ వందనం సమర్పించే కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ సిబ్బందిచే ఎస్పీ దగ్గరుండి స్వయంగా పరేడ్ రిహార్ సెల్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ భారతదేశపు స్వాతంత్ర దినోత్సవం వేడుకలను శోభాయమానంగా నిర్వహించడం కోసం ములుగు పోలీస్ సిబ్బందిచే బ్యాండ్ బందాన్ని తయారుచేసి వారికి అధునాతన బ్యాండ్ పరికరాలు ఇప్పించి, వారికి అనుభవజ్ఞులచే శిక్షణ ఇప్పించారు. కాగా రేపు జరగబోవు 77 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో బ్యాండ్ టీం ప్రదర్శన ఆకర్షణీయంగా నిలువనున్నది. ఈరిహార్ సెల్ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఏఆర్ సదానందం, రిజర్వు ఇన్స్‌పెక్టర్



అడ్మిన్ ములుగు సతీష్, రిజర్వు ఇన్స్‌పెక్టర్ ఆపరేషన్స్ సంతోష్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

క్రిమిసంహారక మందు తాగి వ్యక్తి మృతి

నవతెలంగాణ-మహదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి మండలం కుందూరు పల్లి గ్రామానికి చెందిన నడెం అశోక్ అనే వ్యక్తి అప్పుల బాధతో ఆర్థికంగా ఇబ్బందులు ఉండటంతో మద్యానికి బానిసై జీవితం మీద విరక్తి చెంది సోమవారం మహదేవ్‌పూర్ మండలం అయ్యప్ప టెంపుల్ వద్ద పురుగులమందు తాగి చనిపోయాడు. మృతుడి భార్య అయిన నడెం స్వరూప ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్ఐ చల్ల రాజు తెలిపారు.



గృహలక్ష్మి పథకం ఎంపికపై సర్వే



నవతెలంగాణ-కేసముద్రంరూరల్

కేసముద్రం మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవే శపెట్టిన గృహలక్ష్మి పథకం కొరకు సోమవారం ఎంపీడీవో రవీంద్రరావు లబ్ధిదారుల ఎంపికకై దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇంటింటా సర్వే నిర్వహించారు. ఈమేరకు లబ్ధిదారుల ఇంటి పరిశీలన చేసి వారి కుటుంబ సభ్యుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇంటి పరిశీలన చేశారు. ఈకార్యక్రమంలో ఇంచార్జ్ సర్పంచ్ ఎలబోయిన సారయ్య, వార్డు సభ్యులు మంచాల శంకర్, బండారు వెంకన్న, పంచాయతీ కార్యదర్శి రంజిత్ కుమార్, జిపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వన్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

నవతెలంగాణ-కొత్తగూడ



వన్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని బీట్ ఆఫీసర్ సూరయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఓబట్టల షాపులోకి ఉడుము చొరబడడంతో సదరు షాపు యజమాని బీట్ ఆఫీసర్ అందజేయడంతో కార్యాలయ సమీపంలో అటవీ ప్రాంతంలోకి వదిలేశారు. ఈసందర్భంగా బీట్ ఆఫీసర్ సూరయ్య మాట్లాడుతూ ప్రతిఒక్కరు వన్యప్రాణులను కంటికి రెప్పలా రక్షించుకోవాలన్నారు. మానవ మనుగడ ఉండాలంటే వనాలతో పాటు వన్య ప్రాణులను కాపాడుకోవాలన్నారు.

స్వచ్ఛమైన నీటితోనే సంపూర్ణ ఆరోగ్యం

నవతెలంగాణ-చిన్నగూడూరు

స్వచ్ఛమైన నీటితోనే సంపూర్ణ ఆరోగ్యంగా కలిగి ఉంటామని బీఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు డీఎస్ రవిచంద్ర, ఎంపీపీ వల్లూరి పద్మ వెంకట్‌రెడ్డిలు అన్నారు. సోమవారం మండలంలోని మన్నెగూడెం గ్రామంలో బాలవికాస స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంలో కలుషితమైన నీటితో అనేక రకాల జబ్బులు ప్రభలుతాయని, ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ రమణ, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు మంగపతి రావు, కేసముద్రం మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ ఉపేందర్, వెంకట్ రెడ్డి, మురళీధర్‌రెడ్డి, ఉప సర్పంచ్ సునీత, బాలవికాస కమిటీ అధ్యక్షులు వెంకన్న, వెంకట్ గౌడ్, చరణ్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-లింగాలగణపురం

మండలంలోని గుమ్మడివెల్లి గ్రామంలో బీఎస్పీ పార్టీ లింగాలఘనపూర్ మండల ప్రధాన కార్యదర్శి పాలమాకుల ప్రశాంత్ తండ్రి పాలామాకుల యాకుబ్ దశదినకర్మకు నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ తాళ్లపల్లి వెంకటస్వామి సోమవారం నివాళులర్పించడం జరిగింది .ఈకార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు మోకినపల్లి చక్రపాణి, మండలం అధ్యక్షులు గువ్వల భిక్షపతి, మండల ఉపాధ్యక్షులు ప్యాట రాజు, మండల కన్వీనర్ శాడకుమార్, రఘునాథ్‌పల్లి మండల నాయకులు శాగ అరుణ్, నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జి జంజాల ప్రణయ్, దార సందీప్ కుమార్, జనగాం జిల్లా ఇంచార్జి మాదాపూర్ విజయ్ కుమార్‌లు పాల్గొన్నారు.

నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ
మంగళవారం 15 ఆగస్టు 2023

విద్యార్థులకు టై, బెల్టులు బహూకరణ



నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సోమవారం విద్యార్థులకు అదే పాఠశాలలో విధులు నిర్వర్తించే సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు ఎం.సురేఖ ఉచితంగా టై, బెల్టుల బహూకరించారు. ఈ సందర్భంగా దాత ఎం.సురేఖ మాట్లాడుతూ పేద విద్యార్థులు తమ చదువులలో రాణించి జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగి సమాజ సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసిలు మాడుగుల రాజు, బొట్ల మహేంద్ర, ఉపసర్పంచ్ రంగు జనార్ధన్, పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఎండి.జలీల్, ఉపాధ్యాయులు కపాల్, రమేష్, రాజు, ప్రతిభ, రాజు, హరిలాల్, అశోక్ కుమార్, డాక్టర్ మడత భాస్కర్,అనిల్ కుమార్, మనోహర్, రాధాకష్ణ కుమారి, జై శ్రీధర్, ఉమాదేవి,అనిత, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీకి నాయకుల పరామర్శ



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని కొప్పులగ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి, పిఎసిఎస్ డైరెక్టర్ బగ్గి రమేష్ తండ్రి సాంబయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించాడు. సోమవారం బీజేపీ రాష్ట్ర నాయకులు దేవు సాంబయ్య, మాజీ వైస్ చైర్మన్ వంగాల నారాయణరెడ్డి, ఎంపిటిసి మేకల శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి, మాజీ చైర్మన్ దూదిపాల రాజిరెడ్డి, సీఈవో రాజమోహన్, డైరెక్టర్లు శ్రీనివాస్, మహేందర్‌రెడ్డి, జయపాల్ రెడ్డి, మల్లయ్య పాల్గొని సాంబయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

ఓపెన్ స్కూల్ అడ్మిషన్ల గడువు పెంపు

నవతెలంగాణ-నడికూడ

ఓపెన్ స్కూల్ అడ్మిషన్ల గడువు ఆగస్టు 31వ తేదీ వరకు పెంచడం జరిగింది. కావున ఇంత మంచి అవకాశాన్ని అందరూ ఉపయోగించుకొని వెంటనే మా పాఠశాలలో అడ్మిషన్ తీసుకొని మీ జీవితాల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టి.ఓ.ఎస్.ఎస్) జిల్లా కో-ఆర్డినేటర్ మూరాల శంకర్ రావు అన్నారు. మండలంలోని రాయపర్తిలోని జెడ్పీహెచ్ఎస్‌లో ఓపెన్ స్కూల్ సొసైటీ స్టడీ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరు 10వ తరగతి పూర్తిచేయవచ్చు అలాగే 10వ తరగతి పూర్తిచేసి చదువు ఆపివేసిన వారు ఇంటర్ పూర్తి చేయొచ్చని ఆయన సూచించారు.పూర్తి వివరాలకు 9989542826, 9010137504 నంబర్లలో సంప్రదించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ నామాని సాంబయ్య, స్టడీ సెంటర్ అసిస్టెంట్ కో-ఆర్డినేటర్ మాను రాజేందర్, సీనియర్ ఉపాధ్యాయులు వెంకట్రాజం, అశోక్, రమేష్, కల్యాణి, రవికుమార్, శ్రీధర్, రమ, సౌజన్య, రాంబాబు పాల్గొన్నారు.

మరో రైతాంగ పోరాటానికి సిద్ధంకండి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

వ్యవసాయ రంగాన్ని కాపాడు కోవాలని, అన్నదాతల హక్కులకోసం మరో రైతాంగ పోరాటానికి సిద్ధం కావాలని హనుమకొండ జిల్లా కిసాన్ సంయుక్త మోర్చ పిలుపు నిచ్చింది. సోమవారం హనుమకొండలోని తెలంగాణ రాష్ట్ర రైతు సమితి జిల్లా ఆఫీస్ లో ఎర్రెడ్డి హంసా రెడ్డి ఏఐకేఎఫ్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆగస్టు 26 న హనుమకొండ జిల్లా ఎస్ కే యం సదస్సు నిర్వహించాలని నిర్ణయించారు. సదస్సు కు అన్ని రైతు సంగాలను, వ్యయసాయ కార్మిక సంఘాలను, ట్రేడ్ యూనియన్ లను కూడ పిలవాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో ఎం.చుక్కయ్య, జీ.మనోహరరావు, శ్రీనివాస్ తదితర రైతు సంఘం జిల్లా నాయకులు పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బి జే పి సర్కార్ రైతాంగానికి రాత పూర్వకంగా ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, మూడు నల్ల చట్టాలను పేరుకే రద్దుచేసి, దొడ్డిదారిన అమలు చేస్తున్నదని, కేంద్రం తెచ్చిన విద్యుత్ బిల్లు లు రైతాంగానికి, ప్రజలకి వ్యతిరేకమని, రైతు లను పోరాటలకు సిద్ధం చేయడానికి, ఆగస్టు 26న జరిగే జిల్లా సదస్సును జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా నాయకులు పిలుపు నిచ్చారు.

ఎంసిపిఐ(యు) పార్టీతో వారికి సంబంధం లేదు

నవతెలంగాణ-మట్టెవాడ

సింగతి సాంబయ్యకు యంసిపిఐ(యు) పార్టీతో, మోర్తాల చందర్ రావుకు ఏఐకెఎఫ్ తో సంబంధం ఎటువంటి సంబంధం లేదనీ పార్టీ పేరు చెప్పి ఎక్కడైనా పార్టీని బదనం చేయాలని చూస్తే గట్టిగా బుద్ధి చెప్పాలని ఎం సి పి ఐ కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి అన్నారు. యంసిపిఐ(యు) వరంగల్ జిల్లా కమిటీ సమావేశం కామ్రేడ్ అప్పనపూరి నర్సయ్య అధ్యక్షతన వరంగల్ అండర్ బ్రిడ్జి వద్ద ఓంకార్ భవన్ లో ఆదివారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడారు. ఈ సమావేశం లో పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, జిల్లా సహాయ కార్యదర్శి నర్రా ప్రతాప్, నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ గారలు పాల్గొన్నారు.

జర్నలిస్టుకు ఎంపీపీ పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు బండి మొగిలి తల్లి ఐలమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించారు. సోమవారం బాధిత కుటుంబాన్ని మెతుకు తిరుపతి రెడ్డి సందర్శించి ఆమె చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి, నాయకులు ఇమ్మడిశెట్టి రవీందర్, గంట శ్యాంసుందర్ రెడ్డి పాల్గొన్నారు.

రెండవ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలి

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎం లను రెగ్యులరైజ్ చేయాలని, ఈనెల 16 నుండి చేపట్టనున్న నిరవధిక సమ్మె నోటీసులు సోమవారం పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ సాయికష్ణ, మండల తహసిల్దార్ సుభాషినికి అందజేశారు. రెండవ ఏఎన్ఎం లను రెగ్యులరైజ్ చేయాలని గత నెల 10, 11 వ తేదీలలో 48 గంటల పాటు నిరవేదిక సమ్మె చేపట్టి, ప్రభుత్వానికి వినతి పత్రం సమర్పించినా ప్రభుత్వం స్పందించకపోవడంతో ఈనెల 16 నుండి నిరవధిక సమ్మె చేపడుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెండవ ఏఎన్ఎంలు సాంబలక్ష్మి, శ్రావణి, మమత, రజిని, నిర్మల, సునీత, స్వరూప పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలులో మొదటి స్థానం

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని, దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో నిలిచిందని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలోని పత్తిపాక, ప్రగతి సింగారం, కాట్రపల్లి, సాధోనీపల్లి, రాజుపల్లి, జోగంపల్లి గ్రామాలలో సోమవారం ఎంపీపీ ఇంటింటి సర్వే చేపట్టారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి, సర్పంచులు చిట్టిరెడ్డి రాజిరెడ్డి, జర్పుల మాజీ భాయ్ వెంకటరాంనాయక్, ఒంటేరు వనమ్మ వీరస్వామి, గజ్జల లావణ్య రాజు, పోడమేకల మమత సంపత్, ఏదుల రమేష్, ఎంపిటిసి అజ్మీర ఉమా రఘు సింగ్, నాయకులు మల్లయ్య ప్రవీణ్, కుమార్, ఎలీషా, సాంబయ్య శ్రీనివాస్, ప్రకాష్, కష్ణమూర్తి, రాజమౌళి పాల్గొన్నారు.

అలరించిన సెయింట్ థెరిస్సా పాఠశాల విద్యార్థుల ప్రదర్శనలు

బోనాలు, పోతరాజు వేషాలు, జాతీయ జెండాలతో భారీ ర్యాలీ



నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండల కేంద్రంలోని సెయింట్ థెరిస్సా పాఠశాల విద్యార్థులు సోమవారము చేపట్టిన ర్యాలీ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. బోనాలు పండుగలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని సెయింట్ థెరిస్సా పాఠశాల విద్యార్థులు బోనాలు ,పోతరాజు వేషధారణలు, జాతీయ జెండాలతో నెక్కొండ మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీతో ప్రదర్శనలు చేపట్టి ప్రజలను ఆకట్టుకున్నారు. పాఠశాల నుండి జడ్పి ఉన్నత పాఠశాల ,అంబేద్కర్ సెంటర్ మీదుగా సాగిన ర్యాలీ లో విద్యార్థుల శివసత్తుల వేషధారణలు, బోనాల అలంకరణలు సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించేలా ప్రదర్శన కార్యక్రమాలను చేపట్టారు. విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయ బందం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చల్లా యాకూబ్ రెడ్డి, పాఠశాల యాజమాన్యం చల్లా మమత రెడ్డి, ఉపాధ్యాయులు సుధాకర్ , రమేష్, దేవేందర్, శ్రీకాంత్ ,శ్రీనివాస్, లావణ్య ,రమ్య తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ అధికారుల బాధ్యతల స్వీకరణ




నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ తహసిల్దార్ గా వేముల రాజ్‌కుమార్ సోమవారం బాధ్యతల స్వీకరణ చేపట్టారు. ఇన్చార్జి తహసిల్దార్ గా ఉన్న డిప్యూటీ తాసిల్దార్ రాజ్ కుమార్ నుంచిబాధ్యతలు తీసుకున్నారు. అలాగే నెక్కొండ డిప్యూటీ తాసిల్దారుగా పల్లకొండ రవి సోమవారం బాధ్యతలు చేపట్టారు. వరంగల్ తహసిల్దార్ కార్యాలయంలో డీటిగా పనిచేస్తూ నెక్కొండకు బదిలీ అయినట్లు చెప్పారు. నెక్కొండ డిప్యూటీ తహసిల్దార్ రాజ్ కుమార్ వరంగల్ కలెక్టరేట్కు బదిలీ అయ్యారు.

కాంగ్రెస్ నాయకుల అరెస్టు అప్రజాస్వామికం





నవతెలంగాణ-ఖానాపురం

ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ముంపుకు గురైన ప్రాంతాలను ఆర్థికంగా ఆదుకోవాలని జిడబ్ల్యుఎంసీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల కాంగ్రెస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శాఖమూరి హరిబాబు మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తూ ప్రధానప్రతిపక్షంగా కాంగ్రెస్ చేపట్టిన కార్యక్రమాలను పోలీసులను అడ్డుపెట్టుకుని నీరుగార్చే ప్రయత్నం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు పట్టించుకునే పరిస్థితిలో తెలంగాణ ప్రభుత్వం లేదని దుయ్యబట్టారు. ఇటీవల కురిసిన వర్షాలకు వరంగల్ తో పాటు ములుగు జిల్లా లో పలు గ్రామాలు నీట మునిగి, కట్టుబట్టలతో సహాయం కోసం ఎదురుచూస్తున్నాయి. ప్రభుత్వం వారికి సహాయం చేయాల్సిన బాధ్యత మరిచి కనీసం వారిని పలకరించిన నాధుడే కరువయ్యాడు. ముంపు బాధితులకు సహాయం చేయడంలో విఫలమైన ప్రభుత్వానికి కనువిప్పు కలిగించే విధంగా జిడబ్ల్యుఎంసీ కార్యాలయ ముట్టడి, దీక్ష కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ చేపడితే తెలంగాణ ప్రభుత్వం నీరుగార్చేవిధంగా వ్యవహరించి, కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయడం ప్రభుత్వ పెద్దల చేతకానితనానికి నిదర్శనం అని మండిపడ్డారు.రాబోయే ఎన్నికల్లో ప్రజలే మీకు సరైన బుద్ధి చెబుతారన్నారు.

అరెస్టు చేసిన వారిలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు యడ్ల జగన్మోహన్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శాఖమూరి ముఖేష్, మండల మైనార్టీ అధ్యక్షుడు ఎస్‌కె.ముస్తఫా, మాజీ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వీరమనేని సాగర్‌రావు, మండల నాయకులు మల్లోజు బ్రహ్మచారి, కసుబాద సాంబయ్య తదితరులు ఉన్నారు.

పర్వతగిరి : బిఆర్ఎస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను మరియు ప్రజా సంక్షేమాన్ని విస్మరించినందుకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 9.30 గంటలకు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించ తలపెట్టిన క్రమంలో బాగంగా ముందస్తుగా పోలీసులు అక్రమంగా తెల్లవారుజామున 3.30 గంటలకు కిసాన్ కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్‌రావు ఇంటి మీదికి వచ్చి హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి అరెస్టులు బి ఆర్ ఎస్ ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనమని ఆగ్రహంవ్యక్తం చేశారు. టిఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఎంతో అన్యాయం జరుగుతుందని, ప్రభుత్వాన్ని ప్రశ్నించి ధర్నాచేసేందుకు ప్రజాస్వామ్య బద్ధంగా సిద్ధమవుతున్న క్రమంలో అక్రమంగా హౌస్ అరెస్టు చేయడం కాంగ్రెస్ పార్టీ నాయకులను, శ్రేణులను ఎక్కడికక్కడ కట్టడి చేయడానికి వరంగల్, హనుమకొండ జిల్లాలలో మండల అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, నాయకులను పోలీసులతో ముందస్తు అరెస్టులు చేసి భయాందోళన లకు గురి చేయడం విచారకరమన్నారు.

వరంగల్ మున్సిపాలిటీ ముట్టడి కార్యక్రమంలో బాగంగా సోమవారం వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు రిటైర్డ్ సిపి కేఆర్ నాగరాజు తో పాటు పర్వతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, సోమారం ఎంపీటీసీ సరోజన, ఎస్టీ సెల్ అధ్యక్షులు భాస్కర్ నాయక్, మండల్ ఎస్సీ సెల్ నాయకులు బొట్ల వెంకటేశ్వర్లు, చౌటపల్లి గ్రామపంచాయతీ అధ్యక్షులు గడ్డం జనార్ధన్, ధూప తండా గ్రామపంచాయతీ అధ్యక్షులు తిరుపతి, మండల బీసీ సెల్ నాయకులు సుధాకర్, నారాయణపురం గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు అశోక్, పర్వతగిరి యూత్ నాయకులు ప్రశాంత్, ఐలయ్య, వెంకన్న, రాములు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

శాయంపేట : అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. భారీ వర్షాలతో నష్టపోయిన రైతు కుటుంబాలకు తక్షణ ఆర్థిక సాయం అందించాలని, ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వరంగల్ కార్పొరేషన్ ముట్టడి కార్యక్రమానికి పిలుపునివ్వగా, పోలీసులు ముందస్తుగా ఆదివారం అర్ధరాత్రి కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం సొంత పూచికత్తుపై వదిలివేశారు. ఈ సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు కాంగ్రెస్ నాయకులు అక్రమ అరెస్టుపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాడుతున్న కాంగ్రెస్ నాయకులను ముందస్తు అరెస్టు చేయడం పిరికిపంద చర్య అని అభివర్ణించారు.

ప్రజాస్వామ్య బద్దంగా ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న రాష్ట్ర ప్రభుత్వంపై నిరసన కార్యక్రమాలు చేపడితే అర్ధరాత్రి వేళల్లో అక్రమ అరెస్టు చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని తెలిపారు. ఇది భారత రాజ్యాంగం కల్పించిన భావప్రకటన స్ఫూర్తి కి విగాథం కలిగించడమేనని అన్నారు. కాంగ్రెస్ నాయకులు ప్రజల కోసం పోరాడుతూనే ఉంటారని, అక్రమ అరెస్టులకు భయపడేది లేదని తేల్చి చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వం అధికారులను అడ్డుపెట్టుకొని చేస్తున్న రాజకీయాలను మానుకోవాలని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గజ్జి ఐలయ్య, నాయకులు మారపల్లి రవీందర్, కటయ్య, చింతల రవిపాల్ పాల్గొన్నారు.

కుల సంఘాల పటిష్టతకే కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం



నవతెలంగాణ-కాశిబుగ్గ

కులసంఘాల పటిష్టత కోసం కమ్యూనిటీ భవన నిర్మాణానికి ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందని వరంగల్ పిఏసిఎస్ చైర్మన్ ఇట్యాల హరికృష్ణ అన్నారు. గ్రేటర్ వరంగల్ 3వ డివిజన్ పరిధిలోని పైడిపల్లిలో మున్నూరు కాపు సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సోమవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ రూ.5 లక్షల ప్రొసీడింగ్ కాఫీని పైడిపల్లి మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు, వరంగల్ పిఏసిఎస్ చైర్మన్ ఇట్యాల హరికష్ణకు అందించారు. ఈసందర్భంగా హరికష్ణ మాట్లాడుతూ పైడిపల్లిలో మున్నూరు కాపు సంఘం భవనానికి రూ.5 లక్షలు, హిందూ స్మశాన వాటిక నిర్మాణానికి రూ.10 లక్షలు కేటాయించడం పట్ల హర్షంవ్యక్తం చేశారు అదేవిధంగా రైతుల యొక్క వ్యవసాయ భూముల పానాధులకు (బాటలు) మరవత్తులు చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు తెలిపారు. నిధుల మంజూరుకు సహకరించిన స్థానిక కార్పొరేటర్ సరే అనిల్ రైతుబంధు జిల్లా కోఆర్డినేటర్స్ లలిత కుమార్ యాదవ్ లకు కతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ను సంఘం తరపున ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు పల్లం బిక్షపతి, శ్రీపతి రమేష్, ఎన బోతుల కిషన్, ఆకుల రంజిత్, లింగం కోటి, సాంబమూర్తి, సంపత్, మహేంద్ర, శ్రీనివాస్, చంద్రయ్య, సతీష్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణలో అంబులెన్స్ సేవలు మరువలేనివి

నవతెలంగాణ-హసన్‌పర్తి

ప్రమాదాల నివారణలో అంబులెన్స్ సేవలు మరువలేనివని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. మండల కేంద్రంలోని పాత గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ప్రభుత్వం ఇటీవల కేటాయించిన నూతన అంబులెన్స్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రతీ ఒక్కరికి నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గానికి ఒక 108 అంబులెన్స్ ఇచ్చిన నేపథ్యంలో వర్ధన్నపేట నియోజకవర్గానికి వచ్చిన అంబులెన్సును హసన్‌పర్తికి కేటాయించినట్లు తెలిపారు. రాష్ట్రంలో వైద్య ఆరోగ్యానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్ద పీట వేశారన్నారు. అత్యవసర పరిస్థితులలో నిరుపేదలకు, అబాగ్యులకు, అనాథలకు వైద్య సేవలు శరవేగంగా అందించడానికిఅంబులెన్స్ సేవలను మరింత బలోపేతం చేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సమయంలో లక్ష జనాభాకు ఒక అంబులెన్సు ఉండేదని, ప్రస్తుతం 75వేలకు ఒక అంబులెన్సును రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్, సూపర్‌వైజర్ చంద్రశేఖర్, రాము, అప్రోజ్, హసన్‌పర్తి 108 సిబ్బంది నాగరాజు, అరుణ్ కుమార్, నరేష్, ప్రకాష్, రమేష్, యుగేందర్, తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు సేవాభావంతో పనిచేసే నాయకుడే ప్రజాప్రతినిధి

ఆర్బిట్ ఈ టెక్నో స్కూల్ కరస్పాండెంట్ చిట్టిరెడ్డి భగవాన్‌రెడ్డి



నవతెలంగాణ-హసన్‌పర్తి

ప్రజలకు సేవాభావంతో నిస్వార్థంగా పనిచేసే నాయకుడే ప్రజాప్రతినిధి అని ఆర్బిట్ ఈటెక్నో స్కూల్ కరస్పాండెంట్ చిట్టిరెడ్డి భగవాన్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఎల్లాపూర్ ఆర్బిట్ ఈ టెక్నో స్కూల్‌లో ఘనంగా పుపిల్స్ లీడర్ ఎలక్షన్స్ (మాక్ఎన్నికలు) జరిగాయి. విద్యార్థులచే ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహించి విద్యార్థి నాయకులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఈ నెల 11వ తేదీన నామినేషన్, 12న నామినేషన్ ఉపసంహరణ, గుర్తుల జారీ, 13వ తేదీన ప్రచారం, 14వతేదీన ఎన్నికల నిర్వహణ కొనసాగింది. పదవ తరగతి విద్యార్థులు హెడ్‌బాయ్ అభ్యర్థులుగా స్టాలిన్, విష్ణువర్ధన్‌రెడ్డి, సాయిచరణ్, రాందేవ్, వశీకర్ రెడ్డి, రుషీశ్వర్‌రావు, హెడ్ గర్ల్ అభ్యర్థులుగా శరణ్యారెడ్డి, రిషిత, సంజనారెడ్డిలు పోటీ పడ్డారు. మన భారతదేశం ఒక ప్రజాస్వామ్య దేశం. అనగా ప్రజల చేత, ప్రజల కొరకు ఎన్నుకోబడిన నాయకుడి చేత ప్రజా పరిపాలన చేయడమే ప్రజాస్వామ్యం. ఈ పద్ధతిని అనుసరిస్తూ, హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామ శివారులో గల ఆర్బిట్ ఈ టెక్నో స్కూల్ లో అనుసరిస్తున్న ఎన్నికల విధానంపై పాఠశాలలోని విద్యార్థులకు అవగాహన తీసుకురావడం కోసం శనివారం రోజున ఘనంగా మాక్(స్కూల్ లీడర్) ఎలక్షన్స్ నిర్వహింపబడ్డాయని ఆర్బిట్ ఈ టెక్నో స్కూల్ కరస్పాండెంట్ శ్రీ చిట్టి రెడ్డి భగవాన్ రెడ్డి తెలిపారు.

రిటర్నింగ్ అధికారిగా చిట్టి రెడ్డి భగవాన్‌రెడ్డి, అధికారులుగా హారికరెడ్డి, వాసుదేవరెడ్డి, ఎన్నికల కమిషనర్‌గా సారంగపాణి, కె. అశోక్‌రెడ్డి, ధ్రువీకరణ అధికారులుగా ప్రశాంత్, శ్వేత, శ్రీకాంత్, శశికుమార్, పోలింగ్ అధికారులుగా వహీదాబేగం, హరీష్, కళ్యాణి, రూపాదేవి, పోలింగ్ సహ అధికారులుగా స్వప్న, కళ్యాణి, శ్వేత, సింధు, ఎన్నికల బందం వెంకటేష్, సతీష్‌కుమార్, రాంకుమార్, ప్రసార మాధ్యమంగా రాకేష్, మహేష్‌లు వ్యవహరించగా ఈ ఎన్నికలలో 620 మంది విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి చిట్టిరెడ్డి భగవాన్‌రెడ్డి ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులని, ప్రజలచేత ఎన్నుకోబడిన నాయకులు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తూ సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ముందస్తు అరెస్టులతో అవినీతి సమాజ కోటలు నిర్మించలేరు



నవతెలంగాణ-హసన్‌పర్తి

రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ అధికారాన్ని వినియోగించుకొని ముందస్తు అరెస్టులతో అవినీతి సమాజ కోటలు నిర్మించలేరని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి పిలుపు మేరకు మున్సిపల్ ఆఫీసు ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో హసన్‌పర్తి పోలీసులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులను, కార్యకర్తలను ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ముందస్తు అరెస్టులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ పోలీసు బలగాలను మోహరించి ప్రజా పాలనఎంతకాలం చేస్తారో చూస్తామని రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ముందస్తుఅరెస్టులో భాగంగా హసన్‌పర్తి పోలీసు స్టేషన్‌లో నాయకులు, కార్యకర్తలు శాంతియుతంగా నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్సీ సెల్ చైర్మెన్ నందిపాక భాస్కర్, గ్రామ సర్పంచ్‌లు జోరుక పూల, చిర్ర సుమలత విజయ్‌కుమార్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సౌరం చరణ్‌తేజ,66వ డివిజన్ అధ్యక్షులు కనపర్తి కిరణ్, 65వ డివిజన్ అధ్యక్షులు అయ్యాల రాంరెడ్డి, 2వ డివిజన్ అధ్యక్షులు పొన్నాల రఘు, 66వ డివిజన్ యూత్ అధ్యక్షుడు తాళ్ళ మధు, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రుద్రారపు అనిల్ రంజీత్, భైరాన్‌పల్లె గ్రామ యూత్ అధ్యక్షులు రామకష్ణ, గ్రామ అధ్యక్షుడు కుమారస్వామి, జిల్లా కాంగ్రెస్ నాయకులు శ్రీపతి చేరాలు, పోలెపెల్లి రవీ పొన్నాల కిరణ్‌కుమార్, అనుబంధ సంఘాలనేతలు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్, అరూరి చిత్ర పటాలకు పాలాభిషేకం



నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఇంటర్ కళాశాల శిథిల అవస్థలో ఉన్నందున ఇట్టి విషయాన్ని ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ప్రభుత్వ దష్టికి తీసుకెళ్లి రూ.14 కోట్ల 50 లక్షల రూపాయల మంజూరీ ఇప్పించడం జరిగింది. ఇట్టి ప్రొసీడింగ్స్ కాపీని కళాశాల ప్రిన్సిపాల్ కి శాసన సభ్యులు అరూరి.రమేష్ ఆదేశాల మేరకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా కెసిఆర్, అరూరి రమేష్ ల చిత్ర పటాలకు విద్యార్థి విద్యార్థినులు స్వచందంగా పాలభిషేకలు చేసి జిందాబాదు లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎంపిపి అన్నమనేని అప్పారావు, జెడ్పీటీసీ మార్గం, బిక్షపతి, మున్సిపల్ చైర్మన్ అంగోత్అరుణ, వైస్ చైర్మన్ కోమండ్ల, ఏలెందర్‌రెడ్డి, వైస్ఎంపీపీ చొప్పరి సోమలక్ష్మి సోమయ్య, మండల పార్టీ అధ్యక్షుడు తూల్ల కుమారస్వామి, పట్టణఅధ్యక్షుడు పులి శ్రీను, కౌన్సిలర్స్ తోటకురి రాజమణి, పూజారి సుజాత రఘు, తోటకూరిశ్రీధర్, కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్స్, విద్యార్థి విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి జాతీయ జెండాలు పంపిణీ చేసిన కౌన్సిలర్ కొండేటి అనిత సత్యం



నవతెలంగాణ-వర్ధన్నపేట

భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రీ కొండేటి శ్రీధర్ ఆధ్వర్యంలో వర్ధన్నపేటపట్టణం మూడో వార్డు కౌన్సిలర్ కొండేటి అనిత సత్యం తమ వార్డులో ఇంటింటికి జాతీయ జెండాను అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ మన భారత ప్రధాని నరేంద్ర మోడీ సుపరిచితమైన పాలనలో భారతదేశం ఎంతోగర్వించదగినది, మోడీ చెప్పిన విషయం మాటలు దేశానికి ఎంతో ఉపయోగకరమని చెప్పారు. ప్రధానమంత్రి మోడీ మరొకసారి ప్రవేశపెట్టిన హర్ఘర్ తిరంగా అనే ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలి అదేవిధంగా మోడీ చెప్పినట్టు ప్రతి ఇంటి పైన జాతీయ జెండాను ఎగురవేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట బిజెపిఉపాధ్యక్షులు వెలమకంటి గిరిప్రసాద్, వర్ధన్నపేట ఎస్సీ సెల్ అధ్యక్షులు కొండేటి బాబు, వర్ధన్నపేట సోషల్ మీడియా ఇన్చార్జ్ బాల్య విక్రమ్, రాజు, సాయిలు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సెకండ్ ఏఎన్ఎంలను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలి



నవతెలంగాణ-హసన్‌పర్తి

సెకండ్ ఏఎన్ఎంలను ప్రభుత్వం వెంటనే భేషరతుగా రెగ్యులరైజ్‌చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సోమవారం హసన్‌పర్తి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వాణిశ్రీకి రెండవ ఏఎన్ఎంలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్‌ను కలిసిన వారిలో ప్రశాంతి, మేకల సులోచన, సుమలత, రజిత, రజనీ, తదితరులున్నారు.

బాధిత కుటుంబాలకు దొంతి పరామర్శ

నవతెలంగాణ-నెక్కొండ

మండలంలోని సాయిరెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ఓరుగంటి రాములు కుమారుడు మృతి చెందగా బాధిత కుటుంబాన్ని ఏఐసీసీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పరామర్శించారు. మతుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే రెడ్లవాడ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మూల భద్రయ్యను దొంతి పరామర్శించారు. టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు బక్కిఅశోక్, దూదిమెట్ల మల్లిక్ యాదవ్, పెండ్యాల హరిప్రసాద్, లావుద్య తిరుమల్, ఎంపిటిసీలు మాలోతు రవి, ఎంపీటీసీ సరోజ శంకర్, రావుల మైపాల్‌రెడ్డి, ప్రవీణ్, చెన్నకేశవులు, రాజు, కొమురయ్య సంజీవరెడ్డి,వెంకట్రావు,రవి పాల్గొన్నారు.